

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

మహబూబ్‌నగర్ : fb.com/vaartha

PUBLISHED FROM MAHABUBNAGAR, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

14-10-2022 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 254, పేజీలు : 10+4 వెల : 6.50


ఆంగ్‌శాన్ సూకీకి 25 యేళ్లు జైలు పొడిగింపు 5లో

సింగరేణి కార్మికులకు రూ.296 కోట్ల దీపావళి బోనస్ 6లో

## కూసుకుంట్లను గెలిపిస్తే మునుగోడు

# దత్తత తీసుకుంటా

ప్రతి మూడు నెలలకొకసారి వచ్చి అభివృద్ధి చేస్తా: మంత్రి కెటిఆర్ హామీ

అంశాలస్వామి ఇంట్లో భోజనం చేసిన మంత్రులు

కాంట్రాక్టు సొమ్ముతో కొందరు ఓట్లు కొనేందుకు వస్తున్నారు: మంత్రి



గురువారం మునుగోడు రోడ్‌షోలో మాట్లాడుతున్న మంత్రి కెటిఆర్

**మునుగోడు, అక్టోబర్ 13 ప్రభాతవార్త:** ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే మునుగోడు నియోజకవర్గం అభివృద్ధిని కొత్త పుంతలు తొక్కించేందుకు నియోజకవర్గాన్ని దత్తత తీసుకుంటానని, ప్రతి మూడు నెలలకొసారి వచ్చి అభివృద్ధి చేస్తానని రాష్ట్ర పురపాలక, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల బరిలో టిఆర్ఎస్ అభ్యర్థిగా కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. మర్రిగూడ మండల పరిధిలోని శివన్నగూడెం గ్రామానికి చెందిన ఫ్లోరైడ్ భాదితుడు అంశాలస్వామి ఇంటిని గురువారం ఐటి, పురపాలక మంత్రి కెటిఆర్ మంత్రి జగదీష్‌రెడ్డి, స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. మునుగోడు నియోజకవర్గ టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి నామినేషన్ సందర్భంగా వచ్చినఆయన నామినేషన్ కార్యక్రమం పూర్తి అయిన తరువాత అంశాల స్వామి ఇంటికి వెళ్లి ఆయనతో పాటు వారి కుటుంబ సభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. గతంలో అంశాలస్వామి పరిస్థితిని తెలుసుకుని ప్రభుత్వం తరపున డబుల్ బెడ్‌రూమ్ ఇంటి నిర్మాణం కోసం రూ.5.50 లక్షలు మంజూరు చేసినట్లు ఈ సందర్భంగా కెటిఆర్ తెలిపారు. అదే విధంగా వ్యక్తిగతంగానూ ≫2

2లో

## తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ సీట్ల పెంపుపై కేంద్రానికి నోటీసులు

4 వారాల్లో సమాధానం ఇవ్వాలని సుప్రీం కోర్టు ఆదేశం

# ఏసిబి వలలో మరో అధికారి

## రూ. 50 వేలు తీసుకుంటూ పట్టుబడ్డ మంగ్తానాయక్

**బువనగిరి, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి మంగ్తానాయక్ గురువారం హదరాబాద్లోని ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. బువనగిరి పట్టణంలోని గిరిజన బాలికల హాస్టల్ వార్డెన్ దగ్గర రూ.50 వేలను లంచం తీసుకుంటూ ఉండగా ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించి పట్టుకున్నారు. ఏసీబీ అధికారి డి. శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం బువనగిరిలోని పట్టణంలోని గిరిజన బాలికల హాస్టల్ ఇతర ఖర్చుల కింద రూ. 1 లక్ష మంజూరు చేయాల్సి ఉంది. ఈ విషయమై హాస్టల్ వార్డెన్ గత నెల (సెప్టెంబర్)లో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి మంగ్తా నాయక్ సంప్రదించింది. రూ. ఒక లక్షలో తనకు రూ. 50 వేలు ఇవ్వాలని మంగ్తానాయక్ వార్డెన్ సూచించాడు. దీంతో వార్డెన్ రూ. 50 వేలు తీసుకొని నల్లగొండలోని ఏసీబీ కార్యాలయానికి వెళ్లింది. రూ. 50 వేల విషయం గురించి ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేసింది. తాము సూచించిన విధంగా హాస్టల్ వార్డెన్ నల్గొండ నుండి యాదాద్రి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకుంది. సాయంత్రం 4 గంటల సమయంలో గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలోకి వెళ్లి మంగ్తా నాయక్ వార్డెన్ కలువగా ఆయన రూ. 50 వేలను కార్యాలయంలోని బీరువాలో ఫైల్స్ కింద పెట్టమని చెప్పటంతో వార్డెన్ డబ్బులను అక్కడ పెట్టి బయటకి వచ్చింది. బయట ఉన్న తమకు వార్డెన్ డబ్బులు అక్కడ పెట్టిన విషయం చెప్పటంతో వెంటనే లోపలికి వెళ్లి బీరువాలో ఉన్న డబ్బులను స్వాధీనం చేసుకున్నామని ఏసీబీ అధికారి డి. శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. యాదాద్రి కలెక్టరేట్ కార్యాలయంతో పాటు నల్లగొండలోని మంగ్తానాయక్ ఇంట్లో ఏసీబీ సీఐలు ఇద్దరు దాడులు నిర్వహించారని పేర్కొన్నారు. మంగ్తా నాయక్ హైదరాబాద్ నాంపల్లిలో ఉన్న ఏసీబీ కోర్టులో శుక్రవారం హాజరు పర్చనున్నామని ఏసీబీ అధికారి డి. శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.



గాంధీభవన్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్, పిసిసి చీఫ్ రేవంత్, మణికంఠాకూర్, భట్టి తదితర నాయకులు

## 31న హైదరాబాద్‌లోకి

# రాహుల్ యాత్ర

## రాష్ట్రంలో 375 కిలోమీటర్ల మేర నడక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్13:** కాంగ్రెస్‌పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టినో భారత్ జోడో యాత్ర'కు తెలంగాణలో రూట్ మ్యాప్ ఖరారైంది. తెలంగాణలో మొత్తం 375 కిలోమీటర్ల మేరకు రాహుల్ పాదయాత్ర చేయనున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా మక్తల్ వద్ద రాహుల్ పాదయాత్ర రాష్ట్రంలోకి ప్రవేశించి... జహీరాబాద్ జిల్లా మద్నూర్ వరకు కొనసాగుతుంది. ఈనెల 23 నుంచి ≫2

# అభిషేక్ సిబిఐ కస్టడీ పొడిగింపు

## లిక్కర్ స్కాంపై మరింత లోతుగా జరుగుతున్న విచారణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్13:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న బోయినపల్లి అభిషేక్‌రావుకు విధించిన సిబిఐ కస్టడీ మరో 2 రోజుల పాటు కొనసాగనుంది. ఈ కేసులో సౌత్ లాబీ పేరిట అభిషేక్‌రావు పెద్ద మొత్తంలో నగదును వినియోగించారని సిబిఐ ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ వివరాలపై ఎన్నిసార్లు ప్రశ్నించినా తమకు సరైన సమాధానాలు చెప్పడం లేదని, ఈ కారణంగానే అభిషేక్‌ను తమ కస్టడీకి అప్పగించాలని సిఐడీ అధికారులు కోర్టును కోరారు. అ క్రమంలో కోర్టు అనుమతితో ఇప్పటికే సిబిఐ అధికారులు అభిషేక్‌ను 3 రోజుల పాటు విచారించారు. కోర్టు నిర్దేశించిన గడువు గురువారం పూర్తి కావడంతో అభిషేక్‌ను సిబిఐ అధికారులు కోర్టులో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా అభిషేక్‌ను ఇంకా విచారించాల్సి న అవసరం ఉందని, మరో 2 రోజుల పాటు తమ కస్టడీకి అనుమతించాలని కోర్టును సిబిఐ కోరింది. ఈ మేరకు సిబిఐ దాఖలు చేసిన పిటీషన్‌ను పరిశీలించిన కోర్టు.. అభిషేక్‌రావును మరో 2రోజులపాటు కస్టడీకి అనుమతించింది. కాగా, అరుణ్ పిళ్లైతో అభిషేక్‌కు సంబంధాలు ఉన్నాయని, అరుణ్ పిళ్లైతో మనీ ట్రాన్సాక్షన్స్ జరిగాయన్నారు. దీంతో అరుణ్ పిళ్లై విచారణకు ≫7



అనంతలో భారీ వరదలకు గురువారం నీటిలో కొట్టుకపోతున్న సిమెంట్ ట్యాంకర్

# 'అనంత'కు భారీగా వరద నష్టం

**అనంతపురం, అక్టోబర్ 13 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం జిల్లా అంటేనే కరువులకు ప్రసిద్ధి. ఎప్పుడూ వర్షాభావంతో విలవిలలాడుతుండేది. ఈ ఏడాది అందుకు విరుద్ధం, వద్దుబాబోయ్ వర్షాలు అనే రీతిలో వర్షాలు పడుతున్నాయి. అనంతపురం జిల్లాలో ఎక్కడ చూసినా చెరువులు నిండుకుండలా తయారయ్యాయి. ఏ చెరువు ఎప్పుడు తెగుతుందో అన్న భయం చెరువులోతట్టు ప్రాంతాల్లో వున్న ప్రజల్లో ఆందోళన నెలకొంది. ముఖ్యంగా గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల అనంతపురం నగరం శివారు ప్రాంతాలు జలమయమయ్యాయి. పట్టణ నడిబొడ్డున వున్న 4,5,6 రోడ్లలోకి నీరు వచ్చాయంటే పరిస్థితి ఎలా వుందో అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా గురువారం రాత్రి జిల్లాలో భారీ వర్షాలు కురిశాయి. అనంతపురంలో 152 మిల్లీమీటర్లు, బుక్కరాయముద్రం 120, రాయదుర్గం 136, పెద్దపప్పూరు 116, గుత్తి 98, యాడికి 83, పుట్లూరు 85, డి.హీరేహాల్ 65, విడపనకల్లు 58, ఉరవకొండ 56, బొమ్మనహాల్ 50 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. బుక్కరాయసముద్రం వద్ద అనంతపురం చెరువు ప్రవాహం ఎక్కువై ఓ సిమెంట్‌ట్యాంకర్ నీటి ప్రవాహంలో కొట్టుకపోయింది. ఈ సంఘటనలో డ్రైవర్‌ను ప్రాణాలతో పోలీసులు రక్షించారు.





SHOWROOMS: TELANGANA: MAHBUBNAGAR: RENAULT Mahbubnagar Mob: +91 7799766431. GADWAL: RENAULT Gadwal Mob: +91 9311700674. SHADNAGAR: RENAULT Shadnagar Mob: +91 9311700675. WANAPARTHY: RENAULT Wanaparthy Mob: +91 9311700676.

దేశ మొదటి ప్రధాని నెహ్రూ వల్లనే

# కాశ్మీర్ సంక్షోభం

గుజరాత్ పర్యటనలో అమిత్‌షా



**అహ్మదాబాద్, అక్టోబరు 13:** భారత మొట్టమొదటి ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ వల్లనే నేడు కాశ్మీర్ అంతర్గత కల్లోలానికి కారణం అయిందని, 370వ రాజ్యాంగ అధికరణాన్ని తొలగించడం ద్వారా ఇపుడు మోడీ ప్రభుత్వం ఆ సమస్యలను పరిష్కరించిందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పేర్కొన్నారు. బిజెపి ఆధ్వర్యంలోజరిగిన గౌరవ్ యాత్రలో పాల్గొన్న అమిత్‌షా మాట్లాడుతూ అయోధ్యలో రామమందిర నిర్మాణంలో కాంగ్రెస్ పార్టీ ఆటంకాలు సృష్టిస్తూ వచ్చిందని, అయితే ఇపుడు అయోధ్యలో మందిర నిర్మాణం ప్రగతిపథంలో ఉందన్నారు. నెహ్రూ ఆనాడు 370వ అధికరణాన్ని రాజ్యాంగంలో చేర్చడంవల్లనే కాశ్మీర్‌సమస్యకు బీజం పడిందని, సరైన విధానంలో ఈ అధికరనం జోడించలేదని, అందువల్లనే ప్రతి ఒక్కరూ 370వ అధికరనం రద్దుచేయాలన్న డిమాండ్‌తో ముందుకువచ్చారన్నారు. ప్రధానిమోడీ ఈ అధికరణం తొలగించారని, కాశ్మీర్‌ను భారత్‌దేశంలో అంతర్భాగంచేసారని షా వెల్లడించారు. ప్రధానిమోడీ కూడా గతవారంలో గుజరాత్‌లోనిర్వహించినపర్యటనలో నెహ్రూను అనేక అంశాలపై విమర్శించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం గుజరాత్‌పర్యటనలో ఉన్న అమిత్‌షా కూడా మొదటి ప్రధాని నెహ్రూపై తీవ్రస్థాయి విమర్శలుచేసారు. ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామమందిరంపై అమిత్‌షా మాట్లాడుతూ కాంగ్రెస్ ఎప్పుడూ బిజెపి నినాదాలుమాత్రమే చేస్తుందని, మందిర్ అక్కడే నిర్మిస్తామని ఎప్పుడు నిర్మిస్తామని చెప్పలేదనేది కానీ ఇపుడు నిర్మాణం వాస్తవరూపంలోకి వచ్చిందన్నారు. తేదీలు ప్రకటించామని, అట్టహాసంగా భూమిపూజనిర్మాణాలు వేగవంతం అయ్యాయని అన్నారు. గుజరాత్‌లో కాంగ్రెస్‌పాలనలో కర్ఫ్యూ నిరంతరం ఒకప్రక్రియగా అమలయ్యేదని, మోడీ అధికారంలోకి వచ్చినతర్వాత ఆరోజులే తెరమరుగయ్యాయని అన్నారు. 365రోజుల్లో 200 రోజులపాటు గుజరాత్‌లోని కొన్ని ప్రాంతాల్లో కర్ఫ్యూ అమలయ్యేదని, ప్రజలు పరస్పరం కొట్టుకుంటుంటే తమకు లాభమని కాంగ్రెస్ భావించేదని, ఇపుడు ఆరోజులు పోయాయయని షా అన్నారు.

# మౌలికవసతుల కల్పనలో గతప్రభుత్వాలు వైఫల్యం

## హిమాచల్‌ప్రదేశ్‌లో ప్రధాని మోడీ



హిమాచల్ ప్రదేశ్‌లో గురువారం ప్రజలకు అభివాదం చేస్తున్న ప్రధాని మోడీ

**సిమ్లా, అక్టోబరు 13:** దేశంలో అధికారంలో ఉన్న గత ప్రభుత్వాలు 20శతాబ్దం వచ్చినాకూడా అత్యాదునిక మౌలికవసతులు కల్పించడంలో విఫలం అయ్యాయని, కనీసం 20వ శతాబ్దంలోకూడా ప్రజలకు మౌలికవసతులు కల్పించే ధ్యాస ఆ ప్రభుత్వాలకు రాలేదని, కొన్నేళ్లక్రితం వరకూ గుజరాత్‌లోకూడా అలాగే ఉండేదని ప్రధానిమోడీ అన్నారు. ఎన్నికలు జరగనున్న హిమాచల్‌ప్రదేశ్‌లోని ఉనా జిల్లాలోని ఇందిరాగాంధీ స్టేడియంలో ఒక బహిరంగసభలో పాల్గొని మోడీ ప్రసంగించారు. కేవలం 20వ శతాబ్దమేకాకుండా 21వ శతాబ్దపు ఆధునిక వసతులు, మౌలికవసరులను మేం కల్పిస్తామని ప్రధాని భరోసా ఇచ్చారు. ప్రతి ఎన్నికల్లోను విభిన్న పార్టీలకు ఓటువేసే సాంప్రదాయాన్ని ఇపుడు హిమాచల్‌ప్రదేశ్‌ప్రజలు తిరస్కరించారని, రానున్న ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీకే ఓటువేస్తారని ఆయన అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడిన అంశాన్ని గుర్తుచేస్తూ అభివృద్ధికి మారుపేరుగా హిమాచల్‌ప్రదేశ్‌నిలిచిందన్నారు. కొన్ని వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులను దీపావళి బహుమతుల రూపంలో ప్రజలకు ఇవ్వడం పట్ల తనకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. కొత్త వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను హిమాచల్‌ప్రదేశ్‌లో ప్రధానిప్రారంభించారు. స్వల్పవ్యవధిలోనే సుమార ప్రాంతాలనుచేరుకోగలదని, గంటకు వందకిలోమీటర్ల వేగం కేవలం 52 సెకన్లలోనే అందుకోగలదని చెప్పారు. అంతేకాకుండా హరోలిలో బల్క్‌డ్రగ్‌పార్కుకు కూడా ఆయన శంకుస్థాపనచేసారు. 1900 కోట్ల వ్యయంతో ఈపార్కును ఏర్పాటుచేస్తున్నట్లు చెప్పారు. ఏపిఐ దిగుమతులపై ఆధారపడటం తగ్గుతుందని, ఈపార్కు ఏర్పాటులకు సుమారు పదివేలకోట్ల పెట్టుబడులు రాగలవని 20వేలమంది యువతకు ఉపాధి లభిస్తుందని చెప్పారు. ఉనాలో ఐఐటిని ప్రారంభించారు. 2017లో శంకుస్థాపనచేసిన ఐఐటిని తిరిగిమోడీ చేతులమీదుగానే హిమాచల్‌లో ప్రారంభించారు. ఉనాలోని పెకుబేలా హెలిపాడ్‌వద్దకు మోడీ రాగానే హిమాచల్‌ముఖ్యమంత్రి జైరామ్‌ఠాకూర్ ఆయనకు సాదర స్వాగతం పలికారు. చంబా జిల్లాలోని చౌగన్ మైదానంలో కూడా మరో బహిరంగసభలోమోడీ ప్రసంగించారు. వివిధ అభివృద్ధిప్రాజెక్టులకు మోడీ తన పర్యటనలో శంకుస్థాపనలు చేసారు.ఎన్నికలకు వస్తున్న హిమాచల్‌ప్రదేశ్‌లో మోడీ ఐదేళ్లలోనే తొమ్మిదిపర్యాయాలుపర్యటించారు.

# అసెంబ్లీ సీట్ల పెంపుపై కేంద్రానికి నోటీసులు

## తెలుగు రాష్ట్రాలు సహా మరికొన్ని చోట్ల పెంపునకు డిమాండ్

## 4 వారాల్లో సమాధానం ఇవ్వాలని సుప్రీం కోర్టు ఆదేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్13:** తెలుగురాష్ట్రాల్లో అసెంబ్లీ స్థానాల పెంపుపై కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లో సమాధానం ఇవ్వాలని కేంద్రానికి ఆదేశాలు జారీ చేసింది. జమ్మూకశ్మీర్, ఏపీ,తెలంగాణలో అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనపై దాఖలైన పిటీషన్లను సుప్రీంకోర్టు విచారించింది. పిటీషన్లపై స్పందించేందుకు కేంద్రం సమయం కోరింది. ఏపీలోని 175 అసెంబ్లీ నియోజకవర్గాలను 225కు,తెలంగాణలోని 119 నియోజకవర్గాలను 153కు పెంచాలని సుప్రీంలో పిటీషన్ దాఖలైంది. ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం రెండు రాష్ట్రాల్లోనూ అసెంబ్లీ నియోజకవర్గాలను పెంచాలని, కానీ ఇంత వరకూ ఆ ప్రక్రియను మొదలు పెట్టలేదంటూ పర్యావేరణ వేత్త ప్రొఫెసర్ కె. పురుషోత్తమ్‌రెడ్డి ఈ పిటీషన్ దాఖలు చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ నియోజక వర్గాల పెంపు అంశంపై సెప్టెంబర్‌లో విచారణ జరిగింది. ఈ విచారణ సందర్భంగా ఆంధ్రప్రదేశ్,తెలంగాణ అసెంబ్లీ నియోజకవర్గాల పెంపుపై కేంద్ర ప్రభుత్వం,తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు,కేంద్ర ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం రెండు రాష్ట్రాల్లోనూ అసెంబ్లీ నియోజకవర్గాలను పెంచాలని,కానీ ఇంత వరకూ ఆ ప్రక్రియను మొదలు పెట్టలేదంటూ పర్యావరణవేత్త ప్రొఫెసర్ కె.పురుషోత్తమ్‌రెడ్డి దాఖలు చేసిన పిటీషన్‌పై న్యాయమూర్తులు జస్టిస్ కెఎం జోసెఫ్, జస్టిస్ హృషికేశ్ రాయ్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. ఏపీలోని 175 అసెంబ్లీ నియోజకవర్గాలను 225కు,తెలంగాణలోని 119 నియోజకవర్గాలను153కు పెంచాలని రాష్ట్ర విభజన చట్టంలోని సెక్షన్ 26లో ఉందని, కానీ, ఇప్పటి వరకూ కేంద్ర ప్రభుత్వం,ఎన్నికల సంఘం ప్రక్రియను మొదలు పెట్టలేదని పిటీషనర్ తరఫు న్యాయవాది వాదించారు. జమ్ము కశ్మీర్ రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న నిబంధన మేరకు అక్కడ నియోజకవర్గాలను పెంచడానికి డీలిమిటేషన్ కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ కేంద్ర న్యాయశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. అదే నిబంధన ఏపీ పునర్విభజన చట్టంలో ఉన్నా కేంద్రం తగిన చర్యలు తీసుకోలేదని ఆక్షేపించారు. జమ్ము కశ్మీర్‌లో అసెంబ్లీ స్థానాలను పెంచుతున్నప్పుడు ఏపీ,తెలంగాణలో ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. ఇది రాజ్యాంగంలోని 14,19,21వ అధికరణలను ఉల్లంఘించడమేనని, ఇది వివక్ష ప్రదర్శించడమేనని స్పష్టం చేశారు. అలాగే,జమ్ము కశ్మీర్‌తో పాటు అసోం,అరుణాచల్ ప్రదేశ్,మణిపూర్,నాగాలాండ్ రాష్ట్రాల్లోనూ నియోజకవర్గాల పునర్విభజనకు కలిపి ఒకే నోటిఫికేషన్‌ను కేంద్ర న్యాయశాఖ జారీ చేసిందని,అయితే,జమ్ము కశ్మీర్‌కు 2011 జనాభా లెక్కల ఆధారంగా,మిగతా నాలుగు రాష్ట్రాల్లో 2001 జనాభా లెక్కల ఆధారంగా పునర్విభజన చేయాలని పేర్కొన్నారని, ఇది రాజ్యాంగ విరుద్దమని స్పష్టం చేశారు.

ఈ నేపథ్యంలోనే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు,ఈసీకి నోటీసులు జారీ చేసిన సుప్రీం ధర్మాసనం... జమ్ము కశ్మీర్‌లో నియోజకవర్గాల పెంపునకు వేసిన డీలిమిటేషన్ కమిషన్‌ను సవాల్ చేస్తూ దాఖలైన పిటీషన్‌ను కూడా పురుషోత్తమ్‌రెడ్డి దాఖలు చేసిన పిటీషన్‌కు జత చేసింది. కాగా, అసెంబ్లీ నియోకవర్గాల పెంపుపై సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేయడంతో కేంద్ర ప్రభుత్వం ఏమీ సమాధానం ఇస్తుందన్న అంశంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. ఏపీ పునర్విభజన చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం తెలుగు రాష్ట్రాల్లో మరీ ముఖ్యంగా తెలంగాణలో నియోజకవర్గాలను పెంచాలని రాష్ట్రం ఏర్పడినప్పుడు నుంచీ కేంద్రాన్ని టిఆర్ఎస్ విజ్ఞప్తి చేస్తూనే ఉంది. అయితే, నియోజకవర్గాల పెంపునకు రాజ్యాంగ సవరణ అవసరమని కేంద్ర ప్రభుత్వం వాదిస్తోంది. 2026 తర్వాత వచ్చే జనాభా లెక్కల ఆధారంగానే నియోజకవర్గాలను పునర్విభజన చేయాలన్న సీలింగ్ ఉందని చెబుతోంది. కేంద్ర న్యాయశాఖ కూడా గతంలో ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. ఈ వాదనను టిఆర్ఎస్ తిరస్కరించింది.

## వారం - వర్జ్యం

14-10-2022 శుక్రవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
ఆశ్వయుజ మాసం, కృష్ణ పక్షం, కార్తి చిత్ర
పంచమి తె.03-20; రోహిణి రా.08-40
వర్జ్యం మ.12-05 ల 01-47
తిరిగి వర్జ్యం రా.02-46 ల 04-30
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12వ
మ.12-24 ల 1-12వ

## వార్తాఫలం

**మేషం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. ప్రత్యర్థులను చాకచక్యంతో ఎదుర్కొంటారు.

**వృషభం:** వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది. విద్యార్థులకు శుభయోగం.

**మిథునం:** ఉద్యోగులకు స్థాన చలనం. శుభ కార్యాలకు హాజరవుతారు.

**కర్కాటకం:** సంతానాభివృద్ధి బాగుంటుంది. బ్యాంకు రుణాలు మంజూరు.

**సింహం:** దుష్ట సాంగత్యం మంచిది కాదని స్వీయానుభవంతో తెలుసుకుంటారు.

**కన్య:** ఆకస్మిక ప్రయాణం లాభిస్తుంది. వ్యాపారులకు పోటీ పెరుగుతుంది.

**తుల:** క్రయ-విక్రయాలు సామాన్యం. పెట్టుబడులు లాభిస్తాయి. గృహ యోగం.

**వృశ్చికం:** వ్యవసాయ భూమి కొనుగోలు చేస్తారు. సాహస నిర్ణయాలు అమలు.

**ధనుస్సు:** అనుకోని ఖర్చులు వచ్చి పడతాయి. విలువైన వస్తువులు లభిస్తాయి.

**మకరం:** విలువైన బహుమతులు లభిస్తాయి. వృత్తి వ్యాపారులకు సామాన్యం.

**కుంభం:** కుటుంబ గౌరవం పెంపొందుతుంది. అనుకోని ఖర్చులు ఉంటాయి.

**మీనం:** వ్యాపారులకు పోటీ అధికం. నూతన వస్త్రాభరణాలు కొనుగోలు చేస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:13/10/22

DAY - SINGAM SERIES Dr No:156
1st Prize Rs.100000/- 574683
2nd Prize Rs.7000/- 06934
3rd Prize Rs.3500/-
02949 13824 14775 25176 33574
45528 92754 92881 94494 97737
4th Prize Rs.200/-
0439 1002 1287 1921 2105 2390 3110
5141 5864 6523
5th Prize Rs.100/-
0492 2500 2601 5357 6331 6858 7391
8216 8548 9182
6th Prize Rs.50/-
0023 1177 2491 3798 4753 6426 8510
0079 1227 2731 3809 4813 6521 8543
0223 1340 2791 4060 4938 6594 8907
0467 1350 2819 4141 5010 6637 9205
0504 1358 2897 4178 5155 6777 9354
0556 1439 3025 4239 5473 7013 9485
0590 1832 3083 4253 5497 7420 9717
0803 1901 3142 4257 5640 7560 9731
0901 2150 3203 4290 5670 7582 9742
0946 2193 3209 4365 6028 7747 9984
1012 2285 3343 4406 6093 7872
1042 2299 3389 4408 6213 8132
1085 2347 3601 4599 6246 8152
1144 2377 3626 4600 6248 8272
1173 2430 3738 4686 6371 8501

DAY - KUIL SERIES Dr No:156
1st Prize Rs.100000/- 338467
2nd Prize Rs.7000/- 10346
3rd Prize Rs.3500/-
06446 20509 44876 47452 53520
70006 74447 88263 95890 99780
4th Prize Rs.200/-
1599 2100 3994 4099 4104 5511 6144
7260 8158 9244
5th Prize Rs.100/-
1456 2282 2890 3392 7297 7412 7597
8123 8198 9873
6th Prize Rs.50/-
0030 2599 4162 5683 6682 7915 9375
0090 2676 4244 5815 6686 8116 9540
0172 2810 4560 5851 6700 8276 9550
0334 3001 4686 5972 6752 8311 9626
0414 3095 4761 6044 6866 8415 9638
0850 3230 4799 6058 6916 8549 9687
1208 3254 4801 6065 7181 8777 9700
1469 3261 4865 6098 7213 8782 9845
1590 3413 4969 6104 7322 8855 9881
1743 3484 4974 6274 7343 8919 9996
2225 3507 5061 6309 7467 9151
2271 3728 5106 6348 7473 9153
2420 3731 5393 6373 7646 9184
2483 3824 5539 6589 7783 9249
2572 3912 5619 6655 7871 9328

ROSA DEER PLATINUM THURSDAY
DrawDate on:13/10/22

DAY - ROSA SERIES Dr No:156
1st Prize Rs.100000/- 162159
2nd Prize Rs.7000/- 58398
3rd Prize Rs.3500/-
01926 07995 13071 36776 37880
46970 54136 73152 81361 85134
4th Prize Rs.200/-
1827 3958 4001 4204 4859 5444 6271
6610 6694 7366
5th Prize Rs.100/-
0013 0916 1782 5765 6659 7939 8640
8711 9043 9329
6th Prize Rs.50/-
0012 2231 3925 4798 6515 7618 8952
0274 2425 4047 4986 6558 7621 9079
0416 2597 4049 5016 6583 7814 9220
0598 2743 4177 5034 6629 7897 9234
0717 3015 4181 5076 6660 7984 9544
0938 3064 4225 5287 6749 8054 9675
1002 3343 4249 5346 6818 8246 9738
1111 3357 4326 5347 6820 8381 9808
1178 3405 4460 5470 7042 8626 9859
1550 3630 4619 5489 7166 8644 9980
1669 3634 4623 5599 7227 8658
1753 3717 4666 5659 7255 8787
1829 3787 4669 5764 7299 8824
1889 3817 4721 5841 7469 8869
1987 3849 4763 6448 7551 8910

DAY - DEER SERIES Dr No:156
1st Prize Rs.100000/- 917234
2nd Prize Rs.7000/- 49992
3rd Prize Rs.3500/-
09000 16831 38827 46977 49439
68141 73307 73923 74220 86733
4th Prize Rs.200/-
0045 0567 0704 1045 1529 3288 3433
3709 4432 4542
5th Prize Rs.100/-
0816 3019 3345 5088 6087 6810 7026
7673 7881 8183
6th Prize Rs.50/-
0144 1400 3212 4603 5618 7946 8946
0255 1432 3304 4618 5724 7954 8977
0281 1526 3460 4683 5735 8179 9056
0305 1951 3542 4685 5782 8201 9129
0396 2069 3634 4791 6086 8261 9161
0422 2280 3691 4793 6497 8353 9172
0470 2419 3708 5073 6648 8373 9315
0540 2486 3876 5084 6843 8390 9320
0618 2503 3899 5097 6868 8417 9352
0819 2578 3940 5181 7168 8446 9557
0895 2794 4092 5213 7196 8672
1040 2800 4159 5339 7233 8781
1200 3136 4212 5397 7590 8824
1249 3146 4570 5404 7671 8892
1304 3149 4596 5469 7942 8911

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:13/10/22

DAY - THANGAM SERIES Dr No:156
1st Prize Rs.100000/- 456482
2nd Prize Rs.7000/- 23008
3rd Prize Rs.3500/-
00934 38654 39766 52602 58708
65762 82141 84756 84766 98737
4th Prize Rs.200/-
0578 1709 1794 2746 4141 6932 7065
7274 8228 8357
5th Prize Rs.100/-
0705 1713 2411 4582 5514 5929 6342
8119 8311 8518
6th Prize Rs.50/-
0000 1724 3166 4825 6144 7446 8706
0372 1733 3466 4838 6206 7669 8847
0460 1905 3729 4941 6208 7835 8881
0568 2036 3831 4957 6216 7855 8999
0612 2131 4038 5163 6346 8058 9311
0681 2377 4070 5211 6408 8075 9356
0713 2529 4107 5261 6651 8081 9395
0878 2676 4159 5396 6680 8212 9407
0891 2706 4229 5751 6923 8233 9590
0977 2774 4278 5863 7107 8387 9691
1274 2897 4387 5892 7191 8447
1363 2966 4435 5970 7193 8449
1529 2969 4533 5990 7237 8556
1555 2977 4635 6033 7287 8643
1641 3071 4715 6072 7398 8690

DAY - VAIRAM SERIES Dr No:15
1st Prize Rs.50000/- 265741
2nd Prize Rs.7000/- 06407
3rd Prize Rs.3500/-
02323 13694 14427 19345 30777
51583 55671 68401 68690 89532
4th Prize Rs.200/-
0272 0386 1128 3503 3525 4431 4610
7998 8937 9467
5th Prize Rs.100/-
0519 0830 1071 1263 1778 2761 3038
3464 7562 8147
6th Prize Rs.50/-
0067 1881 3272 4328 5651 6547 8059
0319 1930 3275 4410 5662 6583 8514
0416 1970 3339 4589 5678 6703 8517
0509 1995 3365 4614 5705 6788 8542
0513 2072 3459 4693 5708 7024 9146
0607 2131 3500 4784 5714 7252 9165
0670 2285 3517 4837 5757 7405 9569
0874 2429 3519 4895 5917 7418 9725
1137 2453 3638 4921 5931 7434 9771
1175 2541 3640 5020 5936 7486 9844
1544 2591 3643 5075 6128 7607
1554 2707 3763 5148 6223 7757
1648 2818 3908 5295 6277 7819
1871 2900 3974 5416 6279 7938
1875 3198 4126 5494 6459 7988

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:13/10/22

DAY - NALLANERAM SERIES Dr No:156
1st Prize Rs.50000/- 678419
2nd Prize Rs.7000/- 17220
3rd Prize Rs.3500/-
03202 16887 29441 40506 59112
65432 69592 76686 83897 94436
4th Prize Rs.200/-
0285 1872 2078 2842 3148 4760 5746
6050 8582 9270
5th Prize Rs.100/-
0602 2704 3439 3756 4182 5106 5217
6581 7076 9153
6th Prize Rs.50/-
0271 1539 3280 4457 5992 7446 8987
0316 1789 3313 4473 6171 7611 9083
0488 1950 3519 4486 6207 7655 9106
0617 2005 3605 4560 6279 7968 9250
0654 2154 3772 4625 6413 8020 9279
0686 2179 3794 4740 6692 8078 9322
0714 2286 3908 4864 6757 8094 9630
0751 2302 3956 4879 6915 8213 9641
0762 2554 4181 5313 6917 8381 9757
0963 2677 4237 5485 6976 8435 9932
1016 2702 4267 5589 7065 8617
1246 2794 4299 5650 7139 8767
1248 2815 4364 5661 7144 8823
1390 3020 4437 5860 7217 8916
1452 3205 4439 5955 7230 8929

DAY - MANI SERIES Dr No:15
1st Prize Rs.50000/- 659617
2nd Prize Rs.7000/- 74613
3rd Prize Rs.3500/-
37793 41079 41806 53222 59195
61742 69569 70394 82317 90119
4th Prize Rs.200/-
0450 3081 3474 5828 7134 7487 7588
7940 8078 8812
5th Prize Rs.100/-
0031 2356 2966 3379 4772 4986 5238
6373 8654 9278
6th Prize Rs.50/-
0072 2044 3521 5540 7095 8512 9260
0098 2116 3720 6039 7117 8570 9284
0354 2123 3800 6083 7130 8753 9426
0415 2216 3843 6097 7234 8755 9488
0451 2335 4243 6167 7369 8864 9589
0531 2353 4447 6210 7388 8867 9728
0534 2446 4540 6270 7483 8902 9766
0837 2450 4828 6281 7531 8907 9813
0977 2490 4829 6347 7755 8942 9888
1032 2870 5082 6612 7814 8988 9890
1203 2882 5152 6665 7870 9035
1490 3009 5204 6746 8045 9084
1525 3106 5353 6767 8085 9143
1827 3140 5355 6939 8251 9179
1856 3243 5406 7069 8406 9224

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:13/10/22

DAY - KUMARAN SERIES Dr No:156
1st Prize Rs.50000/- 536832
2nd Prize Rs.7000/- 26105
3rd Prize Rs.3500/-
04766 08637 15536 27841 28562
29206 40756 45443 77265 89846
4th Prize Rs.200/-
0407 1114 2312 2781 4054 5746 5748
6082 8369 8588
5th Prize Rs.100/-
0600 1641 2489 3741 4227 4955 7122
7768 7870 9384
6th Prize Rs.50/-
0126 1592 2806 4009 5213 7076 8939
0207 1639 2833 4036 5301 7191 9013
0271 1848 3073 4143 5456 7337 9500
0340 1865 3085 4158 5700 7374 9506
0447 1868 3113 4209 5818 7881 9574
0463 1937 3254 4248 5849 8227 9576
0500 1979 3297 4260 5957 8334 9766
0780 2079 3382 4314 6002 8468 9782
1094 2096 3548 4316 6284 8500 9847
1331 2265 3618 4949 6397 8535 9960
1415 2314 3776 5007 6460 8673
1433 2496 3801 5054 6687 8680
1501 2516 3835 5116 6939 8757
1546 2629 3852 5126 6981 8791
1555 2754 3979 5160 7068 8875

DAY - VISHNU SERIES Dr No:156
1st Prize Rs.50000/- 132918
2nd Prize Rs.7000/- 47520
3rd Prize Rs.3500/-
17032 19156 21402 23675 51068
54306 55155 68437 98000 99093
4th Prize Rs.200/-
0418 2796 3758 3759 4469 4645 5199
5249 5275 6593
5th Prize Rs.100/-
2769 4944 5883 7626 8843 8972 9019
9049 9533 9848
6th Prize Rs.50/-
0042 1476 3022 4311 5540 7672 9020
0127 1748 3030 4362 5856 7679 9043
0442 1867 3204 4390 6159 7743 9193
0541 2117 3311 4404 6181 7749 9323
0607 2150 3419 4504 6360 7780 9351
0696 2153 3458 4629 6372 8093 9466
0728 2216 3463 4698 6427 8153 9469
0854 2424 3505 4747 6515 8218 9508
0912 2516 3729 4849 6609 8330 9510
1129 2568 3761 4936 6738 8409 9608
1141 2578 3827 5040 6879 8508
1235 2745 3860 5211 7051 8614
1239 2879 3889 5267 7063 8805
1419 2947 4078 5341 7415 8830
1427 2990 4294 5442 7598 8986

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:13/10/22

SWARNALAXMI SERIES Dr No:156
1st Prize Rs.50000/- 929413
2nd Prize Rs.7000/- 75488
3rd Prize Rs.3500/-
18414 29220 31107 31922 42505
53836 64606 75710 86516 97149
4th Prize Rs.200/-
0240 0641 1039 1124 3589 3787 4045
5105 6206 6413
5th Prize Rs.100/-
1113 1461 2851 4034 4103 5237 6426
6647 7588 9288
6th Prize Rs.50/-
0042 1301 3170 4944 5903 7416 8604
0049 1555 3370 4968 6031 7418 8637
0126 1582 3404 4969 6124 7431 8652
0429 1647 3602 4994 6141 7532 8659
0635 1648 3652 5122 6144 7551 8734
0675 1703 3931 5190 6162 7595 8803
0703 1854 4070 5410 6309 7635 8983
0817 1883 4124 5607 6433 7997 9037
0909 2136 4139 5635 6602 8030 9167
1016 2374 4225 5693 6951 8114 9678
1023 2736 4358 5701 6969 8317
1062 2741 4366 5798 7206 8399
1092 2898 4603 5799 7232 8408
1110 2922 4809 5852 7264 8488
1150 3149 4831 5872 7276 8517

DAY - LION SERIES Dr No:15
1st Prize Rs.50000/- 863105
2nd Prize Rs.7000/- 52123
3rd Prize Rs.3500/-
17559 28274 39323 41218 52373
63866 74379 74871 85755 96542
4th Prize Rs.200/-
0153 0915 2987 2996 3255 3820 4996
5812 6702 7064
5th Prize Rs.100/-
0022 0209 0914 2926 6590 6842 7926
8363 8684 9570
6th Prize Rs.50/-
0239 1792 3384 4368 6147 7753 9069
0276 1862 3390 4582 6165 7831 9185
0362 2087 3429 4661 6301 7951 9325
0374 2198 3468 4682 6333 8040 9387
0736 2427 3590 4685 6352 8086 9460
0953 2523 3612 4772 6457 8091 9577
1239 2771 3669 5076 6560 8122 9606
1406 2780 3948 5157 6643 8221 9660
1418 2898 3995 5221 6662 8294 9725
1432 2907 4043 5348 6782 8394 9882
1557 3061 4149 5859 7138 8529
1645 3067 4171 5869 7337 8749
1742 3263 4268 5898 7453 8783
1750 3267 4294 6059 7502 8924
1769 3376 4362 6145 7625 8986

# దత్తత తీసుకుంటా

≫ ఆర్థిక సహాయం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మిగిలిన ఇంటి నిర్మాణానికి సంబంధించిన తన కార్యాలయం ద్వారా పర్యవేక్షణ చేయించి పూర్తి చేయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అంశాలస్వామితో కలిసి మంత్రులు కెటిఆర్, జగదీష్‌రెడ్డిలు భోజనం చేశారు. అంశాలస్వామి కుటుంబానికి భవిష్యత్‌లోనూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం చండూరులో ఏర్పాటు చేసిన రోడ్‌షోలో ఆయన మంత్రి జగదీష్‌రెడ్డి, వామపక్షాల నాయకులతో కలిసి మాట్లాడుతూ మునుగోడు అభివృద్ధి కేవలం టిఆర్ఎస్‌కే సాధ్యమని, ఓ నాయకుడిని, ఆయన అన్నను కొనేందుకు రూ. 18 వేల కోట్ల కాంట్రాక్టు ఇస్తే ఆ సొమ్ముతో అంగడి సరుకుల్లా ఓటర్లను కొనేందుకు వస్తున్నారన్నారు. కాంట్రాక్టర్ అహంకారానికి, మునుగోడు ప్రజల ఆత్మగౌరవానికి మధ్య జరుగుతున్న ఎన్నిక, మునుగోడు ప్రజలపై బలవంతంగా రుద్దబడిన ఎన్నిక, కెసిఆర్ పేదోళ్లను పెద్దలుగా చేస్తే, మోదీ పెద్దోళ్లను ఇంకా పెద్దోళ్లుగా చేస్తున్నారని విమర్శించారు. మునుగోడులో ఫ్లోరైడ్ రూపుమాపిన ఘనత కెసిఆర్‌దేనని, గత పాలకులు జిల్లాను నిర్లక్ష్యం చేశారన్నారు. మునుగోడు నియోజకవర్గంలో 1.13 లక్షల మంది రైతులకు రైతుబంధు, 42 వేల వేల మందికి ఉచితంగా కరెంట్ అందజేస్తుందన్నారు. ప్రధాన మంత్రులు పట్టించుకోని సమస్యను కెసిఆర్ పరిష్కరించారన్నారు. 1996 మునుగోడు ఎన్నికల్లో ఫ్లోరైడ్ సమస్యపై 400 మంది నామినేషన్లు వేసినా సమస్య తీరలేదని, నీతి ఆయోగ్ సూచించినా రూపాయి ఇవ్వక కోట్ల రూపాయలు ఓ కాంట్రాక్టర్‌కు ఇచ్చారన్నారు. కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపిస్తే మునుగోడు నియోజకవర్గాన్ని దత్తత తీసుకుంటానని, ప్రతి మూడు నెలలకొకసారి వచ్చి అభివృద్ధి చేస్తానన్నారు. మునుగోడుకు అమిత్‌షా రూ. 1000 కోట్లు ఇస్తామని చెప్పాడని రాజగోపాల్‌రెడ్డి అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. పచ్చి మోసగాడు రాజగోపాల్‌రెడ్డి నియోజకవర్గంలో ఇచ్చిన హామీలు అమలు చేయలేదని, రెండ్లు రిజర్వాయర్లు పూర్తి కాకుండా కృష్ణా జలాల్లో వాటా రాకుండా బిజెపి నాయకులతో కేసులు వేయిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మంత్రి జగదీష్‌రెడ్డి, టిఆర్ఎస్ అభ్యర్ధి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గురువారం మునుగోడులో అంశాలస్వామి ఇంట్లో భోజనం చేస్తున్న మంత్రులు కెటిఆర్, జగదీష్‌రెడ్డి

## ఫ్లోరైడ్ భాదితుడు అంశాల స్వామి ఇంట్లో

# భోజనం చేసిన మంత్రులు

**మర్రిగూడ, అక్టోబర్ 13 ప్రభాతవార్త:** మండల పరిధిలోని శివన్నగూడెం గ్రామానికి చెందిన ఫ్లోరైడ్ భాదితుడు అంశాలస్వామి ఇంటిని గురువారం రాష్ట్ర ఐటి, పురపాలకశాఖ మంత్రి కెటిఆర్ మంత్రి జగదీష్‌రెడ్డి, స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. మునుగోడు నియోజకవర్గ టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి నామినేషన్ సందర్భంగా వచ్చిన ఆయన నామినేషన్ కార్యక్రమం పూర్తి అయిన తరువాత అంశాల స్వామి ఇంటికి వెళ్లి ఆయనతో పాటు వారి కుటుంబ సభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. గతంలో అంశాలస్వామి పరిస్థితిని తెలుసుకుని ప్రభుత్వం తరపున డబుల్ బెడ్‌రూమ్ ఇంటి నిర్మాణం కోసం రూ.5.50 లక్షలు మంజూరు చేసినట్లు ఈ సందర్భంగా కెటిఆర్ తెలిపారు. అదే విధంగా వ్యక్తిగతంగానూ ఆర్థిక సహాయం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ సందర్భంగా అంశాలస్వామితో కలిసి మంత్రులు కెటిఆర్, జగదీష్‌రెడ్డిలు భోజనం చేశారు.

# రాష్ట్రంలో తాజా కేసులు 84

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్13:** రాష్ట్రంలో కరోనా పాజిటివ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. గురువారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 84 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,38,863పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 9820మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,77,83,275మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,34,189 మంది కోలుకోగా (99.44 శాతం) గురువారం 57మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 563కు చేరింది. గురువారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 44 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

# హైదరాబాద్‌లోకి రాహుల్ యాత్ర

≫ నవంబర్ 6వ తేదీ వరకు రాహుల్ యాత్ర రాష్ట్రంలో కొనసాగనుంది. ఈ మేరకు కాంగ్రెస్ రాష్ట్రవ్యవహారాల ఇంచార్జ్ మాణిక్కం ఠాగూర్ ప్రకటన చేశారు.అంతకు ముందు రాహుల్ పాదయాత్ర విజయవంతం చేయడంపై కాంగ్రెస్ నేతలు గాంధీభవన్‌లో ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ సమక్షంలో పార్టీ నేతలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మణికం ఠాగూర్‌తో పాటు పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి, ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఏఐసిసి కార్యదర్శులు, టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్, చైర్మన్లు, డిసిసి అధ్యక్షులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీ తెలంగాణ పర్యటనపై రూట్‌మ్యాప్ విషయంలో చర్చించారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ 23న రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర తెలంగాణలో ఏ మార్గంలో ప్రవేశిస్తుందో వివరించారు. కర్నాటక నుంచి కృష్ణానది బ్రిడ్జి మీదుగా మహబూబ్‌నగర్ జిల్లా మక్తల్ నియోజకవర్గంలోకి పాదయాత్ర ప్రవేశిస్తుందని, యాత్రపై సమన్వయం చేసుకునేందుకు పార్లమెంటు నియోజకవర్గాల వారీగా ఇంచార్జ్‌లను నియమించామ తెలిపారు. ఈక్రమంలో రాహుల్ యాత్ర ఈనెల 31న హైదరాబాద్‌లోకి ప్రవేశిస్తుందని చెప్పారు. హైదరాబాద్‌లో చార్మినార్ నుంచి యాత్ర ప్రారంభమై గాంధీ భవన్ మీదుగా నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వరకు చేరుకుంటున్నారు. అదే రోజు ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా నెక్లెస్‌రోడలో బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. పాదయాత్ర విజయవంతం చేసేందుకు ప్రతి కార్యకర్త, నాయకులు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మణికం ఠాగూర్ మాట్లాడుతూ భారత్ జోడో యాత్ర గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని, ఇందుకోసం పంచాయతీ భవన పరిసరాలలో వాల్ రైటింగ్ చేయించాలని పార్టీ నాయకులకు కోరారు. రాహుల్ యాత్ర గురించి ప్రచారం గ్రామ, గ్రామాన చేయాలని సూచించారు. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర అత్యంత కీలకం, ప్రజలను ఐక్యం చేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషిచేయాలన్నారు.

**రూట్ వివరాలివీ..**

రాహుల్‌గాంధీ భారత్ జోడో పాదయాత్ర మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని మక్తల్ వద్ద తెలంగాణలోకి ప్రవేశిస్తుంది. ఇదే నియోజకవర్గంలోని మహబూబ్‌నగర్ టౌన్,జడ్చర్ల,షాద్‌నగర్ మీదుగా ముందుకు సాగుతుంది. అనంతరం శంషాబాద్,అరాంఘర్, బహదూర్‌పూరా, చార్మినార్,మొజంజాహి మార్కెట్,గాంధీ భవన్,బోయినపల్లి, బాలానగర్, కూకట్‌పల్లి, మియాపూర్, పటాన్‌చెరు, ముత్తంగి,సంగారెడ్డి క్రాస్ రోడ్,జోగిపేట్, శంకరంపేట్,మద్నూర్ వరకు కొనసాగుతుంది.



వెంకటేశ్వరస్వామి వైభవోత్సవాల్లో పాల్గొన్న గోవా గవర్నర్ శ్రీధరన్

# కమనీయంగా శ్రీవేంకటేశ్వరస్వామి వైభవోత్సవాలు

**హైదరాబాద్ (ధర్నాచౌక్), అక్టోబరు 13, ప్రభాతవార్త:** ఎన్టీఆర్ స్టేడియంలో తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీవేంకటేశ్వర స్వామి వైభవోత్సవాలు నేత్ర పర్వంగా కొనసాగుతున్నాయి. వైభవోత్స వాలలో మూడవరోజైన గురువారం ఉదయం శ్రీవారి నేత్ర దర్శనం, తిరుప్పావడసేవతో భక్తులు తన్మయత్వంతో పరవశించిపోయారు. గోవింద నామాలతో స్టేడియం మారుమ్రోగిపోయింది. గోవా గవర్నర్ పి.ఎస్.శ్రీధరన్ పిళ్ళై స్వామి వారిని దర్శించుకున్నారు. ప్రతి గురువారం ఉదయం తిరుమలలో జరిగే విధంగానే వైభవోత్సవాలలో కూడా ఉదయం సుప్రభాతసేవ, తోమాల సేవ, కొలువు, సహస్రనామార్చన, నైవేద్యం అనంతరం మూలమూర్తికి అలంకరించిన ఆభరణాలు, నగలను అర్చక స్వాములు తొలగించి, స్వామి నుదుటన ఉన్న నామాన్ని సైతం తగ్గించటంతో స్వామివారి నేత్రాలు స్పష్టంగా భక్తులకు దర్శనమిచ్చాయి.

# నేటి నుంచి విజయవాడలో సిపిఐ జాతీయ మహాసభలు

26 దేశాల కమ్యూనిస్టు పార్టీల ప్రతినిధుల హాజరు

పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) జాతీయ 24వ మహాసభలు నేటి(శుక్రవారం) నుంచి 18 వరకు విజయవాడలో జరగనున్నాయి. మొదటి రోజు భారీ బహిరంగ సభను నిర్వహించనున్నారు.. అనంతరం ప్రతినిధులతో మహాసభలు కొనసాగ ుతాయి. సీపీఐ జాతీయ 24వ మహాసభలకు 26 దేశాల కమ్యూనిస్టు పార్టీల నాయకులు సౌహార్ద సందేశాలను ఇవ్వడానికి వస్తున్నారని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి తెలిపారు. గత మహాసభను కేరళలోని కొల్లాంలో నిర్వహించామని.. అక్కడి నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ వివిధ ప్రాంతాలలో ప్రయాణిస్తూ శుక్రవారం విజయవాడకు చేరుకుంటుందన్నారు. మహాసబలు బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ విధానాలకు ప్రత్యామ్నాయ వేదికగా ప్రాముఖ్యతను సంతరించుకుంటుందన్నారు. దేశ వ్యాపితంగా ప్రతినిధులు, ప్రత్యామ్నాయ ప్రతినిధులు, ఆహ్వానితులు, వయో న్రపతినిధులు ఈ మహాసభలో పాల్గొంటారని తెలిపారు. మహాసభలు బీజేపీ, ఎన్‌డీఏ, నరేంద్ర మోడీ నాయకత్వంలో రాజ్యాంగ ఉల్లంఘనలు, మతోన్మాదం, ఫాసిస్టు విధానాలు పెరిగిపోయాయని, ఆ విధానాలను పాతరేసేందుకు వామపక్ష, ప్రగతిశీల, లౌకికశక్తులతో ఒక ప్రత్యామ్నాయ వేదికకు ఈ మహాసభ ప్రాముఖ్యత కలిగిందని చాడ వెంకట్‌రెడ్డి తెలిపారు.

# గూగుల్ కన్నా గురువే మిన్న

- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు
- ప్రముఖ కవి రేవూరి అనంతపద్మనాభరావుకు హానుమజ్జానకీ రామశర్మ సాహితీ పురస్కారం ప్రదానం

**హైదరాబాద్ (నాంపల్లి), అక్టోబరు 13, ప్రభాతవార్త :** ఈనాటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సర్వత్రా పరివ్యాప్తి చెంది అన్ని విషయాల్లోనూ అంతర్జాలంలోని గూగుల్ మీద ఆధారపడడం అలవాటైపోయిందని, గూగుల్ వచ్చినా గురువుకు ఏమాత్రం సాటిరాదని, దానికేమైనా సమస్య వస్తే మళ్లీ గురువే దిక్కని, గూగుల్ కన్నా గురువేమిన్న అని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. గూగుల్ కేవలం సమాచారమే అందిస్తుంది కానీ గురువు విజ్ఞానంతోపాటు, ఆ విజ్ఞానాన్ని ఎలా ఉపయోగించుకోవాలనే వివేకాన్ని ప్రసాదిస్తారని ఆయన పేర్కొన్నారు. తనకు జీవితంలో లభించిన అత్యుత్తమమైన గురువు పోలూరి హానుమజ్జానకీ రామశర్మ అని, ఆయన స్థానం మనసులో పదిలంగా నిలిచిపోయిందని, అందుకే ఆయన పేరున ఈ అవార్డును ఏర్పాటు చేశానని, గురువుల గొప్పదనాన్ని ముందుతరాలకు తెలియజేయాలన్న లక్ష్యంతోనే జానకీరామశర్మ పేరిట సాహితీ పురస్కారాన్ని ఏర్పాటు చేశానని స్పష్టం చేశారు. తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో బొగ్గులకుంటలోని పరిషత్తు ప్రాంగణం లోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో సారస్వత పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ముప్పవరపు వెంకయ్యనాయుడు విశిష్ట అతిథులు పద్మభూషణ్ డా. కె.ఐ.వరప్రసాదరెడ్డి, పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జుర్రు చెన్నయ్య, కోశాధికారి మంత్రి రామారావు, పరిషత్తు ఉపాధ్యక్షురాలు సుజాతరెడ్డి, ప్రముఖకవి, రచయిత డా. రేవూరి అనంత పద్మనాభరావు తదితరులతో కలిసి తెలుగుభాషా, సాహిత్యాల ఉన్నతికి కృషిచేసిన వారికి ఇవ్వాలన్న సంకల్పంతో తాను తెలంగాణ సార స్వత పరిషత్ ద్వారా ఏర్పాటు చేయిం చిన బ్రహ్మశ్రీ పోలూరి హానుమజ్జానకీ రామశర్మ సాహితీ పురస్కారాన్ని ప్రముఖ సాహితీవేత్త, దూర దర్శన్ మాజీ సహాయ డైరెక్టర్ జనరల్ డా. రేవూరి అనంత పద్మనాభ రావును ఘనంగా సత్కరించి ప్రదానం చేశారు. అనంతరం డా. కె.ఐ.వరప్రసాదరెడ్డి డా. రేవూరి అనంత పద్మనాభరావు రచించిన 'ఆచార్య దేవోభవ' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ముందుగా సభకు డా. జె.చెన్నయ్య స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎం.వెంకయ్యనాయుడు ప్రసంగిస్తూ తన గురువు హానుమజ్జానకీరామశర్మ సాక్షాత్తూ పుంభావ సర్వస్వతి స్వరూపమని, ఈ పురస్కారం ప్రధాన ఉద్దేశం తమ గురువు స్ఫూర్తిని ముందుతరాలకు తెలియజేయడమేనని, జీవితంలో తనకిది అత్యంత ఆనందాన్నిచ్చిన సందర్భమని, మనకు సద్బుద్ధిని ప్రసాదించి, సదాలోచనను కలిగించి, మనం సత్ప్రవర్తన ద్వారా సదాచారాన్ని ఆచరిస్తూ సన్మార్గంలో పయనించే మార్గనిర్దేశం చేసే గురువును ఎన్నటికీ మరువరాదని హితవుపలికారు. ఈ పురస్కారానికి జానకీరామశర్మ జయంతిరూపంలో సందర్భశుద్ధి, సారస్వత పరిషత్తు చిత్తశుద్ధి, పద్మనాభరావు రూపంలో వ్యక్తిశుద్ధి కలిగాయన్న వెంకయ్యనాయుడు పద్మనాభరావు నేటికీ నిత్యవిద్యార్థిగా తన పరిశోధనలు కొనసాగిస్తున్న జానకీరామశర్మ ప్రియశిష్యుల్లో ఒకరని, అలాంటి మహోన్నతవ్యక్తికి మరో శిష్యుడు పురస్కారం ప్రదానం చేయడం పైనుండి చూస్తున్న జానకీరామశర్మ తప్పక ఆనందపడతారని అభిప్రాయపడ్డారు. మన సంస్కృతిని ముందుతరాలకు తెలియజేసే ఏకైక వారధి మన మాతృభాషేనన్న సత్యాన్ని గుర్తించాలని, భాషను కాపాడుకుంటే చాలు తద్వారా సాహిత్యం, సంస్కృతిని భవిష్యత్తు తరాలకు అందించవచ్చునని పేర్కొన్నారు. ఇది ప్రతీఒక్కరి ఇంటి నుండే ప్రారంభం కావాలని, ఆ బాధ్యత తల్లిదండ్రులదేనని నొక్కివక్కాణించారు. అలాగే సారస్వత పరిషత్తు వంటి సంస్థలు చొరవ తీసుకుని మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తెలుగుభాషను నేర్పించే వినూత్న పద్ధతులమీద దృష్టిసారించాలని కోరారు. చివరిగా సాహితీ పురస్కార స్వీకర్త అనంత పద్మనాభరావుకు శుభాకాంక్షలు, గురువు పోలూరి హనుమజ్జానకీరామశర్మ జయంతి సందర్భంగా ఆయన స్మృతికి ఘననివాళులర్పించారు. డా. రేవూరి అనంత పద్మనాభరావు తన స్పందనలో 20 విశ్వవిద్యాలయాల్లో ఉండే 160మంది తెలుగు ఆచార్యుల గురించి 'ఆచార్య దేవోభవ' ఈ పుస్తకాన్ని రాసినట్లు వివరించారు. ఎం.వెంకయ్యనాయుడుతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. జ్ఞానానందమైన తమ గురువు పోలూరి హనుమజ్జానకీరామశర్మ పేరుమీద సాహితీ పురస్కారం అందుకోవడం జ్ఞానపీఠ అవార్డుకంటే ఎక్కువగా భావిస్తున్నానని తెలిపారు. చివరిగా పరిషత్తు ముద్రించిన పుస్తకాలను ఎల్లూరి శివారెడ్డి వెంకయ్యనాయుడుకు అందించారు. కోశాధికారి మంత్రి రామారావు వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.



అనంతపద్మనాభరావుకు పోలూరి హనుమజ్జానకీరామశర్మ సాహితీ పురస్కారాన్ని అందిస్తున్న ఎం.వెంకయ్యనాయుడు, శివారెడ్డి, చెన్నయ్య, రామారావు తదితరులు

# వర్షాలతో పత్తి రైతులు అతలాకుతలం

- 12 లక్షల ఎకరాల్లో దెబ్బతిన్న పత్తి చేలు
- భారీగా తగ్గనున్న దిగుబడి

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త :** తెలంగాణలో కురుస్తున్న అధిక వర్షాలు పత్తి రైతులను అతలాకుతలం చేస్తున్నాయి. గత ఏడాదితో పోలిస్తే ఈ వానాకాలం సీజనులో పత్తి పంట సాగు పెరిగింది. జూలై నెల నుండి మొదలైన వర్షాలు వరుసగా పడుతుండటంతో పత్తి పంట దెబ్బతిని భారీగా దిగుబడి తగ్గుతోందని రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఎకరానికి 8 నుండి 10 క్వింటాలు వచ్చే దిగుబడి వర్షాల కారణంగా 4 నుండి 6 క్వింటాళ్లకు పడిపోతోందని చెబుతున్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా 50 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేశారు. ఇవి ప్రస్తుతం కాత దశ నుండి పత్తి వచ్చే దశలో ఉన్నాయి. వానల ప్రభావంతో రాష్ట్రంలోని ఆదిలా బాద్, వరంగల్, వనపర్తి, ములుగు, మహబూబాబాద్, కొత్తగూడెం, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, మంచి ర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ఖమ్మం తది తర జిల్లాల్లో పత్తి చేలు సగానికి సగం దెబ్బతిన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 12 లక్షల ఎకరాల్లో పత్తి చేలు దెబ్బతిన్నాయి. ఒక్క వనపర్తి జిల్లాలోనే దాదాపు 40 వేల ఎకరాల్లో నష్టం వాటిల్లింది. కుండ పోత వానాలతో దాదాపు అన్ని జిల్లాల్లోనూ కాతా, పూతా రాలిపోయింది. రాలిపోగా మిగిలివి కాయలు కాసినా మొక్క మొదట్లో నీరు నిల్వ ఉండటంతో అవి కుళ్లిపోతున్నాయి.

మరికొన్ని చోట్ల మొక్కలు వారెడు పొడవు పెరిగినా పూత రావడం లేదు. పంట చేతికొచ్చే సమయంలో కురుస్తున్న వర్షాలకు కుళ్లి కాయలు నేల రాలుతున్నాయి. వీటి ప్రభావం దిగుబడిపై తీవ్రంగా చూపుతోంది. మరోవైపు వర్షాల కారణంగా పాటు, పత్తి తడిసి పోయి నల్ల రంగులోకి మారిపోవడం తో రైతుల పరిస్థితి దయనీయంగా తయారైంది. పత్తి నాణ్యత దెబ్బ తినడంతో వాటికి ధరలు రావడం లేదని పలువురు రైతులు వాపోతున్నారు. పత్తి ధర ప్రస్తుతం క్వింటాలుకు 10 వేల రూపాయల వరకూ పలుకు తున్నా వర్షాల కారణంగా తడిసి నాణ్యత తగ్గడంతో 6 లేక 7 వేల వేల రూపాయలకు మించి కొనుగోలు చేయడం లేదని కన్నీటి పర్యాంతమవుతున్నారు. ఎకరానికి పత్తి పంట సాగుకు దుక్కులు, విత్తనాలు, ఎరువులు, కలుపుతీత, ఎరువులు తదితర వాటితో కలిపి సుమారు 20 నుండి 25 వేల రూపాయల వరకూ పెట్టుబడి పెట్టారు. ఈ పరిస్థితుల్లో పత్తి దిగుబడి తగ్గిపోతోందని రైతాంగం ఆవేదన వ్యక్తం చేస్తోంది.

# సమ్మె విరమించిన జిహెచ్ఎంసి కాంట్రాక్టర్స్ అసోసియేషన్

**హైదరాబాద్, అక్టోబరు 13 ప్రభాతవార్త:** గత కొన్ని రోజులుగా బిల్లులు చెల్లింపుల కోసం జిహెచ్ఎంసి కాంట్రాక్టర్లు సమ్మె నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఇండియన్ బిల్డర్స్ అసోసియేషన్ చైర్మన్ దేవేందర్‌రెడ్డి, జిహెచ్ ఎంసి కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రసిడెంట్ రామకృష్ణరెడ్డి, జనరల్ సెక్రటరీ సురేందర్‌సింగ్‌లు ఇంజనీరింగ్ చీఫ్ జియాఉద్దిన్‌ను కలిసి బిల్లులు చెల్లింపులు చేయాలని కోరారు. సమ్మెను విరమించి పనులను ప్రారంభించాలని ఈఎన్‌సి వారిని కోరారు. ఇప్పటికే రూ.70కోట్ల బిల్లులు చెల్లించడం జరిగిందని, మార్చి బిల్లుల ఈనెల చివరి వరకు చెల్లిస్తామని, మిగితా బిల్లుల చెల్లింపులకు జిహెచ్ఎంసి కమిషనర్ చర్యలు తీసుకుం టున్నారు.

# తెలంగాణలో కంపించిన భూమి

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త :** తెలంగాణలో భూమి కంపించింది. రాష్ట్రంలోని ఆదిలాబాద్ జిల్లాలో భూప్రకంపనాలతో ప్రజలు భీతిల్లారు. జిల్లాలోని ఉట్నూరు మండల కేంద్రంలో మూడు సెకన్లపాటు భూమి కంపించడంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. భూమి ఒక్కసారిగా కదలడంతో ప్రజలందరూ ఇళ్లలో నుండి బయకు పరు గులు తీశారు. ఇళ్లలోని సామగ్రి మొత్తం చెల్లాచెదురుగా పడిపోయినట్లు స్థానికులు వెల్లడించారు.

# జలమండలి ఎండిని కలిసిన డబ్ల్యుడబ్ల్యుఇయుటి

**హైదరాబాద్, అక్టోబరు 13 ప్రభాతవార్త:** జలమండలి ఎండి దానకిషోర్‌ను గురువారం వాటర్‌వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ తెలంగాణ అధ్యక్షులు రాంబాబు యాదవ్‌తో పాటు కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసారు. 2004 తరువాత విధుల్లో చేరిన జలమండలి ఉద్యోగులకు రిటైర్‌మెంట్ గ్రాట్యూటీ, డెత్ గ్రాట్యూటీ ప్రొసిడింగ్ జారీ చేసినందుకు ఎండికి కృతజ్ఞతలు తెలిపారు. ఇంకాలం 2004 తరువాత విధుల్లో చేరిన ఉద్యోగులకు ఈ సౌకర్యం ఉండేది కాదు, ఇప్పుడు జలమండలి తీసుకున్న నిర్ణయంతో 1600 మంది ఉద్యోగులకు ప్రయోజనం కలగనుంది.


తెలంగాణ ప్రభుత్వం
సూపరింటెండింగ్ ఇంజనీర్ (R&B), హెడ్ క్వార్టర్స్ సర్కిల్, ఖైరతాబాద్, హైదరాబాద్-500004
నిట్ నం.31/T7/TS/SEHOC/Qtr.No. MB 09/ కుందన్‌బాగ్, తేది: 11.10.2022
(1) పనుల పేరు, సుమారు అంచనా కాంట్రాక్టు విలువ వివరాలు: హైదరాబాద్ కుందన్‌బాగ్ వద్ద ప్రభుత్వ క్వార్టర్ నం. MB-09 లో నిశ్చితమైన సివిల్ మరియు పారిశుద్ధ్య పనులు, కలరింగ్‌తో సహా UPVC కిటికీల ఏర్పాటు మరియు మరుగుదొడ్ల లీకేజీలు అరికట్టడానికి పునరుద్ధరణ పనులు ECV : రూ.23,92,493/-. (2) టెండర్ జారీకి చివరి తేదీ, సమయం: 13.10.2022 మ.3.00గం. నుండి 20.10.2022 మ.3.00గం. వరకు. (3) టెండర్ స్వీకరణకు చివరి తేదీ, సమయం: 13.10.2022 మ.3.00గం. నుండి 20.10.2022 మ.3.30గం. వరకు. (4) టెండర్ తెరచు తేదీ, సమయం: 20.10.2022 సా.4.00గం. వద్ద. ఫోన్ నం. 040-23232762. Email:serb_hqr@yahoo.co.in. తదుపరి వివరాలు 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ https://tender.telangana.gov.in వద్ద 13.10.2022 నుండి మ.3.00గం. ఆపైన చూడవచ్చును.
సం/-. సూపరింటెండింగ్ ఇంజనీర్ (R&B), హెడ్ క్వార్టర్స్ సర్కిల్, హైదరాబాద్.
DIPR.No.1891-DP/CL/Advt/1/2022-23 తేది: 13.10.2022



రైల్ ల్యాండ్ డెవలప్‌మెంట్ అథారిటీ
(రైల్వే మంత్రిత్వ శాఖ క్రింద చట్టబద్ధ అథారిటీ, భారత ప్రభుత్వము)
యూనిట్ నెం.702-B, 7వ అంతస్తు, కొనెక్షన్ టవర్-II, DMRC భవనం,
అజ్మేరీ గేట్, న్యూఢిల్లీ-110002, ఫోన్: +91-11-23232854, ఫ్యాక్స్: +91-11-23232835
ఇ-టెండరు ద్వారా ప్రతిపాదనల కోసం విజ్ఞప్తి
(RFP ప్రకటన నెం.RLDA/RFP/CT-67/SRD-13 ఆఫ్ 2022, తేది: 07.10.2022)
ఛత్రపతి శివాజీ మహరాజ్ టెర్మినస్ (CSMT) స్టేషను పునరాభివృద్ధి మరియు ఇంజనీరింగ్ ప్రొక్యూర్‌మెంట్‌తో అనుబంధ మౌలిక వసతుల కల్పన మరియు EPC మాధ్యమం ద్వారా నిర్మాణ ప్రతిపాదనల (RFP) కోసం విజ్ఞప్తి

| స్టేషను | నిర్మాణానికి కాల పరిమితి | బిడ్ డాక్యుమెంట్ ఫీజు | బిడ్ సెక్యూరిటీ |
|---|---|---|---|
| ఛత్రపతి శివాజీ మహరాజ్ టెర్మినస్ (CSMT) స్టేషను | 30 నెలలు | రూ.1,18,000/- (I/c GST @ 18%) | రూ.10.00 కోట్లు |

1వ ప్రీ-బిడ్ సమావేశం: 10.11.2022న 11.30 గం.లు, ప్రదేశము: RLDA కార్యాలయము, న్యూఢిల్లీ
2వ ప్రీ-బిడ్ సమావేశం: 09.12.2022న 11.30 గం.లు, ప్రదేశము: RLDA కార్యాలయము, న్యూఢిల్లీ
ఆన్‌లైన్ ద్వారా ఇ-బిడ్ సమర్పణకు చివరి తేది: 25.01.2013న 15.00 గం.ల వరకు.
సాంకేతిక ఇ-బిడ్‌లు తెరుచుట: 31.01.2023న 15.30 గం.లు.
ప్రాజెక్టు యొక్క మరిన్ని వివరముల కోసం మా వెబ్‌సైట్ www.rlda.indianrailways.gov.in ను లేదా ఇ-ప్రొక్యూర్‌మెంట్ పోర్టల్ www.tenderwizard.in/RLDA ను హెడింగ్ 'e-tender' క్రింద చూడగలరు.
ఏదేని సందేహ నివృత్తుల కోసం దయచేసి సంప్రదించండి:

| | | | |
|---|---|---|---|
| డిప్యూటీ జనరల్ మేనేజరు/P/ RLDA/ ముంబాయి మొ: 82753 40119 | చీఫ్ ప్రాజెక్టు మేనేజరు/ RLDA/ ముంబాయి మొ: 90044 16484 | డిప్యూటీ జనరల్ మేనేజరు/టెండరు మొ: 90131 64466 csmtepc@rlda.railnet.gov.in | ఇ-బిడ్ సహాయం కోసం Mr. సూరజ్ సింగ్ మొ: 95996 53865 |

గమనిక: ఏవేని సవరణలు/చేర్పులు RLDA వెబ్‌సైట్‌పై మాత్రమే ప్రచురింపబడతాయి. AM/టెండరు, (మొ.) 87505 54811



నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
జోనల్ కార్యాలయం: 3-6-666, బార్వేల్ ఛాంబర్స్, వీధినెం.10, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029, తెలంగాణ రాష్ట్రం. ఫోన్ నెం.040-29701389. మొబైల్: 8885002445.
నిర్వహణ మరియు రవాణా కాంట్రాక్టర్ల నియామకం కోసం టెండరు ఆహ్వాన ప్రకటన (ఇ-టెండరు)
M/s నేషనల్ ఫర్టిలైజర్స్ కార్పొరేషన్, పేరొందిన CPSU, NFL కోసం దిగువ తెలుపబడిన రేక్ పాయింట్ల వద్ద రెగ్యులర్ ప్రాతిపదికన 2 సం॥ల కాలానికిగాను నిర్వహణ మరియు రవాణా కాంట్రాక్టర్ల నియామకం జరపాలని ఆశిస్తున్నది. ప్రతీ రేక్ పాయింట్ టెండరు వివరాలను వెబ్‌సైట్:www.nationalfertilizers.com and http://etenders.gov.in/eprocure/app వద్ద వీక్షించి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.

| రాష్ట్రం | రేక్‌పాయింట్ | చివరి తేదీ |
|---|---|---|
| తెలంగాణ | ఖమ్మం, వరంగల్ | 05.11.2022 |
| ఆంధ్రప్రదేశ్ | పడుగుపాడు, చీరాల | 05.11.2022 |
| ఆంధ్రప్రదేశ్ | ఒంగోలు, చిత్తూరు, విజయనగరం,శ్రీకాకుళంరోడ్ | 14.11.2022 |

ఇ-టెండరు మాత్రమే అంగీకరింపబడతాయి. ఒకవేళ, టెండరునకు సవరణ/చేర్పుగానీ ఉన్న పక్షంలో అట్టిది వెబ్‌సైట్లలో తెలుపబడతాయి.
జోనల్ మేనేజరు



ఈశాన్య రైల్వే
ప్రకటన నెం.PDW-01/2022
భారత రాష్ట్రపతి వారి తరఫున ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజరు, ఈశాన్య రైల్వే,ప్రధాన కార్యాలయము, గోరఖ్‌పూర్ వారు ఈశాన్య రైల్వే పరిధిలో విభాగములలో మరియు లైసెన్సు గల కేటరింగ్ యూనిట్లలో PDW (ప్యాక్ చేయబడిన త్రాగునీరు) వాడకము/ సర్వీసు/ అమ్మకము కోసం పేరొందిన బ్రాండు యొక్క తయారీదారుల నుండి షార్ట్ లిస్టింగ్ చేయుట కొరకు నిర్దేశిత నమూనా యందు దరఖాస్తులను ఆహ్వానించుచున్నారు. వివరములు ఈ దిగువన ఇవ్వబడినవి: **వ.నెం.1. ఐటమ్‌లు 'A' కేటగిరి:** ఈ కేటగిరీ యందు షార్ట్ లిస్టింగ్ చేయబడిన అన్ని బ్రాండ్లను NER యొక్క అన్ని స్టేషన్లలో అమ్మకానికి అనుమతించబడును. **వివరములు:** గత రెండు ఆర్థిక సంవత్సరాలు (2018-19 మరియు 2019-20)లలో నిర్దేశిత బ్రాండు యొక్క వార్షిక టర్నోవర్ రూ.20 కోట్లుగా ఉండవలెను. **'B' కేటగిరీ:** ఈ కేటగిరీ క్రింద షార్ట్ లిస్టింగ్ చేయబడిన బ్రాండ్‌లు NER యొక్క అన్ని కేటగిరీల స్టేషన్లలో (లక్నో, ఐష్‌బాగ్, గోరఖ్‌పూర్, గోండా, కాఠ్‌గోడమ్, హల్ద్వానీ, మధుర కంటోన్మెంట్, ఛాప్రా, సివాన్ మరియు బెనారస్) తప్పించి మిగతా వానిలో అమ్ముకొనుటకు అనుమతింపబడును. **వివరములు:** గత రెండు ఆర్థిక సంవత్సరాలు (2018-19మరియు 2019-20)లలో నిర్దేశిత బ్రాండు యొక్క వార్షిక టర్నోవర్ రూ.2 కోట్లుగా ఉండవలెను. **వ.నెం.2 ఐటమ్‌లు:** దరఖాస్తు ఫారముల జారీకి తేదీ వివరములు: 18.10.2022 నుండి 07.11.2022 (అన్ని పని దినాలలో 11.00 గం.ల నుండి 17.00గం.ల వరకు మరియు 07.11.2022న 11.00గం.ల నుండి 13.00గం.ల వరకు). **వ.నెం.3 ఐటమ్‌లు:** దరఖాస్తు ఫారము లభ్యంగా గల ప్రదేశము వివరములు: ఫారమును వెబ్‌సైట్ www.ner.indianrailways. gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.రూ.5,900/-. (రూ.5000/-+18% GST తో కూడిన విడి డిడిని) PFA/NER/ గోరఖ్‌పూర్ వారి పేరిట తీసి దరఖాస్తుతో జత చేయవలెను). లేదా కేటరింగ్ విభాగము, ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజరు వారి కార్యాల యము, ఈశాన్యరైల్వే, గోరఖ్‌పూర్ వారి నుండి (రూ.5,000/-+18% GST) చెల్లింపుతో NER పై గల ఏదేని రైల్వే స్టేషను నుండి పొంది అసలు నగదు రశీదును (MR) ఈ కార్యాలయంలో సమర్పించి పొందవచ్చును. **వ.నెం.4 ఐటమ్‌లు:** ఫారము ధర వివరములు: రూ.5000/-+18% GST= రూ.5900/- (రూపాయలు ఐదు వేల తొమ్మిది వందలు మాత్రమే). **వ.నెం.5 వివరములు:** దరఖాస్తు ఫారము సమర్పించుటకు చివరి తేదీ మరియు సమయము 07.11.2022న (11.00గం.ల నుండి 15.00గం.ల వరకు). **వ.నెం.6 ఐటమ్‌లు** సీల్డు కవరు యందు దరఖాస్తు ఫారమును దాఖలు చేయు ప్రదేశము (కేటాయించబడిన బాక్సు యందు వేయుట) ACM/ ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజరు వారి కార్యాలయంలో గల కేటరింగ్ గది, ఈశాన్య రైల్వే, గోరఖ్‌పూర్-273012. **వ.నెం.7 ఐటమ్‌లు:** టెండరు తెరచు తేదీ మరియు సమయము వివరములు: 07.11.2022న (15.30గం.లు). దరఖాస్తు ఫారములు మరియు అన్ని నియమ నిబంధనల వివరములు రైల్వే వెబ్‌సైటు www.ner.indianrailways.gov.in పై లభ్యంగా గలవు.
జనరల్ మేనేజరు (కమర్షియల్) గోరఖ్‌పూర్.
CPRO/C-180
ప్రయాణీకులకు సంబంధించి ఏదేని సౌకర్యాల గురించి మొబైల్ నెం. 09794845955పై SMS చేయండి
రైలు ప్రయాణంలో బీడీ/సిగరెట్ త్రాగరాదు



బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ
(ఇంధన మంత్రిత్వశాఖ క్రింద చట్టబద్ధమైన సంస్థ, భారత ప్రభుత్వము)
4వ అంతస్థు, సేవాభవన్, ఆర్.కె.పురం, న్యూఢిల్లీ-110066 (ఇండియా)
వెబ్‌సైటు : www.beeindia.gov.in, ఫోన్: 011-26766700
బహిరంగ ప్రకటన
ఎప్పుడైతే టెలివిజన్‌ను కొనుగోలు చేయాలని నిర్ణయించుకున్నపుడు, దాని స్టార్ రేటింగ్‌ను పరిశీలించగలరు. ఎక్కువ నక్షత్రాలు అంటే తక్కువ విద్యుత్ వినియోగం మరియు అధిక డబ్బు ఆదా
చెలామణిలో గల స్టార్ రేటింగ్ లేబుల్‌ను పరిశీలించే అధికారిక పద్ధతి
- బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ (BEE) వెబ్‌సైటును www.beestarlabel.com దర్శించండి
- 'సెర్చ్ అండ్ కంపేర్ అప్లయెన్సెస్ అండ్ ఎక్విప్‌మెంట్'కి వెళ్లండి మరియు అప్లయెన్సెస్/ఎక్విప్‌మెంట్‌ను ఎంపిక చేసుకొనండి
- ఇచట మీరు BEE ద్వారా నమోదు కాబడిన ఉపకరణాలు/పరికరాల బ్రాండ్‌లను ఎంపిక చేసుకొనవచ్చును
- నక్షత్రాల ప్రకారంగా మీరు విద్యుత్ వినియోగం మరియు అధీకృత లేబుల్‌ను తెలుసుకొనవచ్చును



CBC 34106/12/0004/2223
స్టార్ రేట్ గల టెలివిజన్‌తో మరిన్ని విద్యుత్ మరియు డబ్బు ఆదాలు




వార్త

దూరతీరాలు చేర్చేందుకు పుస్తకాన్ని మించిన నౌకలేదు.

-డికిన్సన్

# ధరల మంటలు!

సన్నాయినొక్కులే కానీ సంగీతం లేదన్నట్లుగా ఉంది ధరల విషయంలో పాలకులు వ్యవహరిస్తున్నతీరు. అదుపుఆజ్ఞ లేకుండా పెరిగిపోతున్న ధరలను నియంత్రిస్తాం, నల్లబజారులపై ఉక్కుపాదం మోపుతామని పాలకులు పదేపదే ప్రకటనలు, హెచ్చరికలు చేస్తున్నారే తప్ప ఆచరణలో మాత్రం ఏమీ చేయలేకపోతున్నారు. అధికారంలోకి ఎవరు వచ్చినా ఇదే పరిస్థితి. స్వరం మారుతున్నదే తప్ప పాటమాత్రం పాతదే అన్నట్లుగా ఉంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ధరల విషయంలో ఆవేదన, ఆందోళనలు వ్యక్తం చేసి, రోడ్లపైకి వచ్చి, ఉద్యమాలు చేపడుతున్న పెద్దలే అధికారంలోకి రాగానే మారిపోతున్నారు. ఇటీవల పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలతో సామాన్యులు విలవిల్లాడిపోతున్నారు. ముఖ్యంగా పండుగ సీజన్‌లో ప్రజల అవసరాలను ముందుగానే పసిగట్టి కృత్రిమ కొరత సృష్టించి ఇష్టానుసారంగా ధరలను పెంచుకుంటున్నారు. ఒక్కరోజు ఉన్న ధర మరుసటి రోజు ఉండడంలేదు. ఈ ధరలు కొండెక్కడానికి కారకులు ఎవరో? కారణాలు ఏమిటో? ఎవరికి చెప్పుకోవాలో ? చర్యలు ఎవరు తీసుకుంటారో దిక్కుతోచక సన్నజనంతోపాటు మధ్యతరగతి కుటుంబాలు కొట్టుమిట్టాడుతున్నాయి. మరొకపక్క గతంలో ఎన్నడూలేని విధంగా ద్రవ్యోల్బణం పరిస్థితి ఆందోళనకరంగాఉన్నట్టు ఆర్థికనిపుణులే వ్యక్తం చేస్తున్నారు. రీటైల్ ద్రవ్యోల్బణం వరుసగా తొమ్మిదో నెల రిజర్వ్‌బ్యాంకు ఆఫ్ ఇండియాకు కేంద్రం నిర్దేశిస్తున్న ఆరుశాతం వద్ద కట్టడి పరిధి దాటిపోయింది. ఆగస్టులో ఏడు శాతం ఉంటే, సెప్టెంబరులో 7.4శాతానికి పెరిగింది. గత యేడాది సెప్టెంబరులో రీటైల్ ద్రవ్యోల్బణం 4.35 శాతంమాత్రమే. ఆగస్టులో పారిశ్రామిక ఉత్పత్తి సూచీ వృద్ధిలేకపోగా దాదాపు 0.8 శాతానికి తగ్గిపోయింది. పారిశ్రామిక ఉత్పత్తి గత ఒకటిన్నర సంవత్సరాల్లో ఎన్నడూలేనంతగా తీవ్ర పతనానికి క్షీణించింది. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం, చైనాలో కరవు పరిస్థితులు దీనికితోడు అనాలోచిత నిర్ణయాలు ఈ పరిస్థితికి కారణమనే ఆరోపణలను తోసిపుచ్చలేం. పెట్రోల్, డీజిల్ లాంటి ఇంధనాల ధరలు అకాశాన్ని అంటడంతోనే వాటి ప్రభావం అన్నిరంగాలతోపాటు వ్యవసాయరంగంపై తీవ్రంగా పడింది. దీంతో వ్యవసాయరంగంలో పెట్టుబడులు పెరిగిపోతున్నాయి. పండించిన పంటలకు ధరలు తగ్గిపోతున్నాయి. గిట్టుబాటు ధరరాక అన్నదాతలే అల్లాడిపోతున్నారు. రైతుల వద్ద పంటలు ఉన్నప్పుడు వాటి ధరలు విపరీతంగా తగ్గి, వారి వద్ద నుంచిప్రైవేట్ వ్యక్తుల గోదాముల్లోకి చేరుకోగానే అందుకోలేనంతగా పెరిగిపోతున్నాయి. ఇదేదో ఇప్పటికిప్పుడు కొత్తగా వచ్చిందని చెప్పడం లేదు. ఏనాటి నుంచో జరుగుతున్నది. రానురాను పెరిగిపోతున్నది. ఈ విషయాలన్నీ పాలకులకు తెలియందికాదు. కొందరు దళారులు, కమిషన్‌ల రూపంలో కోట్లాది రూపాయలు భోంచేస్తున్నారు. చట్టప్రకారం లైసెన్సులు పొందినా నిబంధనలను అతిక్రమించి అటు రైతులను, ఇటు వినియోగదారులను దోపిడీ చేస్తున్నారు. ఇలా దళారుల దోపిడీకి గురికాకుండా నివారించి రైతులకు గిట్టుబాటు ధర ఇప్పించి ఇటు వినియోగదారులకు సరైన ధరలకు నిత్యావసర వస్తువులను అందించడంలో కీలక పాత్ర వహించాల్సిన మార్కెట్ కమిటీలు, ఇటు రైతులు, వినియోగదారులకు భక్షక కంపెనీలుగా రూపాంతరం చెందాయి. అందుకు ప్రధాన కారణం ప్రజాస్వామ్యం, ప్రజా స్వామ్యం అంటూ వేదికలెక్కి అరిచే పెద్దలే మార్కెట్ కమిటీల విషయంలో ఇదే ప్రజాస్వామ్యాన్ని భూస్థాపితం చేస్తున్నారు. నామినేషన్ పద్ధతి ఎవరు, ఎప్పుడు ప్రవేశపెట్టారో కానీ ఈ మార్కెట్ కమిటీలు రైతుల పాలిట శాపాలుగా పరిణమించాయి. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నిక కావాల్సిన రైతు ప్రతినిధులకు బదులు అధికారంలో ఉన్న పార్టీనేతల బంధుమిత్రులనో, లేక తమ తోకాలుగానో, బాకాలుగానో ఉన్న రాజకీయ కార్యకర్తలనో ఈ కమిటీల్లో నియమించుకున్నారు. మార్కెట్ కమిటీలు రాజకీయ పునరావాస కేంద్రాలుగా రూపాంతరం చెందాయి. ఇందులో ప్రజలచే తిరస్కరించబడిన వారు, ఎన్నికల్లో పోటీ చేసే సత్తా లేనివారు, ప్రజాసేవ అంటే ఏమిటో తెలియనివారిని ఈ కమిటీల్లో చొప్పిస్తున్నారు. పాలకుల దయాదాక్షిణ్యాల మీద ఎంపికైన పాలక మండళ్ల ఉనికి నామమాత్రమేకాదు దళారుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాయి. దీంతో రైతుల నుంచి వచ్చే సరుకుల ధరలను నియంత్రిస్తున్నారు. అవసరమైతే ఇతర ప్రాంతాల నుంచి సరుకులను తెప్పించి రైతుల ఉత్పత్తులను దెబ్బతీస్తున్నారు. ఈ భాగోతం అంతా బహిరంగంగా జరుగుతున్నా కోట్లాది మంది రైతులు, ప్రజలు అల్లాడుతున్నా పాలకులు ప్రకటనలు, హెచ్చరికలు, సమీక్షలు, సమావేశాలతో కాలం గడుపుతున్నారే తప్ప ఏమీ చేయలేకపోతున్నారు. ప్రైవేట్ సంస్థలు పెంచితే ఏదో అనుకోవచ్చు. అయినా వారి మీద చర్యలు తీసుకుంటామని పాలకులు హెచ్చరిస్తూనే ఉంటారు. కానీ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వఆధీనంలో నడుస్తున్న రైల్వేలు, మరి కొన్నిసంస్థలు ఛార్జీలు భారంగా పండగ సీజన్‌లో మరింత పెంచి సొమ్ముచేసుకోవడం ఎంతవరకు సమంజసం? రైల్వే శాఖ పండుగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని ప్లాట్‌ఫారం టిక్కెట్టుధర ఏస్థాయిలో పెంచారో వేరే చెప్పక్కర్లేదు. ఇది ప్రజల అవసరాలతో వ్యాపారం చేయడం కాదా? మేము చేస్తే తప్పేంటని దళారుల ప్రశ్నలకు జవాబులు లేవేమోననే చెప్పొచ్చు. అదుపులేకుండా పెరిగిపోతున్న ఈధరలు జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. బడుగు, పేద వర్గాలే కాదు మధ్యతరగతి ప్రజలు అల్లాడిపోతున్నారు. రెక్కాడితేకానీ డొక్కాడని ప్రజలు, నెలసరి జీతగాళ్లు, పరిమిత ఆదాయవర్గాల పరిస్థితి అయోమయంగా తయారైంది. ఇతర మార్గాల్లో ఆదాయం ఉంటే తప్ప సంసారం నడపలేని దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి.

తను చేసే ప్రతి పనికి పదిమంది నుంచి ప్రశంసలు అందుకోవాలని ఆరాటపడటమే మనిషి యొక్క గొప్ప బలహీనత.



విలియం జేమ్స్

పరిస్థితులు మానవుడి ఆధీనంలో ఉండవు. అయితే అతడి ప్రవర్తన మాత్రం అతడి ఆధీనంలోనే ఉంటుంది.



బెంజిమిన్ డిజ్రాయిలీ

## ప్రజావాక్కు



### అధికారులేం చేయగలరు?

గడపగడపకు కార్యక్రమంలో ఆయాగ్రామాల్లో ప్రజలు సమస్యలపై నిలదీస్తుంటే నేతలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిధులు కేటాయించకుండా, బిల్లులు చెల్లించకుండా అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తే సమస్య పరిష్కారం అవుతుందా? మంత్రులు రాష్ట్ర సచివాలయానికి రావడం మానేశారు. ఇక పాలన అంతా బటన్ నొక్కుడుతోనే సరిపోతుంది. మూడు సంవత్సరాలపాటు గ్రామాలవైపు తొంగిచూడకుండా, ఇప్పుడు అధికారులపై వీరంగం వేస్తే వారు మాత్రమే ఏమి చేయగలరు? నేతలు వివిధ శాఖలు చెల్లించవలసిన బకాయిలకు చెల్లింపు జరిగేలా చూస్తే అధికారులు పనులు చేయించగలరు. ప్రభుత్వం ప్రాధాన్యతలను విస్మరించడంతో ఉద్యోగులకు పనిలేకుండాపోయింది.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### బస్టాండ్లలో సమస్యల తిష్ట

నిత్యం లక్షలాది మంది ప్రయాణికులను చేరవేస్తూ కోటాది రూపాయలను ఆర్జిస్తున్న ఆర్టీసీ ప్రయాణికులు వేచి ఉండేబస్టాండ్లలో కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమవుతుందనే విమర్శలువినిపిస్తున్నాయి. తాగునీరు, మొదలు వినోదంవరకు అన్నీసమస్యలే. దాహం తీర్చుకునేందుకు శుద్ధజలం అందుబాటులో ఉండడం లేదు. ఉక్కపోతకు ఉపశమనం పొందేందుకు ఏర్పాటు చేసిన ఫ్యాన్లు, వినోదం కోసంఏర్పాటుచేసిన టీవీలు, భద్రత కోసం ఏర్పాటు చేసిన సీసీకెమెరాలు అలంకారప్రాయంగానే దర్శనమిస్తున్నాయి. రాత్రిసమయాలలో విద్యుత్ దీపాల నిర్వహణ సరిగా ఉండట్లేదు. పారిశుధ్యం, టాయిలెట్స్ నిర్వహణ అంతంత మాత్రమే. దోమల బెడద ఎక్కువగా ఉంటుంది. బస్టాండ్ ఆవరణలోని దుకాణాలలో వస్తువులు కొనాలంటే అధిక ధరలు చెల్లించాల్సి వస్తుంది. ఆర్టీసీ ఉన్నతాధికారులు సమస్యల పరిష్కారానికి కృషిచేయాలి.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

కొందరు ఎక్కడపడితే అక్కడ చెత్తను వేస్తూ పరిసరాలను పాడు చేస్తున్నారు. ఇలా చెత్తను ఎక్కడబడితే అక్కడ వేయడం వల్ల అక్కడ దోమలు, ఈగలు చేరి వాటివల్ల ప్రజలు అనారోగ్యపాలవుతున్నారు. పర్యావరణం కలుషితం అవుతుంది. కాబట్టి ప్రతి ఒక్కరు ఇంటి ముందుకు వచ్చే చెత్త బండిలోనే చెత్తను వేయాలి. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### దిశ చట్టం కాలేదు?

పట్టపగలు నడిరోడ్డుపై యువతిని దారుణంగా హత్య చేస్తే ముఖ్యమంత్రి పోలీసులను దిశచట్టం కింద చర్యలు తీసుకోమని ఆదేశించారు. 2019లో అనేక లోపాలతో దిశ బిల్లు ఆమోదం కోసం కేంద్రానికి పంపితే వారు లోపాలు సవరించి పంపమని తిప్పి పంపారు. ఆ పైన బిల్లు చట్టంగా రూపొందడానికి రాష్ట్ర ప్రభుత్వం చొరవచూపలేదు. ఆబిల్లు ఇంతవరకు చట్టంగా రూపొంద లేదు. ఇలా మహిళలపై అఘాయిత్యాలు రోజురోజుకు పెరిగిపోతున్నా నిందితులకు శిక్షపడిన దాఖలాలు లేవు. ఇంకా చెప్పాలంటే కేసులను నీరుగార్చడానికి పోలీసులపై రాజకీయ ఒత్తిళ్లు పెరిగిపోతున్నాయి. రాష్ట్రంలో మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయింది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### న్యాయం నాలుగు కాలాలు బతకాలి

న్యాయాన్యాయాలను తూచిచెప్పే న్యాయస్థానంలో చట్టం అందరికీ చుట్టంకావాలి. ఐటీయాక్టులోని సెక్షన్ 66ఏను 2015లోనే సుప్రీంకోర్టు కొట్టివేసి ఏడేళ్లు అవుతున్నా దేశంలోని చాలా ప్రాంతాల్లో పోలీసులు ఇదే సెక్షన్ ఆధారంగా కేసులు నమోదు చేస్తున్నారని యూనియన్ ఫర్ సివిల్ లిబర్టీస్ దాఖలు చేసిన పిటిషన్ విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు సిజెఐ జస్టిస్ యూయూలలిత్, జస్టిస్ ఎస్ రవీంద్ర భట్, జస్టిస్ అజయ్ రస్తోగీల నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపడుతూ ఇటీవల చట్టంలో రద్దుచేసినసెక్షన్ల ఆధారంగా కేసులుఎలానమోదు చేస్తారని, నిలదీయడమే కాక రద్దు చేసిన సెక్షన్ల ఆధారంగా కేసులు పెడుతున్న వైనంపై అన్ని రాష్ట్రాలకు సమాచారం చేరవేయాలని, రద్దు చేసిన సెక్షన్‌పై ఇకపై ఎలాంటి కేసులు నమోదు కాకుండా ఉత్తర్వులు జారీ చేయాలని కూడా కేంద్రానికి సుప్రీంకోర్టు సూచించడంశుభపరిణామం. దీనివలన న్యాయవ్యవస్థపై సామాన్యునికి సైతం విశ్వాసం పెరుగుతుంది.

-డా.దన్నాన అప్పలనాయుడు, విజయనగరం

### అధికారం ఒక్కరిదేనా!

పాలన బాగోలేకపోయినా పాలకులుతమను ఎన్నితిప్పలు పెడుతున్నా తెలుగురాష్ట్రాల ప్రజలు వీరికే జేజేలు పలుకుతున్నారు. ఏ ఎన్నికలు జరుగుతున్నా వీరినే గెలిపిస్తున్నారు. అది కూడా ఏకపక్షంగా. గుజరాత్, హిమాచల్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలోను ఇలానే జరుగుతోంది. ఆయా రాష్ట్రాలలోని బిజెపి ప్రభుత్వాలు ఎన్ని తప్పులు చేస్తున్నా ప్రజలు క్షమిస్తున్నారు. పాలకులుగా మళ్లీ వారినే ఎన్నుకుంటున్నారు. ప్రజలు ఆలోచన విధానంలో మార్పురావాలి. పాలించే అవకాశం అందరికి ఇవ్వాలి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఆహార భద్రతలో నిల్వలను అరికట్టాలి

**సార్వజనీన ఆహార భద్రతకు కేంద్ర రాష్ట్రాలు కృషి చేయాలి. పిడిఎస్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేయకుండా బయోమెట్రిక్ క్రాప్స్ టెక్నాలజీని మరింత సమర్థవంతంగా వినియోగించాలి. అక్రమ బియ్యం, సరఫరాదారులపై పిడి కేసులు పెట్టాలి. రేషన్ డీలర్ల కమిషన్ పెంచాలి. ఆహార సబ్సిడీకి బదులు డిబిటిఎల్ ప్రత్యక్ష నగదు బదలీ ప్రయత్నం మరింత ఆకలి మరణాలకు కారణం కావచ్చు. ఎందుకంటే చట్టం అమలైన నాడు ప్రపంచ ఆకలి సూచిలో 55వ స్థానంలో ఉన్న భారత్ 2021లో 116 దేశాలలో 101వస్థానంలో ఉంది.**



తండ ప్రభాకర్

మానవుని ప్రాథమిక కనీస అవసరాలలో ముఖ్యమైనది ఆహారం. ఆకలి దప్పులతో అలమటించేవానికి అభివృద్ధి లెక్కలు చెవికెక్కవు. ఏ దేశ అభివృద్ధి అయినా ఆ దేశ మానవాభివృద్ధిపై ఆధారపడి ఉంటుంది. నాణ్యమైన మానవ వనరులతోనే ఎక్కువ మానవాభివృద్ధి జరిగి తద్వారా దేశాభివృద్ధి సాధ్యమవుతుంది. నాణ్యమైన ఆహారం, నీరు ఆరోగ్య సమాజ నిర్మాణంలో కీలక పాత్ర వహిస్తాయి. స్వాతంత్య్ర అమృతోత్సవాల వేళ నేడు దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు మూడుపూటల భోజనం చేసేలా చేయడం పెనుసవాలే. 2013 జాతీయ ఆహార భద్రతా చట్టం ఈ సవాలును సుసాధ్యం చేస్తూ దేశంలో ఎక్కడా ఆకలికేకలు వినిపించకుండా చేస్తూ రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కును ప్రతి భారతీయుడు పొందేలా చేస్తుంది. స్వాభావికంగా వ్యవసాయ ప్రధాన దేశమైన భారత్ వలసపాలన వల్ల 1943లో తీవ్ర ఆహార కొరతను ఎదుర్కొంది. ప్రపంచ యుద్ధాల ప్రభావం, బ్రిటిషు వారు వ్యవసాయ, నీటిపారుదల రంగాల పట్ల వహించిన నిర్లక్ష్యం, కరవులు, కృత్రిమ కొరత, నల్లబజారు వ్యాపారం తదితర కారణాలతో 40 లక్షల మంది బెంగాల్, ఇతర ఉత్తరఈశాన్య రాష్ట్రాలలో అసువులు బాసారు. స్వరాజ్యం సిద్ధించాక బహుళార్థ సాధక పథకాల నిర్మాణం జరిగి ఆహారోత్పత్తి పెరిగినప్పటికీ కరవు కాటకాలు, ఆహార సరఫరా గొలుసు వైఫల్యాలు, దిగుమతులపై ఆధారపడే పరిస్థితులు ప్రజల ఆకలి కేకలకు కారణమయ్యాయి. 2010 నాటికి దేశంలోని ఎఫ్‌సిఐ గోడౌన్లలో పుష్కలమైన ధాన్యాలున్నా అనేక రాష్ట్రాలలో ఆహారం కొరత వల్ల మరణాలు, ముక్కిపోయిన ధాన్యాన్ని సముద్రం పాలు చేసిన ఉదంతాలు సుప్రీం దృష్టినాకర్షించాయి. ఆహార ధాన్యాల ఉత్పత్తి, సరఫరాను మెరుగుపరిచి ఆహార భద్రత ప్రతి ఒక్కరికి పార్లమెంటు ఆమోదించిన జాతీయ ఆహార భద్రత చట్టం అమలులోకి వచ్చింది. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో మొదటిది ఆకలి నివారణ కావడం. ఐ.రా.స యునిసెఫ్, డబ్ల్యుహెచ్ఓ, ఎఫ్ఎఓల సూచనలు, సుప్రీంకోర్టు ఆదేశాలు దేశవ్యాప్తంగా ప్రజల నుండి వచ్చిన సూచనలతో ఈ చట్టాన్ని నాటి యుపిఎ ప్రభుత్వం పటిష్టంగా రూపొందించింది. రాజ్యాంగంలోని 21వ నిబంధన 39వ నిబంధనల ప్రకారం ఆహారం ప్రధానాంశంగా 13చాప్టర్లు, 45 సెక్షన్లు, 4 షెడ్యూల్డులో చట్ట రూపకల్పన జరిగింది. 1వ షెడ్యూల్‌లో లబ్ధిదారుల నిర్వచనం, 2వ షెడ్యూల్‌లో వారికందించవలసిన ఆహారం, కెలరీలు, 3వ షెడ్యూల్‌లో చట్టం అమలులో పాల్గొనే విభాగాలు, 4వ షెడ్యూల్‌లో విధివిధానాలు ఉన్నాయి. దేశంలో ఎక్కడా ఆకలి మరణాలు ఉండకూడదనే ఉదాత్త ఆశయంతో ప్రవేశపెట్టిన ఈ చట్టం గ్రామీణ భారతంలో 75శాతం మందికి, పట్టణ ప్రాంతాల్లో 50 శాతం మందికి ఆహార ధాన్యాలనందిస్తున్నది. మన తెలంగాణలో 61 శాతం మందికి అనగా రెండు కోట్ల ఎనభై లక్షల మందికి ఆహార భద్రతను సమకూరుస్తున్నది. కేంద్రం, రాష్ట్రాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ చట్టం అమలుపథకాలలో పిడిఎస్ ప్రధానమైనది. జాతీయ ప్రజాపంపిణీ వ్యవస్థగా చెప్పే ఈ కార్యక్రమంకింద కేంద్రం ఆహార భద్రతకార్డులు, అంత్యోదయ కార్డులు, రాష్ట్రకార్డుల ద్వారా బియ్యం, ఇతర నిత్యావసరాలను సరఫరా చేస్తున్నాయి. కేంద్రం ఐదు కేజీలు మూడు రూపాయల చొప్పున ఇస్తుండగా రాష్ట్రం అదనంగా ఒక కేజీ కలిపి ఆరుకేజీలు రూపాయికి కిలోలాగా ప్రజలకు అందేలా చేస్తుంది. ఇందులో కేంద్రం 32 రూపాయలకు కిలోకి సేకరించి 29కిరాష్ట్రాలకు ఇవ్వగా, మిగిలిన మూడు రూపాయలలో ఒకరూపాయి లబ్ధిదారుడు ఇస్తుండగా రెండు రూపాయలు రాష్ట్రం భరిస్తున్నది. కేంద్రం సేకరణ ఎఫ్‌సిఐ ద్వారా, రాష్ట్రం సరఫరా బాధ్యతలను పంచుకున్నాయి. ప్రతి సంవత్సరం కేంద్రం 1,30,000 కోట్ల రూపాయలు సబ్సిడీలో ఈ ఆహార ధాన్యాలను పిడిఎస్ ద్వారా సమకూరుస్తుండగా, రాష్ట్రాలలో విస్తరించిన రేషన్ దుకాణాల ద్వారా బయోమెట్రిక్



క్రాప్స్ సాంకేతికత ద్వారా అవినీతిరహితంగా అందించేలా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నది. దేశంలోని 25 కోట్లమంది పాఠశాల పిల్లలకు, తెలంగాణలోని 26 లక్షల మంది బాలలకు ఎమ్‌డిఎమ్ మధ్యాహ్నభోజనం అందించడం, ఐసిడిఎస్ అంగన్‌వాడీ కేంద్రాలద్వారా 0-3సంవత్సరాల పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు, పాలిచ్చే తల్లులకు పౌష్టికాహారం అందించే బృహత్ కార్యక్రమం ఈ ఆహారభద్రత చట్టం -2013ద్వారా దేశంలో అమలువుతుంది. పేదరికం, పౌష్టికాహారం లేకపోవడం, గిడసబారిపోవటం, వృధా, చదువులో ధారణలేకపోవడం, గైర్హాజరు, రక్తహీనత, తదితర సమస్యల నివారణ లక్ష్యంలో ఈఎమ్‌డిఎమ్ కార్యక్రమం అమలవుతుంది. స్త్రీ సాధికారతను పెంచేలా గ్రామీణ దళితమహిళలు, ఒంటరి వితంతు మహిళలకు ఉపాధి కల్పించేలా వారితోనే వండించి, వేడి, నాణ్యమైన వైవిధ్యమైన మెనూను అందించడం జరుగుతుంది. కులవివక్ష నిర్మూలన లక్ష్యం కూడా ఇందులో ఉంది. గ్రామీణ పట్టణ ప్రాంతాలలో పేద, మధ్యతరగతి స్త్రీలలో సహజ ప్రసవాలను ప్రోత్సహించడం, హిస్టరెక్టమాలను తగ్గించడం, ఆసుపత్రి ఖర్చులనుండి ప్రజలను కాపాడటం, సురక్షిత ప్రసవాలు తదితర లక్ష్యంతోఇస్తున్న కెసిఆర్ కిట్‌లు ప్రభుత్వ ఆస్పత్రుల పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పొందుకొల్పాయి. 2013 ఆహార భద్రతచట్టం పేదలకు ఆహార భద్రతతోపాటు దేశ ప్రజలందరికి ఆకలి సమస్య లేకుండా చేస్తున్నది. ఈచట్టం అమలుకు విస్తృత వ్యవస్థ ఏర్పాటు జరిగింది. చట్టంలోని సెక్షన్-4,5 లబ్ధిదారుల హక్కులు బాధ్యతలను వివరిస్తున్నాయి. లబ్ధిదారులు ఎన్ఎఫ్ఎస్ఎ కార్డు, అంత్యోదయకార్డుల కోసం ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవచ్చు. రాకపోతే డిజిఆర్ఓ, ఎమ్ఆర్ఓ రాష్ట్ర ఆహార భద్రత కమిషన్‌ను నేరుగా సంప్రదించవచ్చు. పిడిఎస్ ద్వారాగాని, ఎమ్‌డిఎమ్, ఐసిడిఎస్, కెసిఆర్‌కిట్ తదితర పథకాల ద్వారా తాను తగిన లబ్ధిపొందలేదని భావించినప్పుడు, తగిన కెలరీల పౌష్టికాహారం తనకు అందడం లేదని భావించినప్పుడు లబ్ధిదారులు న్యాయస్థానాలను సంప్రదించవచ్చు. సెక్షన్-8 ప్రకారం లబ్ధిదారులు తమకు జరిగిన నష్టానికి తగిన అలవెన్స్ పొందవచ్చు. సెక్షన్ 14 ప్రకారం చట్టం అమలులో ఎదురయ్యే సమస్యలను నివారించడానికి ఒక అంతర్గత సమస్య నివారణ వ్యవస్థ ఉంటుంది. సెక్షన్-29 ప్రకారం గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు విజిలెన్స్ కమిటీలను నియమించడం జరిగింది. సెక్షన్-15 ప్రకారం డిజిఆర్ఓ జిల్లాస్థాయి పిడిఎస్ తదితర సమస్యలను పరిష్కరించాలి. మండలస్థాయిలో ఎమ్ఆర్ఓ, ఎమ్‌డిఒలు నోడల్ అధికారులుగా చట్టం అమలునుపర్యవేక్షించాలి. విద్యాశాఖలో ఎమ్‌డిఎమ్‌ను ప్రధానోపాధ్యాయులు, టీచర్లు, ఎమ్ఇఒ, డిఇఒలు పర్యవేక్షించాలి. చట్టం ఆశయం మంచిదే అయినా అమలులో పిడిఎస్‌ను సంస్కరించాల్సి ఉంది. ఒకదేశం- ఒకే కార్డు వలస కూలీలకు, ఉపాధికోసం పట్టణాలకు వెళ్లేవారికి ఉపయోగపడుతున్నా, తెలంగాణలో ఒక కోటి 91లక్షలమందికే కేంద్రం సబ్సిడీ ఇస్తుండగా 86 లక్షల మందికి రాష్ట్రమే ఇవ్వాల్సి వస్తున్నది. ఇది ఫెడరల్ స్ఫూర్తికి దెబ్బగా చెప్పాలి. సార్వజనీన ఆహార భద్రతకు కేంద్ర రాష్ట్రాలు కృషి చేయాలి. పిడిఎస్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేయకుండా బయోమెట్రిక్ క్రాప్స్ టెక్నాలజీని మరింత సమర్థవంతంగా వినియోగించాలి. అక్రమ బియ్యం, సరఫరాదారులపై పిడి కేసులు పెట్టాలి. రేషన్ డీలర్ల కమిషన్ పెంచాలి. ఆహార సబ్సిడీకి బదులు డిబిటిఎల్ ప్రత్యక్ష నగదు బదలీ ప్రయత్నం మరింత ఆకలి మరణాలకు కారణం కావచ్చు. ఎందుకంటే చట్టం అమలైన నాడు ప్రపంచ ఆకలి సూచిలో 55వ స్థానంలో ఉన్న భారత్ 2021లో 116 దేశాలలో 101వస్థానంలో ఉంది. నేడు దేశంలో 22 శాతం మందిరోజుకు 160 రూపాయల కంటే తక్కువ ఆర్జిస్తున్నారు. 2022 ఆగస్టులో 7.7 శాతం గ్రామీణ నిరుద్యోగం, 9.4 శాతం పట్టణ నిరుద్యోగం నమోదైంది. ఆహార భద్రతపై మరిన్ని పరిశోధనలను ప్రోత్సహించాలి. ఎమ్‌డిఎమ్‌లో నాణ్యతను పెంచాలి. ఉదయం అల్పాహారం అందించాలి. గ్రామాలలో 2400 కెలరీలు, పట్టణాలలో 2100 కెలరీలు ఇచ్చే కనీసఆహారధాన్యాలు అందేలా, ప్రజలు ఆహారంగా తీసుకునేలా పర్యవేక్షించాలి. ప్రజలు ఆహారాన్ని కొనుగోలు చేసేలా, సమతుల ఆహార బాస్కెట్ కలిగి ఉండేలా ఆహార ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయాలి. బ్లాక్ మార్కెటింగ్‌ను నిరోధించాలి. పిడిఎస్ ద్వారా ఇచ్చే సరుకుల సంఖ్యను పెంచాలి. ప్రతినియోజకవర్గంలో ఒక సామూహిక వంటశాలలు, వృద్ధులకు ఆహార కేంద్రాలను నెలకొల్పాలి. పిడిఎస్ సరఫరా, నిల్వలో వృధాను అరికట్టాలి. అనర్హులకు బిపిఎల్, ఎన్ఎఫ్ఎస్ఎ కార్డులు అందకుండా కఠిన నిబంధనలు చేర్చాలి. ●

# రష్యా ప్రతీకార చర్య అమానుషం!

కనుమ ఎల్లారెడ్డి

అందరూ ఊహించినట్లుగా రష్యా, ఉక్రెయిన్‌పై ప్రతీకార చర్యకు దిగింది. దీనితో యుద్ధం ఇంకా పెచ్చరిల్లే ప్రమాదం ఉంది. ఉక్రెయిన్‌లోని జపార్జియాలో రష్యా విధ్వంసం సృష్టించింది. ఆ దాడికి అక్కడి పౌరులు బెంబేలెత్తారు. దీనికి కారణం రష్యాలో కీలకమైన రైలు వంతెనపై ఉక్రెయిన్ దాడి చేసిందనే రష్యా అనుమానం. దానితోరష్యా క్షిపణులతో దాడి చేసింది. ఈ దాడిలో ఉక్రెయిన్‌లోని జపార్జియాలో అనేకమంది నిరాశ్రయులయ్యారు. ఇందులో పసిపిల్లలు ఉండటం బాధాకరం. అర్థరాత్రి వేళ రష్యాదాడి చేయడం తీవ్ర అమానుష చర్యగా ఉక్రెయిన్ పేర్కొంది. రష్యా తన పాపాన్ని ఇంకా విడనాడినట్లు కనిపించడం లేదు అని ఉక్రెయిన్‌పేర్కొంది. ఉక్రెయిన్ నాశనానికే రష్యా కట్టుబడి ఉన్నట్లు ఉంది. ఇలా పరస్పర దాడులతో ఇరువురికి ఏమి లాభం వస్తుందో అర్థం కాని ప్రశ్న. దాడులు, ప్రతిదాడులు చేసుకుంటూపోతే పౌరభద్రత ఎక్కడ ఉంటుంది? ఇప్పటికే రష్యాదాడిలో ఉక్రెయిన్ దెబ్బతిన్నా వెనక్కి తగ్గకపోవటం గమనార్హం. ఉక్రెయిన్, కూడా రష్యాను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నా రైలు వంతెన కూలడం రష్యాకు ఆగ్రహం కలిగించింది. ఇక్కడ రష్యా సంయమనం పాటించి ఉంటే బాగుండేది. ఊహించినట్లుగా ప్రతీకార చర్యకు దిగి తన బలం ఏమిటో నిరూపించుకున్నట్లయింది. రష్యా ఆరు క్షిపణులతో దాడి చేసింది. అపార పౌరనష్టం సంభవించింది. దీనికి ప్రతీగా ఉక్రెయిన్ ఏమైనా ప్రతీకారచర్యలకు దిగవచ్చు. ఇప్పటి వరకు దాడి, ప్రతిదాడులలో ఎవరు పెద్దగా లాభపడింది లేదు. ఆయా దేశాలలోని పౌరులు రష్యా, ఉక్రె యిన్ దేశాధినేతలను ఈసడించుకుంటున్నారు. సువిశాల విశ్వంలో ఎవరూ తమ



సమస్యని పరిష్కరించలేరా! దాడులు ఇలాగే కొనసాగవలసిందేనా! అని పౌరులు ఆవేదనతో ఉన్నారు. ఇక కొత్త సంవత్సరం రావడానికి రెండు నెలలకుపైగా సమయం ఉంది. ఈ లోగా యుద్ధం సమాప్తి అవుతే మేలు. నూతన సంవత్సరంలో రెండు దేశాలు కలిసిపోతాయని, కలసిపోవాలని అందుకు రెండు దేశాలు చొరవ చూపాలని ప్రజల అభిప్రాయంగా ఉంది. యుద్ధం ఆపడానికి ఏదేశం ముందుకు వస్తుందో కానీ, రెండు దేశాలు దాడులు చేయకుండా ఉంటే బాగుంటుంది. కొద్ది రోజులపాటు అటు రష్యా, ఇటు ఉక్రెయిన్ దాడులకు చరమగీతం పాడితే యుద్ధం ఆగిపోవచ్చు. ఎక్కడ దాడులు జరిగిన యుద్ధం సమాప్తి కాదు. శాంతి, శాంతి అని చెప్పుకునే ఐక్యరాజ్యసమితి కూడా ఈయుద్ధానికి ఓ పరిష్కారం కనుగొనలేకపోవడం దురదృష్టకరం. ఇక ఐక్యరాజ్య సమితి ఏమి చేస్తున్నట్లు? ఐక్యరాజ్యసమితికి ఇప్పుడు కావాల్సినంత పనిఉంది. ఉట్టిగా వివిధ సమావేశాలలో ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి గుటెర్రస్ పాల్గొని సుస్థిర అభివృద్ధి, శాంతి అని మాటలు వల్లెవేస్తే చాలదు. అందుకు చర్యలు చేపట్టాలి. లేకపోతే ఐక్యరాజ్యసమితికి గుర్తింపు, విలువ ఉండదు. ఈ దిశలో ఐక్యరాజ్యసమితి బలమైన ప్రణాళిక రూపొందించుకోవాల్సి ఉంది. మరోసారి ఐక్యరాజ్యసమితి కృషి చేయాలి. ఇక ఇరు దేశాలు పరస్పర దాడులు, ప్రతిదాడులు చేయకుండా మౌనంగా ఉంటే యుద్ధం సమాప్తిగానే భావించవచ్చు. ఇక అప్పుడు రెండు దేశాలు తమ దేశ పునర్నిర్మాణానికి తగిన ప్రణాళికలు ఏర్పాటు చేసుకోవాలి. రష్యా ప్రతీకారదాడులు ఆపు తుందని, ఆదిశలో ఉక్రెయిన్ కూడా దాడులు చేయదని రెండూ కూడా సమన్వయంతో ఉంటాయని, ఉండాలని ఆశిద్దాం. ●

# ప్రాణాలు తీస్తున్న నాసిరకం ఔషధాలు!



మేకిరి దామోదర్

మనుషులకు జబ్బు చేస్తే వైద్యుని దగ్గరికి వెళ్లి ఔషధాలు వాడి ప్రాణం కాపాడుకోవడం పరిపాటిగా జరుగుతుంది. ఆధునిక వైద్యశాస్త్రం ఎంతో అభివృద్ధి చెందింది. మనుషుల ఆయుప్రమాణం పెంచుకున్నాం. కానీ ఈ మధ్య కొండనాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడిందన్న చందంగా ఆధునిక వైద్యశాస్త్రం అభివృద్ధి చూస్తుంటే? వ్యాధులను నివారించే మందులే వికటించి ప్రాణాలు తీస్తున్న సంఘటనలు పెరిగిపోతున్నాయి. దీనికి కారణం ఔషధాలు తయారు చేసే ఫార్మా కంపెనీలా, నియంత్రణ చేసే నియంత్రణ అధికారులా, ఆరోగ్యాన్ని పరిరక్షించే వైద్యులా, వీటన్నింటిని నియంత్రణ చేసే ప్రభుత్వాలా! ఏదిఏమైనా ప్రజల ప్రాణానికి బాధ్యత ఎవరువహిస్తారు? పై అధికారులందరూ వారివారి విధులను చిత్తశుద్ధితో ఎలాంటి ప్రలోభలకు లోనుకాకుండా అన్ని సంస్థలు సమన్వయంతో పనిచేసి ఇక నుండైనా మనుషులకు ప్రాణభయం తొలగించి భరోసా, బాధ్యత నివ్వాల్సి ఉంది. ప్రపంచంలోనే ఎక్కడ లేనంత వైద్య ఖర్చులు సామాన్య, మధ్యతరగతి వారికి పెనుభారంగా మారుతుంది. దీనికి తోడు మనదేశంలో వైద్యచికిత్సకయ్యే ఖర్చులో మూడోవంతు సొంతంగా జనమే భరిస్తున్నారు. ఇదిలా ఉంటే మరోవైపు ప్రభుత్వాలు ఔషధాల నాణ్యత తనిఖీల్లోనిర్లక్ష్యం తోడవడంతో ఫార్మా సంస్థలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. ఇలా 2014-16లో వచ్చిన 'జాతీయ ఔషధ సర్వే' ప్రకారం మనదేశంలో 3.16 శాతం, తెలంగాణలో 2.91 శాతం ఔషధాలు నాసిరకం అని తేలింది. అలాగే సర్కారు వైద్యంలో 12.57 శాతం ఔషధాలలో నాణ్యత ప్రమాణాలు కొరవడినట్లు తేలింది. అంతేకాదు ఈ సర్వే కొన్ని స్పష్టమైన సిఫారసులు చేసింది. ఔషధాల కొనుగోలుకు ముందే ఉత్పత్తి సంస్థల్లో నాణ్యత ప్రమాణాలపై తనిఖీలు చేయాలని సూచించింది. ఔషధాలను ఎప్పటికప్పుడు జాతీయ గుర్తింపు పొందిన ప్రయోగశాలలో పరీక్షించాలంది. ఫార్మాసిస్టులకు ఔషధాలు నిల్వ చేయడంలో శిక్షణ ఇప్పించాలని సూచించింది. అన్నింటికంటే అతి ప్రధానమైన కార్యక్రమం ఔషధాల నాణ్యత ప్రమాణాల తనిఖీ వ్యవస్థను పటిష్టం చేయాలని స్పష్టం చేసింది. దేశం, రాష్ట్రాలలోని ఔషధ ఉత్పత్తి సంస్థలకు, ఔషధ దుకాణాల సంఖ్యకు అనుగుణంగా ఔషధ నియంత్రణ అధికారులను (డ్రగ్ ఇన్స్పెక్టర్లను) నియమించాలి. ఆ వైపుగా కేంద్ర, రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖలు నియామకాలు చేపట్టాలి. నేడు మన రాష్ట్రం నుండే విదేశాలకు ఔషధాల ఎగుమతులు, ముడిసరుకులు ఉత్పత్తి చేసే సంస్థలు



ఉన్నాయి. ఔషధ నియంత్రణ అధికారులు ఉత్పత్తిలో మరోవైపు విక్రయాల్లో నియంత్రణ, నాణ్యత ప్రమాణాలను పర్యవేక్షించాల్సి ఉన్నది. వీరి నియామకాలను తగినంత చేపట్టాలి. గతంలోని అధికారులు ఏళ్లతరబడి ఒకేచోట ఉద్యోగం చేస్తూ ఫార్మా సంస్థలకు, ఔషధాధికారులకు సంబంధాలు బలపడి ముడుపులు తీసుకుంటూ తనిఖీలు తూతూమంత్రంగా చేస్తున్నట్లు తెలుస్తుంది. అందుకోసం వీరికి మూడేళ్లకో మారు బదలీలు చేపట్టాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం మూలంగా నకిలీ ఉత్పత్తి వాడకం పెరిగిపోయి ప్రజారోగ్యాన్ని కాపాడవలసిన ఔషధాలే మనుషుల ప్రాణాలు తీస్తున్నాయి. స్వార్థం, నిర్లక్ష్యం, వెరిసి మనదేశ ప్రతిష్టకు భంగం కలుగుతుంది. ఈ మధ్య మనదేశంలోని హర్యానా రాష్ట్రంలోని సోనెపట్ కేంద్రంగా మైడన్ ఫార్మా సంస్థ ఉత్పత్తి చేసిన నాలుగు సిరప్ల కారణంగానే సెప్టెంబర్‌లో 66 మంది చిన్నారులు మృతి చెందారని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. ఈ విషాదం ఆఫ్రికా దేశంలోని గాంబియాలో సంభవించింది. చనిపోయిన చిన్నారుల్లో కిడ్నీలు దెబ్బతినడానికి ఇవే కారణమని తెలిసింది. ప్రోమెథామేజైన్ ఒరల్ సొల్యూషన్, కోఫేక్స్మాలిన్ బేబి కాఫ్ సిరప్, మాకోఫ్ బేబీ కాఫ్ సిరప్, మ్యాగ్రిఇప్ఎన్ కోల్డ్ సిరపులు వాడినట్లు తేలింది. ఈ మందుల వినియోగం, సరఫరాను తక్షణమే నిలిపివేయాలని ప్రపంచ దేశాలకు ప్రపంచ ఆరోగ్యసంస్థ ఆదేశాలు జారీ చేసింది. ఈ జలుబు, దగ్గు సిరప్‌లను వాడొద్దంటూ గాంబియా ప్రభుత్వం ఇంటింటా ప్రచారం చేస్తుంది. ఈ సిరప్‌లను ప్రయోగశాలల్లో పరీక్షించగా ప్రమాదకరస్థాయిలో డైతీలిన్ గైకాల్, ఇతిలిన్ గైకాల్ ఉన్నట్టు తేలింది. దీని తయారీ సంస్థ మైడేన్ ఫార్మా సిటికల్స్ సంస్థ ఇంకా స్పందించలేదని తెలుస్తుంది. దీనిపై భారత డ్రగ్స్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియాను ప్రపంచ ఆరోగ్యసంస్థ అప్రమత్తం చేసింది. హర్యానా రాష్ట్రంలో మైడేన్ ఫార్మాస్టికల్స్ తయారు చేసిన దగ్గు, జలుబు సిరప్‌లు ఎగుమతి కోసం మాత్రమే అనుమతి పొందాయని, వాటిని భారత్‌లో విక్రయించడానికి, మార్కెటింగ్ చేయడానికి వీలులేదని ఆ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి తెలిపారు. ఈ ఔషధాలను కోల్‌కతాలోని సెంట్రల్ డ్రగ్స్ లేబరేటరీ పరీక్షించాల్సి ఉందని తెలిపారు. ఇలా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల సమన్వయ లోపంతో పర్యవేక్షణ, ఔషధ నియంత్రణ లోపంతో ప్రపంచదేశాల ముందు మన దేశం అప్రతిష్టపాలయింది. అభంశుభం తెలియని 66 మంది చిన్నారుల మృతికి ప్రభుత్వాలు, నియంత్రణాధికారులు, ఫార్మా సంస్థలు కారణం కాదా! ఖడ్గంతో పెన్సిల్ చెక్కుకోలేం. బ్లేడుతో కూరగాయలను కోసుకోలేం. గుండు సూదితో సుత్తిని కొట్టలేం. ఇలా దేనికి పనికి వచ్చే వస్తువుల్ని అంతే పద్ధతిగా దానికి మాత్రమే వాడుతాం. కాని మనకు ప్రాణం పోయగల, ఏ కొద్ది పాటి తేడా వచ్చినా ప్రాణాలు తీయగల ఔషధాల్ని తయారు చేయడంలో ఫార్మాకంపెనీలు, ఔషధ నాణ్యత నియంత్రణ అధికారులు, అనుమతులు ఇచ్చే ప్రభుత్వాలు ఇంత నిర్లక్ష్యంగా, ఉదాసీనంగా వ్యవహరించడం భావ్యమా! ఇది ప్రపంచంలో ఎక్కడో జరిగినా భారత్‌లోనే ఔషధాలు తయారు చేయడం జరిగింది. కావున మనం బాధ్యతను విస్మరించరాదు. విలువకట్టలేనిది విశ్వంలో ఏదైనా ఉన్నదంటే అది ప్రాణం ఒక్కటే. అత్యంత ప్రధానమైన ప్రాణాన్నికాపాడవలసిన వారే స్వార్థంతోనో, నిర్లక్ష్యంతోనో కాటేస్తుంటే ఈ సమాజం ఏమైపోవాలి? ●

# ఆర్టెమిస్ 1 ప్రయోగానికి
# మూడోసారి ముహూర్తం!



**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** ప్రపంచమంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోన్న ఆర్టెమిస్ 1 ప్రయోగానికి ముచ్చటగా మూడోసారి షెడ్యూల్ ఖరారైంది. అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ప్రయోగం ఇప్పటికే రెండుసార్లు వాయిదా పడిన విషయం తెలిసిందే. మూడో ప్రయత్నంగా నవంబరు 14న ఈ రాకెట్‌ను ప్రయోగించేందుకు నాసా సిద్ధమైంది. ఇటీవల ఫ్లోరిడాలో హరికేన్ సంభవించడంతో ఈ రాకెట్‌ను లాంచ్‌ప్యాడ్ నుంచి హాంగర్‌కు తరలించారు. అక్కడ ఇంజనీర్లు తనిఖీలు పూర్తయిన అనంతరం ఈ కొత్త తేదీని ఖరారు చేసినట్లు నాసా ఓ బ్లాగ్‌లో వెల్లడించింది. గతవారం జరిపిన పరిశీలనలు, తనిఖీల అనంతరం రాకెట్, వ్యోమనౌకను లాంచ్‌ప్యాడ్‌కు తరలించేందుకు ఇంకొంత పనే మిగిలి ఉందని ఇంజినీర్లు ధృవీకరించారు అని నాసా తెలిపింది. నవంబరు 4 నాటికి రాకెట్‌ను తిరిగి లాంచ్ ప్యాడ్ వద్దకు తీసుకురానున్నారు. నవంబరు 14న 69 నిమిషాల లాంచ్ విండోలో నాసా ఈ ప్రయోగం చేపట్టనుంది. ఒకవేళ ఆ రోజున కుదరని పక్షంలో బ్యాకప్ తేదీని కూడా సిద్ధం చేసుకున్నారు. నవంబరు 16 లేదా 19న మరో లాంచ్ విండోలో ప్రయోగం చేపట్టేందుకు అవకాశాలున్నాయని నాసా తెలిపింది. చంద్రుడిపైకి మనిషిని పంపే ప్రాజెక్టులో భాగమే ఆర్టెమిస్ 1. నాసా చేపడుతోన్న ఈ యాత్రలో శక్తిమంతమైన రాకెట్‌తో సహా వ్యోమనౌకలను నింగిలోకి పంపేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఆగస్టు 29న ఫ్లోరిడాలోని కెనెడీ అంతరిక్ష కేంద్రం నుంచి ఈ రాకెట్ నింగిలోకి దూసుకెళ్లాల్సి ఉండగా చివరి గంటలో ఇంధన లీకేజీలో సమస్య తలెత్తడంతో ప్రయోగాన్ని నిలిపివేశారు. ఆ తర్వాత సెప్టెంబరు 3న మరోసారి షెడ్యూల్ చేయగా అప్పుడు కూడా ఇంధన లీకేజీ సమస్య వచ్చింది. దీంతో వాహకనౌకకు ఇంజనీర్లు మరమ్మతులు చేస్తున్నారు. తొలుత లాంచ్‌ప్యాడ్‌పైనే ఉంచి మరమ్మతులు చేయగా ఇటీవల హరికేన్ కారణంగా హ్యాంగర్ వద్దకు తీసుకొచ్చారు. చంద్రుడిపై శాశ్వత నివాసానికి పునాదులు వేసే ప్రయత్నాల్లో భాగంగా నాసా ఈ ప్రయోగాన్ని చేపడుతోంది. అయితే ప్రస్తుతం మాత్రం అందులో ఉన్న ఓరియన్ క్యాప్సూల్ మానవరహితంగానే చంద్రుడి కక్ష్యలోకి వెళ్లి రానుంది. 2024లో ఆర్టెమిస్ 2, 2025లో ఆర్టెమిస్ 3 ప్రయోగాలను నాసా చేపట్టనుంది.


# హిజాబ్ వివాదంపై
# సుప్రీం భిన్న స్వరాలు!



**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** కర్ణాటకలో హిజాబ్ బ్యాన్ వివాదంపై సుప్రీంకోర్టులో భిన్న తీర్పులు వెలువడ్డాయి. ఈ అంశంపై గతంలో సుదీర్ఘంగా విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం తీర్పును రిజర్వ్‌లో ఉంచింది. తాజాగా దానిపై ద్విసభ్య ధర్మాసనంలోని న్యాయమూర్తులు వేర్వేరు అభిప్రాయాలు వ్యక్తం చేస్తూ భిన్న తీర్పులు వెలువరించారు. వివాదంపై కర్ణాటక హైకోర్టు ఇచ్చిన తీర్పును జస్టిస్ హేమంత్ గుప్తా సమర్థించగా విద్యార్థుల చదువులకే అధిక ప్రాధాన్యం ఇవ్వాలని జస్టిస్ సుధాంశు ధులియా అభిప్రాయపడ్డారు. దీంతో తుది తీర్పు కోసం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనానికి ఈ కేసును సిఫార్సు చేస్తున్నట్లు జస్టిస్ హేమంత్ గుప్తా వెల్లడించారు. విద్యాసంస్థల్లో హిజాబ్ వస్త్రధారణపై కొద్దినెలల క్రితం కర్ణాటకలో పెద్ద ఎత్తున ఉద్రిక్తతలు చోటుచేసుకున్న విషయం తెలిసిందే. పలు జిల్లాల్లో హిజాబ్‌కు మద్దతుగా, వ్యతిరేకంగా నిరసనలు కొనసాగాయి. ఇదే సమయంలో హిజాబ్ వస్త్రధారణకు అనుమతి ఇవ్వాలంటూ పలువురు విద్యార్థినులు కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. విచారణ అనంతరం హిజాబ్ ధరించడం మతపరంగా తప్పనిసరి కాదంటూ తుది తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే.

## ఉగ్రవాదుల్ని పట్టించిన
# సైనిక జాగిలం మృతి

**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** అనంతనాగ్ జిల్లాలో ఇద్దరు ఉగ్రవాదుల్ని సైన్యానికి పట్టించిన 'జూమ్' ఇకలేదు. ఉగ్రదాడిలో రెండు తూటాలు తగలడంతో సైనిక ఆసుపత్రిలో చేర్పించి శస్త్రచికిత్స చేయగా చికిత్స పొందుతూ గురువారం ప్రాణాలు విడిచింది. సైనిక జాగిలం జూమ్ అడ్వాన్స్‌డ్ ఫీల్డ్ వెటర్నరీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సైన్యం వెల్లడించింది. ఈ రోజు ఉదయం బాగానే స్పందించిందని అకస్మాత్తుగా ఎగ ఊపిరి రావడంతో కుప్పకూలిపోయిందని తెలిపారు.



మాతృదేశాన్ని రక్షించుకొనే క్రమంలో తమ ప్రాణాలు మీదకు వచ్చినా వెనకడుగు వేయని సైనికుల మాదిరిగానే వారి శిక్షణలో ఆరితేరిన జూమ్ ముష్కరుల్ని పట్టించడంలో తన నిబద్ధతను చాటుకుంది. జమ్మూకాశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లా తంగపావా ప్రాంతంలో ఇద్దరు లష్కరే తొయిబా ఉగ్రవాదులు నక్కినట్లు సమాచారం అందడంతో భద్రతా బలగాలు రంగంలోకి దిగాయి. ముష్కరులను గుర్తించే పనిని అధికారులు జూమ్ అనే జాగిలానికి అప్పగించారు. దీంతో అది ఉగ్రవాదులను గుర్తించి, వారిపై దాడి చేసింది. ఈ క్రమంలో రెండు తూటాలు శరీరంలోంచి దూసుకెళ్లినా అది తన పోరాటాన్ని ఆపలేదు. ఇంతలో భద్రతా దళాలు అక్కడికి చేరుకుని, ఉగ్రవాదులను హతమార్చాయి. ఈ ఘటనలో జూమ్‌తో పాటు ఇద్దరు సైనికులు కూడా గాయపడ్డారు. ఉగ్రవాదులను గుర్తించి మట్టుబెట్టడంలో జూమ్ ప్రదర్శించిన తెగువకు ప్రశంసలు వెల్లువెత్తాయి. కఠినమైన సైనిక శిక్షణ పొందిన ఈ జాగిలం గతంలోనూ అనేక ఆపరేషన్లలో ఎంతో నిబద్ధతను ప్రదర్శించింది.

# నడిరోడ్డుపై కాలిపోయిన వరద బాధితుల బస్సు



**ఇస్లామాబాద్, అక్టోబరు 13:** పాకిస్థాన్‌లో ఘోర ప్రమాదం జరిగింది. నడిరోడ్డుపై ఓ బస్సులో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో 21 మంది సజీవ దహనమయ్యారు. మరికొందరికి గాయాలయ్యాయి. వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సింధ్ ప్రావిన్స్‌లోని జంషోర్ జిల్లా నూరియాబాద్ సమీపంలో ఎం9 మోటార్ వేపై బుధవారం అర్ధరాత్రి ఈ ప్రమాదం చోటు చేసుకుంది.

**21 మంది సజీవ దహనం**

ఏసి బస్సులో షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగిందని స్థానిక అధికారులు వెల్లడించారు. మృతులంతా వరద బాధితులని, కరాచీ నుంచి తమ స్వగ్రామానికి వెళ్తుండగా, వారు ప్రయాణిస్తున్న బస్సు ప్రమాదానికి గురయిందని తెలిపారు. అధికారులు చెప్పిన వివరాల ప్రకారం ఆగస్టు నెలలో పాకిస్థాన్‌ను వరదలు ముంచెత్తడంతో వరద బాధితులను కరాచీలోని పునరావాస కేంద్రాలకు తరలించారు. ప్రస్తుతం పరిస్థితులు కొంత చక్కబడడంతో వారంతా తిరిగి స్వగ్రామాలకు వెళ్తున్నారు. ఈక్రమంలో సింధ్ ప్రావిన్స్ ఖైర్‌పూర్‌నాథన్ షా ప్రాంతానికి చెందిన 45 మంది ఏసి బస్సులో తమ ఇళ్లకు బయలుదేరారు. అయితే బస్సు నూరియాబాద్ సమీపానికి చేరుకోగానే, ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. చూస్తుండగానే బస్సు మొత్తం వ్యాపించాయి. అందులో ఉన్న వారంతా ప్రాణాలు దక్కించుకునేందుకు ప్రయత్నించారు. ఏసి బస్సు కావడం, కిటికీలన్నీ మూసి ఉండడంతో చాలా మంది ప్రయాణికులు బయటకు వెళ్లలేకపోయారు. మంటల్లో కాలిపోయి కొందరు, దట్టమైన పొగతో ఊపిరాడక మరికొందరు మరణించారు. కొంతమంది మాత్రం అతి కష్టం మీద బస్సు మెయిన్ డోర్ నుంచి బయటకు వచ్చారు. స్వల్ప గాయాలతో బయటపడ్డారు. మంటలు చెలరేగిన నిమిషాల వ్యవధిలోనే బస్సంతా కాలిపోయింది. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానికులు కూడా వారికి సాయం చేశారు. కానీ అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. దాదాపు 20 మంది ప్రయాణికులు బస్సులోనే మరణించారు. వారి మృతదేహాలను బయటకు తీశారు. గాయపడ్డ వారిని జంషోర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. వీరిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు చెప్పారు. ఈ ఘటనతో మృతుల స్వగ్రామాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

## బ్రిటన్ పార్లమెంట్‌నుద్దేశిస్తూ 'రోబో' ప్రసంగం
# ఊహాశక్తితో కళను సృష్టించగలనన్న రోబో ఐడా

**లండన్, అక్టోబర్ 13:** ఆధునిక యుగంలో అద్భుతాలు జరుగుతున్నాయి. కృత్రిమ మేధస్సుతో మనుషులు చేసే పనులను కూడా రోబోల(హ్యూమానాయిడ్ రోబోట్స్) ద్వారా చేయిస్తున్నారు. తాజాగా బ్రిటన్ పార్లమెంట్‌లో(హౌస్ ఆఫ్ లార్డ్స్‌లో) ఓ రోబో ప్రసంగించి అందర్నీ ఆశ్చర్యపరిచింది. ఓ రోబో పార్లమెంట్‌లో ప్రసంగించడం ఇదే మొదటిసారి. 2019లో ఐడాన్ మెల్లర్ రూపొందించిన ఈ రోబోను బ్రిటన్ గణిత శాస్త్రవేత్త అడా లవ్‌లేస్ పేరిట ఐడ్గా గా పిలుస్తున్నారు. ఇప్పటికే అమెరికాకు చెందిన బోస్టన్ డైనమిక్స్ రూపొందించిన రోబో కుక్క, హాంకాంగ్‌కు చెందిన హ్యాన్సన్ రోబోటిక్స్ అభివృద్ధి చేసిన సోఫియా ప్రపంచం దృష్టిని ఆకర్షించాయి. సోఫియాకు సౌదీ అరేబియా పౌరసత్వం కూడా కల్పించింది. తాజాగా ఐడా ఆ జాబితాలో చేరింది. తాను జీవిని కాదు..కానీ, కళను ఉత్పత్తి చేయగల సామర్థ్యం తనకు ఉంది అంటూ బ్రిటన్ పార్లమెంట్‌నుద్దేశించి ఆ రోబో ప్రసంగించిన తీరు అందరినీ ఆకట్టుకుంది. 'మీకు ఉన్న ఆలోచనాశక్తి వేరు. అయితే, నాకు కూడా ఊహాశక్తి ఉంది. ఆ ఊహల నుంచి కళను సృష్టించగలను. మీకున్నట్లు నాకు ఆత్మాశ్రయ అనుభవాలు లేవు' అంటూ తనకున్న పరిమితులతోపాటు మానవుల వలె తాను చేయగల పనులను ఆ రోబో వివరించింది. సాంకేతికత, కృత్రిమ మేథ వల్ల మానవుల సృజనాత్మకతపై దాడి జరగనున్నదా..? అనే అంశంపై కమ్యూనికేషన్స్, డిజిటల్ కమిటీ సభ్యులనుద్దేశిస్తూ ఐడా ఎక్కువగా మాట్లాడింది. ఐడా..ప్రపంచంలోనే మొదటి 'అల్ట్రా రియలిస్టిక్ ఎఐ హ్యూమనాయిడ్ రోబోట్ ఆర్టిస్ట్'.. ఈ రోబో రూపకల్పనలో జరిగిన ఓ సాంకేతిక తప్పిదం వల్ల ప్రసంగం మధ్యలో ఐడాకు మెల్లకన్ను వచ్చింది.



## ఆంగ్‌సాన్‌సూకీ
# జైలు శిక్ష
## 26 యేళ్లు పొడిగింపు

**బ్యాంకాక్, అక్టోబరు 13:** మయన్మార్ ప్రజాస్వామ్య ఉద్యమకారిణి, నోబెల్ శాంతి బహుమతి గ్రహీత ఆంగ్‌సాన్‌సూకీ(77) జైలుశిక్షను ఆ దేశంలోని కోర్టు 26 ఏళ్లకు పొడిగించింది. డ్రగ్స్ తరలిస్తున్న వ్యాపారవేత్త నుంచి లంచం తీసుకున్నట్లు సూకీపై వచ్చిన ఆరోపణలపై దాఖలైన కేసులో ఆమెను కోర్టు దోషిగా తేల్చింది. ఈ కేసులో కోర్టు ఆమెకు మూడేళ్ల శిక్ష విధించింది. ఇప్పటికే ఆమెకు పలు కేసుల్లో 23 ఏళ్ల జైలు శిక్ష విధించారు. అక్రమంగా వాకీటాకీలు దిగుమతి చేసుకున్నారని, కరోనా నిబంధనలను ఉల్లంఘించారని, అధికార రహస్యాలను బహిర్గతం చేశారని, ఎన్నికల్లో అవినీతికి పాల్పడ్డారని, దేశద్రోహంసహా పలు కేసుల్లో ఆమెను మయాన్మార్ కోర్టులు దోషిగా తేల్చాయి. మయన్మార్‌లో సూకీ నేతృత్వంలోని నేషనల్ లీగ్ ఫర్ డెమోక్రసీ 2020 నవంబర్‌లో జరిగిన ఆ దేశ సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొంది ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఆ ప్రభుత్వం సైనిక నియంతృత్వానికి వ్యతిరేకంగా పలు సంస్కరణలు తీసుకు వచ్చేందుకు యత్నించింది. ఆ క్రమంలో 2021 ఫిబ్రవరి 1న అక్కడి సైన్యం ఆ ప్రభుత్వాన్ని కూల్చివేసి, సూకీని నిర్బంధించింది. అప్పటి నుంచి ఆమె జైలులోనే ఉంటున్నారు. తన దేశంలో సైనిక నియంతృత్వానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్య ఉద్యమాన్ని నడిపినందుకు ఆంగ్‌సాన్ సూకీ 1989 నుంచి 2010 వరకు గృహ నిర్బంధ శిక్ష అనుభవించారు. ఆమె పోరాటాన్ని గుర్తించిన అంతర్జాతీయ సమాజం సిఫారసుమేరకు ఆమెకు 1991లో నోబెల్ శాంతి బహుమతిని ప్రకటించారు.

# గుజరాత్ ఆప్ చీఫ్ అరెస్ట్

**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** గుజరాత్ ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ గోపాల్ ఇటాలియా గురువారం అరెస్ట్ అయ్యారు. ప్రధాని మోడీతో పాటు మహిళనుద్దేశించి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలపై ఆప్ నేతకు జాతీయ మహిళా కమిషన్ సమన్లు జారీచేసింది. దీనికి వివరణ ఇచ్చుకునేందుకు దేశరాజధానిలోని కమిషన్ కార్యాలయానికి వెళ్లగా ఆయనను ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే ఆప్ నేతలు కార్యాలయం బయట ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకునేలా ప్రవర్తించారని కమిషన్ చీఫ్ రేఖ శర్మ ట్వీట్ చేశారు. దీంతో పోలీసులు ఇటాలియాను అరెస్ట్ చేశారు. 'అంతకుముందు జాతీయ మహిళ కమిషన్ చీఫ్ నన్ను జైలుకు పంపిస్తారని బెదిరిస్తుంది. మోడీ ప్రభుత్వం పటేల్ వర్గానికి జైలు కన్నా ఏం ఇస్తుంది. పాటిదార్ వర్గాన్ని బిజెపి అసహ్యించుకుంటుంది. నేను జైలుకు భయపడను' అని ఇటాలియా ట్వీట్ చేశారు. దీనిపై ఢిల్లీ మంత్రి స్పందిస్తూ ఆప్ నేత అనే కారణంతోనే అరెస్టు చేశారని విమర్శించారు. అంతకుముందు వివాదాస్పదమైన విడియోలో మోడీనుద్దేశించి తీవ్రంగా వ్యాఖ్యానించారు. అంతేకాకుండా మహిళలు ఆలయాలకు వెళ్లడం ద్వారా ఎలాంటి ప్రయోజనం లేదని అన్నారు. వారికి గౌరవం కావాలంటే ఆలయాలకు వెళ్లొద్దని పేర్కొన్నారు. దీనిపై ఎన్సీడబ్ల్యూ సమన్లు జారీచేసింది.

# అభ్యర్థుల పట్ల తారతమ్యం చూపుతున్నారు
## శశిథరూర్ ఆగ్రహం



**న్యూఢిల్లీ, అక్టోబరు13:** కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల విషయంలో కొందరు నాయకులు తారతమ్యత చూపుతున్నారని, అంతర్గతంగా సమాన అవకాశాలు లేవని శశిథరూర్ విమర్శించారు. ఆయా రాష్ట్రాల్లో అభ్యర్థుల పట్ల నాయకులు, కార్యకర్తలు వ్యవహరిస్తున్నతీరు సరిగ్గా లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు నేతలు అధ్యక్ష రేస్‌లో తనకు ప్రత్యర్థిగా ఉన్న మల్లికార్జునఖర్గేకు బహిరంగంగానే మద్దతు ప్రకటిస్తున్నారని, ఆయన కోసం సమావేశాలు కూడా నిర్వహిస్తున్నారని థరూర్ గుర్తు చేశారు. ఇలాంటి చర్యలు బరిలో నిలిచిన అభ్యర్థులకు సమాన అవకాశాలు దక్కకుండా ఇబ్బందికలిగిస్తాయని ఆయన అన్నారు. ఈ విషయంలో తాను తమ పార్టీ ఎన్నికల అధికారి మధుసూదన్‌మిస్త్రీని నిందించడంలేదని థరూర్ అన్నారు. 22 ఏళ్లుగా ఎన్నికలు జరగకపోవడం వల్ల వ్యవస్థలో లోపాలున్నాయన్నారు. ఆయా రాష్ట్రాల్లో ప్రచారానికి వెళ్లినపుడు పలువురు పిసిసి అధ్యక్షులు ఖర్గేకు మద్దతు ప్రకటించారని, తన విషయంలో మాత్రం అలా జరగలేదని థరూర్ అన్నారు. తనకు ఎవరూ అందుబాటులో లేకుండా చేశారని థరూర్ విమర్శించారు. బరిలో నిలిచిన ఇద్దరు అభ్యర్థుల విషయంలో అగ్ర నేతలు తామతమ్యత చూపడం ఎంతవరకు సరైందని ఆయన ప్రశ్నించారు. రాహుల్‌గాంధీ చెప్పినట్లుగా భయపడకుండా ఓటు వేయండి అని తాను కూడా చెబుతున్నానని థరూర్ అన్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్ష స్థానానికి ఈ నెల 19న పోలింగ్ జరగనున్నది. ఈ నెల 12న కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల అధికారి మిస్త్రీ మాట్లాడుతూ.. రహస్య బ్యాలెట్ ద్వారా ఎన్నికలు జరుగుతాయని, ఓటింగ్ సమయంలో ఎవరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఎవరు ఎవరికి ఓటు వేసింది తెలియదన్నారు. ఒక రాష్ట్రంలో ఎవరికి ఎన్ని ఓట్లు లభించాయో కూడా బహిర్గతం కాదన్నారు. అభ్యర్థులకు సమాన అవకాశాలుంటాయని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ అధ్యక్ష స్థానానికి జరుగుతున్న ఎన్నిక కోసం 36 పోలింగ్ స్టేషన్లు, 67 పోలింగ్ బూతులను ఆ పార్టీ ఏర్పాటు చేస్తోంది. ఈ ఎన్నికకు 9000 మంది పార్టీ డెలిగేట్లకు ఓటు హక్కు ఉంది.

## నేటి నుంచి 17వ తేదీ వరకు
# గుజరాత్‌లో అఖిల భారత న్యాయసదస్సు

**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** న్యాయ శాఖ మంత్రులు, కార్యదర్శులతో ఈ నెల 14 నుంచి 17 వరకు అఖిల భారత సదస్సును కేంద్ర న్యాయ శాఖ మంత్రిత్వ శాఖ నిర్వహించనున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశంలో మొత్తం న్యాయ వ్యవస్థను ఉన్నతీకరించడానికి చర్చలు జరపనున్నట్లు ఆ ప్రవకటనలో పేర్కొన్నది. గుజరాత్‌లోని ఏకత్వానగర్‌లో ఈ న్యాయ సదస్సు నిర్వహించనున్నారని, ప్రారంభ సదస్సు శనివారం ఉదయం నిర్వహించనున్నట్లు కేంద్ర న్యాయమంత్రిత్వ శాఖ తెలిపింది. దేశ న్యాయ వ్యవస్థకు సంబంధించిన వివిధ రకాల అంశాలపై చర్చలు జరపడానికి ఒక ఫోరం ఏర్పాటు చేయడానికి కేంద్ర మంత్రిత్వ శాఖ చొరవ తీసుకున్నది. తద్వారా విధానకర్తలు దేశ భవిష్యత్ కోసం ఓ రోడ్‌మ్యాప్‌ను అభివృద్ధి పరచడానికి అవకాశం కలుగుతుందని ఆ ప్రకటన తెలిపింది. ఈ సదస్సు వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలితాల న్యాయ శాఖ మంత్రులు, కార్యదర్శులు తమ ఆలోచనలను పరస్పరం వెల్లడించుకునేందుకు ఓ వేదికలా ఉపయోగపడుతుందని, తద్వారా మొత్తం దేశ న్యాయ వ్యవస్థను అప్‌గ్రేడ్ చేసుకునేందుకు వీలు కలుగుతుందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## 62.84 కోట్లకు పెరిగిన వైరస్ బాధితులు
## ప్రపంచలో వైరస్‌తో 65.66 లక్షల మంది మృతి

**జెనీవా, అక్టోబరు 13:** ప్రపంచదేశాల్లోకరోనాకేసులు పెరుగుతున్నాయి. బుధవారం నాటికి మొత్తం 62.84 కోట్లమందికి కరోనాసోకితే వారిలో 65.66 లక్షలమంది చనిపోయారు. మరో 38,603 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 60.77 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.42 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.06 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 19.27 లక్షలమంది చనిపోయారు. మరో 10,036 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.32 కోట్లకుపైగా నమోదుకాగా మరో 55.38 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.71 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.45 లక్షలమంది చనిపోయారు. మరో 7744 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.22కోట్లకుపైగా రికవరీలుంటే వారిలో 32.93 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.14 కోట్లమందికిపైగాకరోనా బాధితులుంటే వారిలో 14.83 లక్షలమంది చనిపోయారు.మరో 9523 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 18.55 కోట్లకుపైగా నమోదుకాగా మరో 44.53 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 6.42కోట్లకుపైగా నమోదుకాగా మరో 13.31 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు.



## టీమ్‌థాకరే అభ్యర్థికి హైకోర్టు క్లియరెన్స్
## అభ్యర్థి రాజీనామా ఆమోదించాలని కమిషనర్‌కు ఆదేశం

**ముంబయి, అక్టోబరు 13:** ముంబయి ఉప ఎన్నికల్లో శివసేన థాకరే వర్గం పోటీచేసేందుకు మార్గం సులువయింది. నగర స్థానిక సంస్థలనుంచి పోటీచేసే అభ్యర్థి రాజీనామాను అనుమతించాలని బాంబే హైకోర్టు ఆదేశించడంతో శివసేన థాకరే అభ్యర్థి ఉప ఎన్నికలో పోటీకి మార్గం ఏర్పడింది. ఏక్‌నాథ్‌షిండే ప్రభుత్వం అభ్యర్థిని నిలువరించేందుకుగాను బృహన్‌ముంబయి కార్పొరేషన్‌పై ఒత్తిడిచేస్తోందని థాకరే వర్గం ఆరోపిస్తూ బాంబే హైకోర్టులో పిటిషన్ దాఖలుచేసింది. శుక్రవారంతో నామినేషన్ల దాఖలుకు చివరితేదీ కావడంతో రుతుజా లట్కే రాజీనామాను అంగీకరించకపోవడం కావాలనే జాప్యంచేయడంతో అసలు అభ్యర్థి పోటీచేసే వీలుందా అన్న సందేహాలు వ్యక్తం అయ్యాయి. చివరకు బాంబే హైకోర్టు ఉత్తర్వులు జారీచేయడంతో ఇపుడు నామినేషన్ దాఖలుకు మార్గం ఏర్పడింది. అయితే ముంబయి కార్పొరేషన్‌చీఫ్ ఆమె రాజీనామాను ఆమోదించాలంటే తనకు నిబంధన ప్రకారం నెలరోజుల గడువు ఉందని, ఆపైనే నిర్ణయం తీసుకోవచ్చని చెపుతూ తనపై ఎలాంటి రాజకీయ ఒత్తిడి లేదని ఆయన తిరస్కరించారు. కమిషనర్ ఇక్బాల్ చాహల్ తనకు ఎలాంటి ఒత్తిళ్లు ఎదురుకాలేదని చెప్పారు. దీనిపై ఇక లత్కే బాంబే హైకోర్టులో పిటిషన్ దాఖలుచేయడంతో ఆమె రాజీనామాను ఆమోదించాలని ఉత్తర్వులు జారీచేసారు.

## ఖలిస్థాన్ నేత పన్నూపై రెడ్‌కార్నర్ నోటీస్ జారీకి ఇంటర్‌పోల్ నిరాకరణ

**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** ఖలిస్థాన్ వేర్పాటువాద నాయకుడు గురుపట్వంత్‌సింగ్‌పన్నూపై రెడ్‌కార్నర్ నోటీస్ జారీ చేయాలన్న సిబిఐ అభ్యర్థనను ఇంటర్‌పోల్(ది ఇంటర్నేషనల్ క్రిమినల్ పోలీస్ ఆర్గనైజేషన్) తిరస్కరించింది. భారత్‌లోని నిఘా సంస్థలు సేకరించిన సమాచారాన్ని ఇంటర్‌పోల్‌కు అందించారు. ఇంటర్‌పోల్ అనుమానాలు వ్యక్తం చేస్తూ అభ్యర్థనను తిప్పి పంపింది. కెనడా నుంచి పని చేస్తు న్న ఖలిస్థాన్ వేర్పాటు సంస్థ ఎస్‌ఎఫ్‌జె సహ వ్యవస్థాపకుడు, దానికి లీగల్ అడ్వైజర్‌గా పన్నూ వ్యవహరిస్తున్నాడు.

# టేకాఫ్ అయిన వెంటనే ఊడిపడిన విమానం టైరు



**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** టేకాఫ్ అయిన కొన్ని క్షణాల్లోనే వందకిలోల బరువుండే విమానం టైరు ఊడి కిందపడిపోయింది. ఈ విమానంకు సంబంధించిన విడియో ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. ఇటలీ విమానాశ్రయంలో ఈ సంఘటన జరిగింది. బ్రెజిల్‌కు చెందిన ఏవియేషన్ బ్లాక్ ఏరోయిన్ తన ట్విట్టర్‌ఖాతాలో ఈ విడియోను పోస్టుచేసింది. ప్రపంచంలోనే అతిపెద్ద కార్గో విమానమైన బోయింగ్ 747:400 డ్రీమ్‌లైనర్ విమానాన్ని యుఎస్ కార్గో ఎయిర్‌లైన్ అట్లాస్ ఎయిర్ నిర్వహిస్తోంది. విమానం టేకాఫ్ అయిన కాసేపటికే దానిటైరు ఊడికిందపడింది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 2780, మృతులు 6
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,21,319

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్13:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2780 కేసులు నమోదయ్యాయి. ఐదుగురు మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,21,319కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.

# జర్నలిస్టు ఆయూబ్‌రాణాపై ఇడి ఛార్జిషీట్

**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** ధాతృత్వంపేరుతో అక్రమంగా నిధులు సంపాదించిందన్న కేసులో జర్నలిస్టు రాణా అయ్యూబ్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఛార్జిషీట్‌దాఖలుచేసింది. ఆన్‌లైన్‌క్రౌడ్‌ఫండింగ్ ప్లాట్‌ఫామ్ కెట్టోద్వారా నిధులసమీకరణ ప్రచారాలద్వారాసేకరించిన సొమ్ముకు సంబంధించి ఘజియాబాద్‌పోలీసులు గత ఏడాది సెప్టెంబరులో కేసునమోదుచేసారు. ఐపిసి, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం, బ్లాక్ మనీచట్టంలోని వివిధనిబంధనలను ఉపయోగించారు. ఈ కేసు ఆధారంగా ఇడి మనీలాండరింగ్‌పై విచారణప్రారంభించింది. వృత్తిరీత్యా జర్నలిస్టు అయిన అయ్యూబ్ విదేశీ విరాళాల క్రమబద్ధీకరణ చట్టంకింద రిజిస్ట్రేషన్ లేకుండానే విదేశీ విరాళాలు అందుకున్నారన్న ఆరోపణలు వచ్చాయి. అయూబ్ 2020 ఏప్రిల్‌నుంచి కెట్టోప్లాట్‌ఫామ్‌లో మూడు నిధుల సమీకరణప్రచారాలుప్రారంభించారు. సుమారు 2.69 కోట్లకుపైగా నిధులను సేకరించినట్లు తేలింది. మురికివాడల నివాసితులు, రైతులకోసం నిధులసేకరణ అస్సాం, బీహార్, మహారాష్ట్రలకు సహాయక చర్యలు, దేశంలో కొవిడ్‌తో ప్రభావితమైనవారికి సాయంకోసం ఈప్రచారాలుజరిగాయి. ఆన్‌లైన్‌ప్లాట్‌పామ్‌లలో సేకరించిన ఇధులు ఆమె తండ్రి, సోదరి ఖాతాల్లోకి వచ్చినట్లు తేలింది. తర్వాత వాటిని ఆమె వ్యక్తిగత ఖాతాలకు బదిలీచేసినట్లు ఏజెన్సీ ఆరోపించింది. అయూబ్ తనకోసం రూ.50 లక్షల ఫిక్సెడ్ డిపాజిట్ సృష్టించేందుకు మరో రూ.50 లక్షలను కొత్త బ్యాంక్ ఖాతాకు బదిలీచేసేందుకు యత్నించినట్లు ఇడి అభియోగాలునమోదుచేసింది. కేవలం 29 లక్షలుమాత్రమే సహాయ కార్యక్రమాలకు ఉపయోగించారని, సహాయ కార్యక్రమాలకోసం ఎక్కువ



ఖర్చులను క్లెయిమ్‌చేయడానికి ఆయూబ్‌ద్వారా నికిలీ బిల్లులు ఇచ్చినట్లు ఇడి ఆరోపించింది. ఎఫ్‌డితోసహా 1.77 కోట్లకుపైగా ఉన్న ఖాతాల్లోని బ్యాంకునిల్వలను ఈఏడాది ఫిబ్రవరిలోనే ఇడి జప్తుచేసింది. తనపై వచ్చిన ఆరోపణలు నిరాధారమని, అభూతకల్పనలని ఎమ్మెల్యే గతంలోప్రకటించారు. నిధులు ఖర్చుల వివరాలను తెలియచేస్తూ రూ.40 లక్షల విలువైన సహాయక చర్యలకు సంబంధించిన బిల్లులు ఇన్‌వాయిస్‌లు అందించామన్నారు. 74.50 లక్షలను మహారాష్ట్ర సిఎంకేర్స్ ఫండ్; పిఎంకేర్స్ పండ్‌కు విరాళంగా అందించింది. 1.14 కోట్లకుపైగా సహాయకార్యక్రమాలకోసం ఉపయోగించామని తెలిపారు. ఆదాయపు పన్నుశాఖద్వారా 1.05 కోట్లు పన్ను వసూలుచేసారని మిగిలిన సొమ్ము ఆమెఖాతాలో ఎఫ్డీరూపంలో ఉందని ఆమె ప్రకటించారు.

# విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి



మాట్లాడుతున్న గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

## ● ఓయులో జరిగిన ఐఐజీహెచ్ శిక్షణా తరగతుల కార్యక్రమంలో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

**హైదరాబాద్ (తార్నాక), అక్టోబరు 13, ప్రభాతవార్త:** ప్రజాసేవ చేసేందుకు విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ పేర్కొన్నారు. ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్‌క్లూసీవ్ గవర్నెన్స్ హైదరా బాద్(ఐఐజిహెచ్), రామ్ భావ్ మహాల్గీ ప్రభోదిని సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఉస్మానియా యూనివర్సిటీ దూరవిద్యా కేంద్రంలో శిక్షణా తరగతుల కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా హాజరైన గవర్నర్ తమిళిసై సౌందరాజన్ మాట్లాడుతూ యువకులు, విద్యార్థులు ప్రజా ప్రతినిధులుగా అయ్యేందుకు ఇప్పటి నుంచే కృషి చేయాలన్నారు. రాజకీయ నాయకులు స్వార్థం ఉండకుండా ప్రజలకు నిస్వార్థ సేవ చేసేందుకు కట్టుబడి ఉంటే సక్సెస్ అవుతారని పేర్కొన్నారు. కాబోయే లీడర్లు పుస్తక పఠనం చేయాలని సూచించారు. కొంత మంది ఎమ్మెల్యేలకు వారి వారి నియోజక వర్గంలోని సరిహద్దులు కూడా తెలియని పరిస్థితి నేడు ఉందన్నారు. ఆత్మ నిర్భయ భారత్ వచ్చిన తరువాత మనవస్తువులను మనమే తయారు చేసుకోవడం సంతోషయం అన్నారు. మేడిన్ ఇండియా స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన మాస్కులను ధరించి తాను గర్వంగా ఫీలవు తున్నానని చెప్పారు. ఇప్పుడున్న బలమైన నాయకత్వం వల్ల ఇతర దేశాలకు సహాయం చేసే అవకాశం మనకు దక్కిందన్నారు. కరోనా సమయంలో 150 దేశాలకు వాక్సిన్లను ఎగుమతి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు జయంత్ కులకర్ణి, ఐఐజిహెచ్ అధ్యక్షులు మురళీ మనోహర్, ప్రధాన కార్యదర్శి ఓ.శ్రీనివాస్ రెడ్డి, రవీంద్రసాథితోపాటు పలువురు పాల్గొన్నారు.

## వ్యవసాయానికి ప్రాధాన్యత

### కెనరా బ్యాంక్ సిజిఎం పట్నాయక్

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** తెలంగాణలో వ్యవసాయం, దాని అనుబంధ రంగాలకు అత్యంత ప్రాధాన్యత నిస్తున్నట్లు కెనారా బ్యాంక్ రాష్ట్ర చీఫ్ జనరల్ మేనేజర్ కేహెచ్ పట్నాయక్ తెలిపారు. రైతుల సంక్షేమంపై దృష్టిసారించామని పేర్కొన్నారు. హైదరాబాద్ లక్డీకపూల్‌లోని ఒక హోటల్‌లో కెనారా బ్యాంక్ హైటెక్ అగ్రి ఫైనాన్స్ బ్రాంచ్ కస్టమర్ మీట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా సీజీఎం మాట్లాడుతూ దేశంలో మూడో అతి పెద్ద బ్యాంక్‌గా తాము ఖాతాదారులకు సేవలు అందిస్తున్నామన్నారు. తెలంగాణలో 365 బ్రాంచ్‌లతో 88,300 కోట్ల రూపాయల మేర లావాదేవీలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఏ బ్యాంక్‌లోనూ లేని విధంగా 666 రోజుల ఫిక్స్‌డ్ డిపాజిట్ స్కీంతో సీనియర్ సిటిజన్స్‌కు 7.5 శాతం, సాధారణ ఖాతా దారులకు 7 శాతం అత్యధిక వడ్డీతో సేవలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఖాతాదారులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలియచేశారు.

## మోనోక్రోటోఫాస్‌పై నిషేధం

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** మెస్సర్స్ శ్రీ వెంకటేశ్వరా పెస్టిసైడ్స్ అండ్ ఇన్‌సెక్టిసైడ్స్ వారి మోనోక్రోటోఫాస్ క్రిమిసంహారిక పురుగు మందుపై నిషేధం విధిస్తూ తెలంగాణ వ్యవసాయ శాఖ నిర్ణయించింది. ఈ మేరకు గురువారం ఒక ప్రకటనలో వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరక్టర్ వీటి వివరాలను తెలిపారు. వెంకటేశ్వరా పెస్టిసైడ్స్‌కు చెందిన బ్యాచ్ నెంబరు ఎం-009 కలిగిన క్రిమిసంహారిక పురుగు మందు మోనోక్రోటోఫాస్ నాసిరకం కావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. వరంగల్‌లోని పురుగు మందుల పరీక్షా కేంద్రంలో ఈ బ్యాచ్ నెంబరు కలిగిన మోనోక్రోటోఫాస్‌ను పరీక్షించగా ఇందులో నాసిరకంగా తేలిందని చెప్పారు. ఈ బ్యాచ్ నెంబరు కలిగిన మోనోక్రోటోఫాస్ పురుగు మందును అమ్మడం, నిల్వ చేయడం, వినియోగించడాన్ని నిషేధించామని, ఈ విషయాన్ని రైతులు దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు.

## ఇప్పటి వరకూ 3,849.79 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** తెలంగాణలో జెన్‌కో పెద్ద ఎత్తున విద్యు త్‌ను ఉత్పత్తి చేస్తోంది. ఇటీవల కాలంలో రాష్ట్రంలో భారీగా వర్షాలు కురుస్తుం డడంతో రిజర్వాయర్లలో నీటి మట్టాలు కనీస నిల్వలు దాటి ఉన్నాయి. ఈ నేపథ్యం లో సాధ్యమైనంత ఎక్కువగా విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తోంది. ఇందులో భాగంగానే ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఈ నెల 10వ తేదీ వరకూ అంటే 6 నెలల 10 రోజులకు 3,849.79 మిలియన్ యూనిట్ల మేర విద్యుత్‌ను ఉత్పత్తి చేసింది. ఇందులో 480.78 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఒక్క పది రోజుల్లోనే ఉత్పత్తి చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 3,718.53 మిలియన్ యూనిట్ల మేర విద్యుత్‌ను ఉత్పత్తి చేసేందుకు తెలంగాణ జెన్‌కో అంచనాలు వేసింది. ఈ అంచనాలను అధికమించి ఇప్పటికే 3,849.79 మిలియన్ యూనిట్ల మేర విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం విశేషమని జెన్‌కో అధికారవర్గాలు వెల్లడించాయి.




సమావేశంలో మాట్లాడుతున్న కోదండరెడ్డి, శ్యాంప్రసాద్‌రెడ్డి తదితరులు

## కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ కమిటీ వేయాలి

### కిసాన్ కాంగ్రెస్ వైస్‌ప్రెసిడెంట్ కోదండరెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 13,ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై కేంద్రం విచారణ కమిటీ వేయాలని కిసాన్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కోదండరెడ్డి అన్నారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రిటైర్ట్ ఛీఫ్ ఇంజనీర్ శ్యాంప్రసాద్‌రెడ్డితో కలిసి మాట్లాడారు. ఈసందర్భంగా కోదండరెడ్డి మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయితే సాగునీటి,తాగునీటి కొరత ఉండదని భావించినప్పటికీ, వాస్తవ స్థితిలో అది సాధ్యపడలేదన్నారు. గత ఎనిమిదేళ్లలో కాళేశ్వరం ప్రాజెక్టుపై రాజకీయ పార్టీలు ప్రశ్నించాయని వాటికి భయపడి రాష్ట్ర ప్రభుత్వం కనీసం శాసనసభ కూడా సరిగ్గా నిర్వహించలేదని మండిపడ్డారు. రిటైర్డ్ ఇంజనీర్ శ్యాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ కాళేశ్వరం ప్రజెక్టు కట్టి ఇన్నాళ్లయినా దాని ఫలితం ఇంకా రావడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన గెజిట్ నోటిఫికేషన్‌పై రాష్ట్ర ప్రభుత్వం కనీసం స్పందించలేదన్నారు. 11వేల మెగావాట్ల ఖర్చు అయ్యే ఈప్రాజెక్టుకు ఎందుకు ప్రభుత్వం స్వయంగా పవర్ స్టేషన్ పెట్టుకోలేదని ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో రణధీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా

## నెక్లెస్ రోడ్డులో బహిరంగ సభ

### భారత్ జోడోయాత్రపై నేతల విస్తృతస్థాయి సమావేశం.. హైదరాబాద్‌కు కెసి వేణుగోపాల్

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ఈనెల 23వ తేది ప్రవేశిస్తుందని, పాదయాత్రను విజయవంతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రపై గురువారంనాడు టిపిసిసి విస్తృత స్థాయి కార్యవర్గ సమీక్షా సమావేశం గాంధీభవన్‌లో జరిగింది. అంతకుముందు ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ హైదరాబాద్‌కు చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఆయనకు టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క, ఏఐసిసి కార్యవర్గ బోసు రాజు, అంజన్‌కుమార్ యాదవ్‌లు స్వాగతం తెలిపారు.
అనంతరం విస్తృత స్థాయి నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మణికం ఠాగూర్, ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఏఐసిసి కార్యదర్శులు, టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్, ఛైర్మన్‌లు, డిసిసి అధ్యక్షులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీ తెలంగాణ పర్యటనపై రూట్‌మ్యాప్ విషయంలో చర్చించారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ 23న రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర తెలంగాణలో ప్రవేశిస్తుంది. కర్నాటక నుంచి కృష్ణానది బ్రిడి మీదుగా మహబూబ్‌నగర్ జిల్లా మక్తల్ నియోజకవర్గంలోకి పాదయాత్ర ప్రవేశిస్తుందన్నారు. యాత్రపై సమన్వయం చేసుకునేందుకు పార్లమెంటు నియోజకవర్గా వారీగా ఇంచార్జ్‌లను నియమించామన్నారు. ఈనెల 31న జోడో యాత్ర హైదరాబాద్‌లోకి వస్తుందన్నారు. హైదరాబాద్‌లో చార్మినార్ నుంచి యాత్ర ప్రారంభమై గాంధీ భవన్ మీదుగా నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వరకు చేరుకుంటున్నారు. ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా నెక్లెస్‌రోడలో బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. జుక్కల్ నియోజకవర్గలోని మద్నూర్ వరకు జోడో యాత్ర కొనసాగుతుందన్నారు. పాదయాత్ర విజయవంతం చేసేందుకు ప్రతి కార్యకర్త, నాయకులు కృషి చేయాలన్నారు.
రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మణికం ఠాగూర్ మాట్లాడుతూ భారత్ జోడో యాత్ర గురించి గ్రామ పంచాయతీలలో వాల్ రైటింగ్ చేయించాలన్నారు. యాత్ర గురించి ప్రచారం గ్రామ, గ్రామాన చేపట్టాలన్నారు. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర మనకు అత్యంత కీలకం అన్నారు. ప్రజలను ఐక్యం చేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషిచేయాలన్నారు. ప్రతిరెండు కిలోమీటర్లకు ఒక నాయకుడు బాధ్యత తీసుకుని కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు.

## హిందీని బలవంతంగా రుద్దొద్దు

### ప్రధాని మోడీకి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి లేఖ

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** కేంద్ర హోంమంత్రి అమిత్‌షా నేతృత్వంలో అధికార భాష పార్లమెంటరీ కమిటీ దేశంలోని సెంట్రల్ యూనివర్సిటీలు సహ అన్ని ఐఐటీలు, ఐఐఎంలు, ఎఐఐఎంఎస్ వంటి టెక్నికల్ విద్యా సంస్థలు, కేంద్రీయ పాఠశాలలు, నవోదయ పాఠశాలల వంటి నాన్ టెక్నికల్ విద్యా సంస్థల్లో బోధన ఇంగ్లీష్ స్థానంలో హిందీ భాషను తప్పనిసరిగా జరపాలని చేసిన సిఫారసును రద్దు చేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ నర్సిరెడ్డి గురువారం ప్రధానమంత్రి నరేంద్రమోడీకి లేఖ రాశారు. రిక్రూట్‌మెంట్ పరీక్షతో ఇంగ్లీష్ భాష ప్రశ్నాపత్రం స్థానంలో హిందీ పరిజ్ఞానాన్ని పరీక్షించే ప్రశ్నా పత్రాలను చేర్చడం దేశంలోని హిందీయేతర రాష్ట్ర నిరుద్యోగులకు నష్టన్ని కలిగిస్తుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో మంత్రి శాఖల్లో, డిపార్ట్‌మెంట్లలో హిందీ వాడకం తప్పనిసరి చెయ్యాలని, ఉద్యోగుల నియామకాలల్లో హిందీ పరిజ్ఞానం తప్పనిసరి చేయాలని, ఉద్యోగుల నియామకాలంలో హిందీ పరిజ్ఞానం తప్పనిసరి చెయ్యాలని, దీనిని పాటంచని ఉద్యోగులకు వార్నింగ్ ఇవ్వాలని చేసిన సిఫారసులు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. రాజ్యాంగం 8వ షెడ్యూల్‌లో ప్రకటించిన 22 భాషలను అధికార భాషలుగా గుర్తించారని గుర్తు చేశారు. అందులో హిందీ ఒకటన్నారు. ప్రత్యేకంగా హిందీని అందరిపై రుద్దటం దేశ ఐక్యతకు నష్టం కలిగిస్తుందన్నారు. నూతన జాతీయ విద్యా విధానం- 2020 అమలులో భాగగా ఈ సిఫారసులు చేస్తున్నట్టు ప్రకటించడం సరైంది కాదన్నారు. ఇంగ్లీష్ మీడియం స్థానంలో హిందీ మీడియం ప్రవేశ పెట్టడం తిరోగమనం తప్ప మరొకటి కాదన్నారు. కాబట్టి కేంద్ర ప్రభుత్వం అమిత్ షా కమిటీ సిఫారసులను రద్దు చేయాలని ప్రధానికి రాసిన లేఖలో ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కోరారు.

## బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు 'వివేకానంద విదేశీవిద్య'కు దరఖాస్తుల ఆహ్వానం : ఛైర్మన్ కె.వి.రమణాచారి

**హైదరాబాద్ (నాంపల్లి), అక్టోబరు 13, ప్రభాతవార్త :** తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు 2022-23 సంవత్సరానికిగాను 'వివేకానంద విదేశీవిద్య' పథకానికి సంబంధించి అర్హులైన విద్యార్థుల నుండి ఆన్‌లైన్ ద్వారా ఈ నెల 15 నుండి 31వ తేదీవరకు నూతన దరఖాస్తులను ఆహ్వానించడానికి నిర్ణయించినట్లు తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు ఛైర్మన్ డా. కె.వి.రమణాచారి తెలిపారు.
అర్హులైన విద్యార్థులు తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు అధికారిక వెబ్‌సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. బ్రాహ్మిణ్‌పరిషత్.తెలంగాణ.జీఓవి.ఇన్'ను దర్శించి పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను క్షుణ్ణంగా చదివి, కావాల్సిన సరైన ధృవపత్రాలను జతపరచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ సదుపాయం ఈ నెల 15వ తేదీ శనివారం నుండి 31వ తేదీ సోమవారం వరకు అందుబాటులో ఉంటుందని స్పష్టం చేశారు.
ఈ పథకానికి సంబంధించిన మార్గదర్శకాల మేరకు ఎంపికైన ఒక్కొక్క విద్యార్థి గరిష్టంగా 20లక్షల రూపాయలకు మించకుండా బోధనా రుసుము (ట్యూషన్ ఫీజు) పొందవచ్చునని తెలిపారు. ఈ సదవకాశాన్ని అర్హులైన తెలంగాణ బ్రాహ్మణ విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవలసిందిగా పరిషత్తు ఛైర్మన్ డా. కె.వి.రమణాచారి విజ్ఞప్తి చేశారు.

## బోధనాసుపత్రుల్లో బ్రెయిన్‌డెడ్ నిర్ధారణ ప్రక్రియ జరగాలి

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో బ్రెయిన్‌డెడ్ నిర్ధారణ ప్రక్రియ జరిగేలా చర్యలు తీసుకోవాలని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు అధికారులను ఆదేశించారు. జీవన్‌దాన్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు పెరిగేలా చూడాలన్నారు. నిమ్స్, ఎంఎన్‌జే ఆసుపత్రుల పనితీరుపై నెలవారీ సమీక్షను మంత్రి హరీశ్‌రావు గురువారం నిర్వహించారు. జిల్లాల్లో ప్రమాదవశాత్తు బ్రెయిన్‌డెడ్ అయిన పేషంట్ల బ్రెయిన్‌డెడ్ ప్రక్రియ ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరగకపోవడం వల్ల ఆ పేషంట్ల అవయవాలు ప్రాణదానానికి అవకాశం లేకుండా పోతున్నాయని మంత్రి అన్నారు. జిల్లాల్లోని టీచింగ్ హాస్పిటల్స్‌లోనే బ్రెయిన్‌డెడ్ నిర్ధారించగలిగితే అవయవాలు సేకరించి అవసరం ఉన్న వారికి శస్త్రచికిత్స జరిపి మార్పిడి ద్వారా ప్రాణం కాపాడటం సాధ్యం అవుతుందన్నారు. దీనిపై వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి, డీఎంఈ, టీవీవీపీ కమిషనర్, నిమ్స్ డైరక్టర్‌లు అధ్యయనం చేయాలని మంత్రి సూచించారు.
త్వరలో జిల్లాల్లో బ్రెయిన్‌డెడ్ నిర్ధారణ పరీక్షలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. బ్రెయిన్‌డెడ్ అయిన వారి నుంచి కార్నియా, గుండె, కాలేయం, లంగ్స్, కిడ్నీలు సేకరించి ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న వారికి జీవన్‌దాన్ ద్వారా అవయవ దానం చేసి వారి ప్రాణాలు కాపాడవచ్చన్నారు. నిమ్స్, ఎంఎన్‌జే హాస్పిటల్స్‌కి మనరాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు ఉందని.. ఎంతో నమ్మకంతో ప్రజలు ఇక్కడికి వస్తుం టారని.. వారికి మంచి వైద్యం అందించి విశ్వాసం పొందాలని మంత్రి సూచించారు. నిమ్స్‌లో పరీక్ష ఫలితాలు త్వరగా వచ్చేలా చూడాలని.. అత్యవసర విభాగంలో ఉన్న పేషంట్లను స్టెబిలైజ్ చేసి వెనువెంటనే ఆయా విభాగాలకు పంపాలన్నారు. నిమ్స్ బెడ్ ఆక్యూపెన్సీ 77 శాతం ఉంది.. దీనిని కాస్త 100 శాతానికి పెంచాలన్నారు.
రాష్ట్రంలో ఏర్పాటు చేసిన 83 దయాలసిస్ సెంటర్ల పనితీరును నిమ్స్, గాంధీ, ఉస్మానియా ఆసుపత్రుల నెఫ్రాలజీ విభాగం పర్యవేక్షించి మంచి సేవలు అందించేలా చూడాలన్నారు. క్యాన్సర్ తీవ్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఎంఎన్‌జే అధ్వర్యంలో నడుస్తున్న మొబైల్ స్క్రీనింగ్ క్యాంప్‌లను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి హరీష్ రావు ఆదేశించారు.

> ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు పెరగాలి
> బెడ్ ఆక్యుపెన్సీరేటు 100 శాతానికి పెంచాలి
> వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు

## రాజాసింగ్‌లో ప్రవహించేది కాషాయ రక్తమే : ఉషాబాయి

**హైదరాబాద్, అక్టోబరు 13,ప్రభాతవార్త:** గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌లో ప్రవహించేది కాషాయ రక్తమేనని ఆయన సతీమణి ఉషాబాయి అన్నారు. ఈమేరకు గురువారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేశారు. హిందూ ధర్మం కోసం ఎన్ని కష్టాలనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. తమకు అండగా ఉన్న పార్టీలకు కార్యకర్తలకు, అభిమానులకు ధన్యవాదాలు తెలియజేశారు. "దేశం కోసం ధర్మకం కోసం నిరంతరం పనిచేసే రాజాసింగ్ ..అదే ధర్మం కోసం జైల్లో ఉన్న సంగతి మీకు తెలిసిందే. ఈసమయంలో హిందూ సమాజం, బిజెపి కార్యకర్తలు, రాజాసింగ్ అభిమానులంతా మాకు అండగా ఉంటూ ధైర్యాన్ని ఇచ్చారు. రాజాసింగ్, ఆయన కుటుంబం అనాథకాదు. ఇంత పెద్ద హిందూ సమాజం మాకు అండగా ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో రాజాసింగ్ పేరు చెప్పుకుంటూ కొందరు కుట్రలు చేస్తూ సొంత రాజకీయ లబ్ది కోసం ఆయన్ను ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. హిందుత్వం పేరుతో కుట్రలు చేస్తున్నారు. ఇలాంటి వారిపట్ల పార్టీ కార్యకర్తలు, రాజాసింగ్ అభిమానులు జాగ్రత్తగా ఉండాలి. రాజాసింగ్ ధర్మంకోసం ఎన్నిరోజులైనా జైల్లో ఉండేందుకు సిద్ధంగా ఉన్నారు. ఆయను జైల్లు కొత్తకాదు. రాజాసింగ్ క్రమశిక్షణ కలిగిన పార్టీ కార్యకర్త. ఆయన చేతిలో ఉండేది కమలం జెండానే. ఆయనలో ప్రవహించేది కాషాయ రక్తమే .ధర్మ రక్షణకోసం రాజాసింగ్ ఎన్నిబాధలు, కష్టాలు భరించడానికైనా సిద్ధంగా ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మనందరం సంఘటితంగా ఉండాలి. ధర్మం పేరుతో కొందరు చేస్తున్న కుట్రలు తిప్పికొడదాం "అంటూ ఉషాబాయి పేర్కొన్నారు.

## సింగరేణి కార్మికులకు రూ.296 కోట్ల దీపావళి బోనస్

### సింగరేణి కాలరీస్ సిఎండి శ్రీధర్


**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** సింగరేణి కార్మికులకు దీపావళిని పురస్కరించుకుని ఈ నెల 21వ తేదీన బోనస్ ఇవ్వాలని సంస్థ యాజమాన్యం నిర్ణయించింది. ఇందుకు గాను మొత్తం 296 కోట్ల రూపాయలను ఖర్చు చేయనుంది. ఈ విషయాన్ని సింగరేణి సిఎండి ఎన్ శ్రీధర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సారి గరిష్టంగా ఒక్కో కార్మికుడు దీపావళి బోనస్ కింద 76,500 రూపాయలను అందుకోనున్నారని వెల్లడించారు. దీనికి సంబంధించి తక్షణమే చర్యలు తీసుకోవాలని సింగరేణి ఫైనాన్స్, అకౌంట్స్ విభాగాన్ని ఆయన ఆదేశించారు. సింగరేణి కార్మికులు గత ఏడాది ఉత్పత్తి లక్ష్యాల సాధనలో విశేషమైన కృషి చేసిన నేపథ్యంలో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు 30 శాతం లాభాల వాటా బోనస్‌గా 368 కోట్ల రూపాయలను దసరా పండుగకు ముందు పంపిణీ చేశామన్నారు. అలాగే పనితీరు ఆధారంగా చెల్లించే పీఎల్ఆర్ బోనస్‌ను దీపావళి పండుగకు ముందు ఈ నెల 21వ తేదీనే చెల్లిస్తున్నామని తెలియచేశారు. ఈ రెండు కలిపి సగటున ఒక్కో కార్మికుడు 1.60 లక్షల రూపాయల వరకూ పొందుతున్నారని వివరించారు. కష్టపడి ఉత్పత్తి లక్ష్యాలను సాధించడంతోపాటు, ఇటువంటి బోనస్‌లను కూడా పెద్ద మొత్తంలో అందుకునే అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యంగా దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో లాభాల వాటా బోనస్‌ను కార్మికులకు పంపిణీ చేస్తున్నందున రెండింటిని అందుకునే సదవకాశం కేవలం సింగరేణి కార్మికులకే దక్కిందని చెప్పారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కూడా నిర్దేశిత 700 లక్షల టన్నుల బొగ్గు లక్ష్యాలను సాధించేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిస్తూ సింగరేణి కార్మికులు, ఉద్యోగులు, అధికారులకు సిఎండి శ్రీధర్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## ఇక నుంచి ఎస్ఎస్‌సిలో 6 పేపర్లే!

> ఎస్‌సిఇఆర్‌టి ప్రతిపాదనకు సర్కార్ ఆమోదం
> త్వరలో అధికారిక ఉత్తర్వులు

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 10వ తరగతి విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. ఇకపై రాష్ట్రంలో ఎస్ఎస్‌సీ విద్యార్థులకు వార్షిక పరీక్షలను 6 పేపర్లకే నిర్వహించనున్నారు. విద్యార్థులపై ఒత్తిడి తగించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది. ఇందుకు సంబంధించిన అధికారిక ఉత్తర్వులను త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయనుంది. ఇకపై టెన్త్ విద్యార్థులకు 6 పేపర్లకే పరీక్షను నిర్వహించాలని నిర్ణయించడంతో ఈ ఏడాది కూడా రాష్ట్రంలోని 10వ తరగతి విద్యార్థులకు 6 పేపర్లతో పరీక్షను నిర్వహించనున్నారు. వార్షిక పరీక్షలను 6 పేపర్లకే నిర్వహించాలని నిర్ణయించిన నేపథ్యంలోనే ఈ ఏడాది నవంబర్ 1 నుంచి 7 వరకు నిర్వహించనున్న సమ్మెటివ్ పరీక్షలను కూడా 6 పేపర్లకే నిర్వహించడానికి పాఠశాల విద్య డైరక్టర్ షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర విద్య, పరిశోధనా మండలి(ఎస్‌సీఈఆర్‌టీ) ప్రభుత్వానికి పంపించిన ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించినట్టు తెలిసింది. గత రెండేళ్లుగా కరోనా పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో సిలబస్‌ను తగ్గించి.. పరీక్షా పేపర్లను కూడా 11 నుంచి 6 పేపర్లకు కుదించారు. దీంతో విద్యార్థులు ఎక్కువ ఒత్తిడికి గురికాలేదని విద్యా శాఖ అధికారులు గుర్తించారు. వీటిని పరిశీలించిన ఎస్‌సీఈఆర్‌టీ అధికారులు 10వ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలను 11 పేపర్లకు కాకుండా కేవలం 6 పేపర్లకు నిర్వహిస్తే వారు ఒత్తిడికి గురి కాకుండా ఉండే అవకాశం ఉంటుందని .. కాబట్టి పరీక్ష పేపర్లను 11 నుంచి 6కి తగ్గిస్తే విద్యార్థులకు ఉపయోగం జరుగుతుందని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించింది. ప్రతిపాదనలను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం 10వ తరగతి విద్యార్థులకు ఇకపై 6 పేపర్లకే పరీక్షలను నిర్వహించాలని నిర్ణయించింది. అయితే ఇందుకు సంబంధించి అధికారిక ఉత్తర్వులను ప్రభుత్వం విడుదల చేయాలి కాబట్టి.. త్వరలోనే వీటికి సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వం విడుదల చేయనుంది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో రాష్ట్రంలో ప్రతి ఏడాది ఎస్ఎస్‌సీ పరీక్షలకు హాజరయ్యే సుమారు 5 లక్షల మంది విద్యార్థులు ఇకపై వార్షిక పరీక్షల కోసం 11 రోజులు కాకుండా కేవలం 6 రోజుల్లో ముగించుకోనున్నారు.

## ఉత్తర హైదరాబాద్ కోసం ప్రాపర్టీ షో




**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** ఉత్తర హైదరాబాద్ కోసం దేశంలోనే రియల్ ఎస్టేట్ డెవలపర్లతో కూడిన అత్యున్నత సంస్థ కాన్ఫిడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా (క్రెడాయ్) నప్రోపర్టీ షోను నిర్వహి స్తోంది. హైదరాబాద్ కోసం కొంపల్లిలోని ఆస్పియస్ కన్వెన్షన్ సెంటర్ వద్ద నవంబర్ 5, 6 తేదీల్లో ఈ హైదరాబాద్ ప్రోపర్టీ షోను నిర్వహిస్తున్నట్లు క్రెడాయ్ హైదరాబాద్ నాయకత్వ బృందం అధ్యక్షులు పి రామకృష్ణారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ తెలివైన, చురుకైన పరిపాలన కారణంగా హైదరాబాద్ నగర వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి, పరిశ్రమల అభివృద్ధి చెందుతున్న కారణంగా గృహ, వాణిజ్య రియల్ ఎస్టేట్‌కు డిమాండ్ గణనీయంగా పెరిగిందన్నారు. ఉత్తర హైదరాబాద్‌పై దృష్టి సారించి నిర్వహిస్తోన్న మొట్టమొదటి ప్రోపర్టీ షో ఇదని చెప్పారు. ఈ ప్రోపర్టీ షోలో అత్యుత్తమ ప్రాజెక్టులు ఉంటాయని, వీటిలో అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లు, విల్లాలు, ఫ్లాట్స్, కమర్షియల ప్రాంగణాలు ఉంటాయని తెలిపారు. బాలానగర్, కొంపల్లి, షామీర్‌పేట్, అల్వాల్, మేడ్చల్, పటాన్‌చెర్వు తదితర ప్రాంతాల్లోని ప్రోపర్టీలు అన్నింటినీ ఒకే గూటి కింద కనపించనున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పుడు గ్రిడ్ పాలసీని విడుదల చేసిందని, తద్వారా నగరమంతా వృద్ధికి భరోసా అందిస్తోందన్నారు. ఫలితంగా ఎన్నో కంపెనీలు తమ యూనిట్లను పారిశ్రామిక పార్కుల్లో పెడుతున్నాయని చెప్పారు. టీఎస్ ఐపాస్ కింద పరిశ్రమలకు, టీఎస్ బీ పాస్ కింద ప్రాజెక్టులకు వేగవంతమైన అనుమతుల యంత్రాంగం ఉండడం వల్ల వృద్ధికి తగిన ప్రోత్సాహంతోపాటు, ఉపాధి అవకాశాలు కలుగుతున్నాయని వివరించారు. జనరల్ సెక్రటరీ వి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ పరిశ్రమలు, ఐటీ, మెడికల్, వేర్ హౌసింగ్ తదితర పరిశ్రమల కోసం ప్రభుత్వం ప్రత్యేక జోన్లగా అభివృద్ధి చేస్తోందన్నారు. ఇది ప్రతిభావంతులను ఆకర్షించడంతోపాటు, హైదరా బాద్‌లో రియల్ ఎస్టేట్ రంగానికి డిమాండ్‌ను పెంచుతోందని తెలిపారు. ఈ కారణంగానే నార్త్ హైదరాబాద్ ప్రోపర్టీ షోకు ప్రణాళిక చేసినట్లు వెల్లడించారు. ఇక్కడ ధరలు అందుబాటులోనే ఉన్నాయని, గృహ కొనుగోలుదారులు అతి తక్కువ ధరల ప్రయోజనం పొందవచ్చున్నారు.



గురువారం మునుగోడులో నామినేషన్ దాఖలు చేస్తున్న టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

# నేను భారతీయ ముస్లింని.. చైనా ముస్లింను కాను!

## జమ్ముకాశ్మీర్ మాజీ సిఎం ఫరూక్ అబ్దుల్లా ఉద్వేగం

**ముంబయి, అక్టోబరు 13:** దేశంలో ముస్లింలపట్ల అనుసరిస్తున్న వైఖరిపై జమ్ముకాశ్మీర్ మాజీ సిఎం, కేంద్రమాజీ మంత్రి ఫరూక్ అబ్దుల్లా కేంద్రంపై అసహనం వ్యక్తంచేసారు. మేం భారత్‌లోనే ఉన్నామని, భారత్‌ను సమైక్యంగా నిలిపేందుకే కట్టుబడి ఉన్నామని, కాశ్మీర్‌నుంచి కన్యాకుమారి వరకూ ఏకైక దేశంగా నిలవాలన్నదే తమ అభిమతమని, నేను ముస్లింనే నని భారతీయ ముస్లింనని, చైనా ముస్లింను కాదని అబ్దుల్లా పేర్కొన్నారు. ఎన్‌సిపి నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ దేశంలో ముస్లింలపట్ల కేంద్రం అనుసరిస్తున్న వైఖరిపై ఆయన మండిపడ్డారు. ఎన్‌సిపి సీనియర్‌నేత చగన్‌భుజ్‌బల్ 75వ పుట్టినరోజు సందర్భంగా ఎన్‌సిపి ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

# మునుగోడు ఓటర్ల జాబితాపై స్టేకు తిరస్కృతి

## నివేదిక సమర్పించాలని ఎస్ఇసికి హైకోర్టు ఆదేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 13:** మునుగోడు ఉప ఎన్నిక ఓటర్ల జాబితాపై దాఖలైన పిటీషన్‌పై ఉన్నత న్యాయస్థానం గురువారం విచారణ చేపట్టింది. వాదనలు విన్న ధర్మాసనం మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా నమోదైన ఓటర్ల జాబితా నివేదికను సమర్పించాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. కాగా, ఓటర్ల జాబితాను శుక్రవారం విడుదల చేయనున్న నేపథ్యంలో ఓటర్ల జాబితా ప్రచురణపై స్టే ఇచ్చేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. పిటీషనర్ తరఫున న్యాయవాది రచనారెడ్డి వాదనలు వినిపించారు. ఉప ఎన్నిక నేపథ్యంలో మునుగోడు నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో భారీగా ఓటర్ల నమోదు ప్రక్రియ జరిగింది. నిబంధనలకు విరుద్ధంగా ఓటర్ల నమోదు చేప్టారని, ఫార్మ్6 ప్రకారం కొత్తగా దాదాపు 25వేల ఓట్లు నమోదయ్యాయని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఎన్నికల సంఘం తరఫున అవినాశ్ దేశాయ్ వాదనలు వినిపించారు. తుది ఓటర్ల జాబితాను ఇంకా ఎన్నికల కమిషన్ ప్రకటించలేదని, ప్రతి సంవత్సరం కొత్త ఓటర్లు నమోదు చేసుకుంటారని, 2021 వరకు 2.22 లక్షల ఓట్లు ఉన్నాయని తెలిపారు.

# ప్రపంచ ఉగ్రవాదానికి కేంద్రంగా పాకిస్థాన్

## పొరుగు దేశాలతో సత్సంబంధాలనే కోరుకుంటున్నాం: భారత్ స్పష్టీకరణ

**ఆస్తానా, అక్టోబరు 13 :** అంతర్జాతీయ వేదికలపై పదేపదే కాశ్మీర్ అంశాన్ని ప్రస్తావిస్తున్న పాకిస్థాన్‌కు భారత్ మరోసారి గట్టి కౌంటరిచ్చింది. పాకిస్థాన్ తన దేశంలోని మైనార్టీలపై జరుగుతున్న దాడుల పట్ల కళ్లు మూసుకుపోయినట్లుగా వ్యవహరిస్తోందని భారత్ ఆగ్రహం వ్యక్తం చేసింది. గురువారం కజికిస్తాన్ రాజధాని ఆస్తానాలో జరిగిన కాన్ఫరెన్స్ ఆన్ ఇంటరాక్షన్ అండ్ కాన్ఫిడెన్స్ బిల్డింగ్ మెజర్స్ (సిఐసిఎ) ఆరో సదస్సులో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ జమ్మూకాశ్మీర్ అంశాన్ని ప్రస్తావించడంపై భారత విదేశాంగశాఖ సహాయమంత్రి మీనాక్షి లేఖి తీవ్ర అభ్యంతరం వ్యక్తపరిచారు. కాశ్మీర్ గురించి మాట్లాడే అధికారం పాకిస్థాన్‌కు లేదన్నారు. సిఐసిఎ వేదికను భారత్‌కు వ్యతిరేకంగా పాక్ ఉపయోగించుకోవాల నుకోవడం సరైంది కాదన్నారు. ప్రపంచ ఉగ్రవాదానికి పాకిస్థాన్ కేంద్రంగా ఉన్నదని, భారత్ వ్యతిరేక ఉగ్ర కార్యకలాపాలు అక్కడి నుంచి కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. తక్షణమే భారత సరిహద్దుల్లో ఉగ్రవాద కార్యకలాపాలు నిలిపివేయాలని, ఉగ్రవాదులకు మౌలిక సదుపాయాలు కల్పించడాన్ని మానుకోవాలని డిమాండ్ చేశారు. పలు దేశాల నేతలు పాల్గొన్న ఆ సదస్సులో లేఖీ మాట్లాడుతూ.. పాకిస్థాన్‌సహా అన్ని పొరుగు దేశాలతో భారత్ సాధారణ సంబంధాలనే కోరుకుంటుందన్నారు. అయితే, పాకిస్థాన్ తన భూభాగాన్ని ఉగ్రవాదుల కోసం వినియోగించకుండా, భారత్‌తో చర్చలకు సానుకూల వాతావరణాన్ని సృష్టించాలని సూచించారు.

**PUBLIC NOTICE**

The General Public hereby informed that **SEETHA.M W/o K.SEETHARAM**, aged about 39 years, Occ: House Wife, H.No.13-6-250/3/5/3/A/1, Jafar Guda, Karwan, Asif Nagar, Kulsumpura, Hyderabad., has approached the Shriram City Union Finance Ltd., Ameerpet Branch, Hyderabad., by put her document by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections, Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned **SEETHA.M W/o K. SEETHARAM**, and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the Part and Parcel of the Open Plot bearing Nos. 85 & 86, in Survey Nos. 385/A, 385/AA, 385/E, 385/EE, and 385/Ru, admeasuring an Extent of 200 Sq.Yds., (i.e, each Plot admeasuring 100 Sq.Yds., within one boundary), Situated at "Thoyaja Enclave-XI" Kancharam Village, Yadagirigutta Mandal, Yadadri Bhongir District., and bounded by: North: Plot No.87, South: Plot No.84, East: 20' Wide Road, West: Plot No.117 & 118.

**Sd/- R. VENKATESHWAR RAO**
**Advocate**
# 5-3-29, Near Ramalayam Temple, Kukatpally, Hyderabad-72.
Cell: **9391093566, 8519985749.**

# మునుగోడులో 25వేల నకిలీ ఓటర్ల నమోదు

- కేంద్ర ఎన్నికల సంఘానికి టిఆర్ఎస్‌పై ఫిర్యాదు చేసాం
- బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్‌చుగ్



**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మునుగోడులో జరగనున్న ఉప ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ 25వేల నకిలీ ఓటర్లను నమోదు చేసిందని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఇంచార్జ్‌న తరుణ్‌చుగ్ అన్నారు. ఈ మేరకు మునుగోడు ఉప ఎన్నికలపై బిజెపి నేతలు ఎన్నికల కమిషనర్‌ను ఫిర్యాదు చేశారు. ఎన్నికల కమిషనర్‌ను కలిసిన వారిలో మాజీ శాసనమండలి సభ్యులు రాంచందర్‌రావు, మరో నేత మురళీధర్‌లు సైతం ఉన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మునుగోడు మాజీ శాసనమండలి సభ్యులు రాంచందర్‌రావు, మరో నేత మురళీధర్‌లు సైతం ఉన్నారు. మునుగోడు ఉపఎన్నికల్లో టిఆర్ఎస్ 25వేల నకిలీ ఓటర్లను నమోదు చేసింది. ఈ విషయంలో కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసామన్నారు. గతంలో ఉప ఎన్నికల్లో 2000 ఓట్ల కంటే ఎక్కువగా నమోదు కాలేదన్నారు.

కానీ ఈ ఉప ఎన్నికల్లో భారీగా నకిలీ ఓటర్లను నమోదు చేశారన్నారు. నకిలీ ఓటర్లను తొలగించాలని కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశామన్నారు. మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మోహరించారన్నారు. గత నాలుగేళ్ల నుంచి పోలీసులు రెవెన్యూ అధికారులు ఉన్నారన్నారు. వారిని బదిలీచేయాలని ఎన్నికల సంఘాన్ని కోరామన్నారు. మంత్రులు సెక్రటరీలను తీసుకువచ్చి అక్కడి నుంచి ప్రభుత్వాన్ని నడుపుతున్నారు, అధికారులు భయపడుతున్నారన్నారు. తప్పకుండా ఎన్నికల కమిషన్ దీనిపై విచారణ జరుపుతుందని హామి ఇచ్చారన్నారు. కేంద్రబలగాలను, ఎన్నికల పరిశీలకులకు మునుగోడు పంపాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరామన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ సచివాలయాన్ని తరలించారు, ముఖ్యమంత్రి కార్యాలయాన్ని మునుగోడులో పెట్టారన్నారు. పోలీసు, రెవెన్యూ అధికారులను అడ్డంపెట్టుకుని కెసిఆర్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందన్నారు. మునుగోడులో తప్పకుండా బిజెపి గెలుస్తుందన్నారు.

## మునుగోడులో కాంగ్రెస్ అభ్యర్థి గెలవకుండా

# రెచ్చగొడుతున్న టిఆర్ఎస్, బిజెపి

- కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** టిఆర్ఎస్, బిజెపి మునుగోడు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలవకుండా ఆ రెండు పార్టీ మధ్య చర్చ ఉండేలా ప్రజలను రెచ్చగొడుతున్నాయని కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. గురువారం గాంధీభవన్‌లో మీడియాతో చిట్ చాట్ చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి స్రవంతి గెలవకుండా మునుగోడులో రాజకీయ కుట్ర జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంత కాలం రాష్ట్రంలో మునుగోడుతో పాటు నల్గొండ ప్రజలకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన చరిత్ర కాంగ్రెస్‌కు ఉందన్నారు. అదికూడా పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి నాయకత్వంలోనే జరిగిందన్నారు. టిఆర్ఎస్, బిజెపి వ్యూహాత్మకంగా రాజకీయ కలయికతో కాంగ్రెస్ మొదటి స్థానంలో గెలవద్దని, రెండో స్థానంలో కూడా రావోద్దని టిఆర్ఎస్, బిజెపి ఒకరిపై ఒకరు దూషనలు చేసుకుంటున్నారు. ఇది మునుగోడు ఓటర్లు గమనించాలన్నారు. ఒక సమస్య పరిష్కారం విషయంలో కాంగ్రెస్‌కు ఉన్న కమిట్‌మెంట్ టిఆర్ఎస్, బిజెపిలకు ఉండదు అన్నారు. మునుగోడులో కాంగ్రెస్‌ని గెలిపిస్తే రానున్న కాలంలో రాష్ట్ర ప్రజలకు మేలు చేసిన వారమవుతామన్నారు. ఒక రైతుకి సంవత్సరానికి ఒక ఎకరంపై ఇచ్చే రూ.10వేల రైతుబంధుతో ఆ కుటుంబం బతకదన్నారు. రైతులకు గిట్టుబాటు ధర పంట నష్టపరిహారం, ఆర్థిక సహకారం అందిస్తేనే రైతు కుటుంబం సంతోషంగా ఉంటుందన్నారు.

ఇలాంటి పని కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం అన్నారు. సోనియా, రాహుల్‌గాంధీ నాయకత్వంలో ఒక మాట ఇస్తే నిలబెట్టుకునే కుటుంబం కాంగ్రెస్ మాత్రమే ఇది ప్రజలు గమనించాలన్నారు. బిజెపి మతంతో రెచ్చగొడుతుందన్నారు. మునుగోడు ప్రజలు ఆలోచన చేయాలన్నారు. పది రోజుల సంతోషంతో సంతప్తి పడతారో, భవిష్యత్తు అభివృద్ధికి దోహదపడతారో మీ ఇష్టం అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి గెలిస్తే నిరంతరం సంతోషం వచ్చే పరిస్థితులు వస్తాయన్నారు. డబ్బులు ఎవరు ఇచ్చినా, మీ డబ్బే తీసుకోండి, కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలన్నారు.

# నవంబర్ 1 నుంచి 7 వరకు ఎస్ఎ-1 పరీక్షలు

## 1 నుంచి 10వ తరగతి విద్యార్థులకు నిర్వహణ

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త :** రాష్ట్రంలో 1వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు నవంబర్ 1 నుంచి 7 వరకు సమ్మెటీవ్ అసెస్‌మెంట్(ఎస్ఏ)-1 పరీక్షలను నిర్వహించనున్నారు. 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు .. 6, 7 తరగతుల వారికి ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు .. 8, 9 తరగతుల వారికి మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4.45 గంటల వరకు.. 10వ తరగతి విద్యార్థులకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలను నిర్వహించనున్నట్లు పాఠశాల విద్య డైరక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. 10వ తరగతి విద్యార్థులకు ఎస్ఏ-1 పరీక్షలను కేవలం 6 పేపర్లకే నిర్వహించనున్నట్లు ఉత్తర్వులో పేర్కొన్నారు. అయితే అకడమిక్ క్యాలెండర్ ప్రకటించిన సమయంలో పూర్తి సిలబస్‌ను కొనసాగిస్తామని ప్రకటించిన నేపథ్యంలో రాష్ట్రంలోని 9, 10వ తరగతి విద్యార్థులకు గతంలో మాదిరిగానే 11 పేపర్లు ఉంటాయని భావించిన జిల్లా విద్యా శాఖ అధికారులు అదేవిధంగా 11 పేపర్లకు సంబంధించిన టైం టేబుల్‌ను మంగళవారమే కొన్ని జిల్లాల డీఈవోలు జారీ చేశారు. ఎస్ఏ-1 పరీక్షలకు సంబంధించిన ఏర్పాట్లకు కనీసంగా 40 రోజులకు తగ్గకుండా సమయం పట్టే అవకాశం ఉటుందని ఉపాధ్యాయ సంఘాల నేతలు చెబుతున్నారు. ఎస్ఏ-1 పరీక్షల నిర్వహణకు ప్రశ్నాపత్రాల తయారీకి అధ్యాపకుల ఎంపిక.. వారు ప్రశ్నాపత్రాలను రూపొందించడం.. వాటిని ఫైనల్ చేయడం... వాటిలో డీఈవోల ఎంపిక.. తర్వాత ప్రశ్నాపత్రాలకు సంబంధించిన ప్రింటింగ్ చేయించడం.. ప్యాకింగ్.. జిల్లాలకు చేర్చడం.. జిల్లాల నుంచి మండలాలకు.. మండలాల నుంచి పాఠశాలలకు వెళ్లాల్సి ఉం టుం ది. ఈ మొత్తం ప్రాసెస్ చేయడానికి కనీసం 40 రోజుల సమయం పడుతుందని ఉపాధ్యాయ సంఘాలు చెబుతున్నాయి. పరీక్షల షెడ్యూల్‌ను అక్టోబర్ 12న ప్రకటించి.. నవంబర్ 1 నుంచి ప్రారంభించాలంటే .. పరీక్షల నిర్వహణకు కేవలం 19 రోజుల సమయం ఉంది. ఈ 19 రోజుల్లో ప్రశ్నాపత్రాలను రూపొం దించడం.. వాటి ప్రింటింగ్ చేయించడం సాధ్యం అవుతాయనే అనుమానాలు కలుగుతున్నాయి.

# నయన్ దంపతుల సరోగసీ వివాదంపై దర్యాప్తునకు ముగ్గురు సభ్యుల కమిటీ



**చెన్నై, అక్టోబరు 13:** సినీ జంట నయనతార, విఘ్నేశ్‌శివన్‌లు సరోగసీ విధానంలో కవలలకు జన్మనిచ్చారనే వివాదంలో తమిళనాడు ప్రభుత్వం సమగ్ర దర్యాప్తునకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ వ్యవహారంలో ఆ రాష్ట్ర ఆరోగ్యశాఖమంత్రి ఎం.సుబ్రమణియం స్పందించారు. సమగ్ర దర్యాప్తు జరిపి చర్యలు తీసుకుంటామన్నారు. దర్యాప్తు కోసం ముగ్గురు సభ్యుల కమిటీని కూడా ఏర్పాటు చేశారు. నయన్ పిల్లలు జన్మించిన ఆస్పత్రి నుంచి దర్యాప్తు ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది.

# అభిషేక్ సిబిఐ కస్టడీ పొడిగింపు

>> నోటీసులు ఇచ్చామని తెలిపారు. పిళ్లై తన ఇంట్లో ఏదో కార్యక్రమం ఉందని, వాళ్ల కూతురు హాస్పిటల్‌లో అడ్మిట్ అయిందని చెప్పారన్నారు. అభిషక్ కొన్ని విషయాలకు సమాధానాలు ఇవ్వటం లేదన్నారు. మరికొన్ని ఆధారాలు, పత్రాలు పరిశీలించాల్సి ఉందన్నారు. ఇదే కేసులో మొత్తా గౌతమ్‌ను విచారణ చేస్తున్నామని కోర్టుకు సిబిఐ అధికారులు తెలిపారు. అయితే అభిషేక్ తరఫు న్యాయవాది మాత్రం కస్టడీ పొడిగింపు పిటీషన్‌ను వ్యతిరేకించారు. రెండు రోజులుగా సిబిఐ అధికారులు ఎలాంటి విచారణ జరపలేదని అందుకే కస్టడీ పొడగించవద్దని, దర్యాప్తునకు అభిషేక్ పూర్తిగా సహకరిస్తారని న్యాయమూర్తికి విన్నవించారు.

ఇరుపక్షాల వాదనలు విన్న జడ్జి సిబిఐ అభ్యర్థన మేరకు మరో రెండు రోజుల పాటు కస్టడీ పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు అరుణ్ పిళ్లైతో అభిషేక్‌కు సంబంధాలున్నాయని, వీరిద్దరి మధ్య మనీ ట్రాన్సాక్షన్స్ జరిగాయని సిబిఐ న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. విచారణకు హాజరు కావాలని అరుణ్ పిళ్లైకు నోటీసులు ఇచ్చామని, అయితే ఆయన కూతురు హాస్పిటల్‌లో అడ్మిట్ అయినందున విచారణకు హాజరు కాలేదని చెప్పారు.

ఇదే కేసుకు సంబంధించి ముత్తా గౌతమ్‌ను సైతం ప్రశ్నిస్తున్నట్లు సిబిఐ అధికారులు కోర్టుకు తెలిపారు. ఢిల్లీ లిక్కర్ స్కాం ఆరోపణలు ఎదుర్కొంటున్న అభిషేక్ బోయిన్‌పల్లిని సోమవారం హైదరాబాద్‌లో అరెస్ట్ చేసిన సిబిఐ అధికారులు ఢిల్లీకి తరలించారు. కోర్టు అనుమతితో ఆయనను కస్టడీలోకి తీసుకున్న సిబిఐ అధికారులు లిక్కర్ స్కాంకు సంబంధించి వివిధ అంశాల గురించి ఆరా తీస్తున్నారు.

### ఇదివరకే 3 రోజుల రిమాండ్

ఢిల్లీ మద్యం కుంభకోణంలో మూడు రోజుల క్రితం అరెస్టయిన అభిషేక్ బోయిన్‌పల్లిని ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో సిబిఐ హాజరుపరిచింది. అభిషేక్ బోయినపల్లిని ఐదు రోజుల రిమాండ్ ఇవ్వాలని కోరగా... సిబిఐ కోర్టు మూడు రోజుల రిమాండ్ ఇచ్చింది. అభిషేక్ బోయినపల్లిపై ఇండోస్పిరిట్ ఖాతాల నుంచి రూ.3.85 కోట్లు అభిషేక్ ఖాతాలో చేరాయని ఆరోపణలు వచ్చాయి. నగదు బదిలీపై అభిషేక్ ఎలాంటి పత్రాలు చూపించలేదని సిబిఐ ఆరోపించింది. 2-3 ఖాతాల ద్వారా అభిషేక్ ఖాతాలోకి నిధులు వచ్చాయని సిబిఐ పేర్కొంది. డబ్బును అభిషేక్ వివిధ కంపెనీల్లో పెట్టుబడిగా పెట్టి షేర్లు కొన్నారని సిబిఐ వెల్లడించింది.

### ఓన్లీ మచ్ లౌడర్ సంస్థ మాజీ సిఇఒసైతం

ఇప్పటికే ఈ కేసులో ఓన్లీ మచ్ లౌడర్ సంస్థ మాజీ సీఈవో విజయ్ నాయర్‌ను సిబిఐ అరెస్ట్ చేసింది. విజయ్ నాయర్ తర్వాత హైదరాబాద్‌కు చెందిన అభిషేక్ బోయినపల్లిని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరిచింది. అయితే అభిషేక్ బోయిన్‌పల్లిని ఎక్కడ అరెస్ట్ చేశారు. అనే విషయాలను సిబిఐ గోప్యంగా ఉంచింది. ఢిల్లీ మద్యం కుంభకోణంలో సిబిఐ 15 మందిని నిందితులుగా పేర్కొంటూ... మరికొందరు అధికారులు, ప్రైవేటు వ్యక్తులు ఉన్నారని ఎఫ్ఐఆర్ దాఖలు చేసింది.

అనంతరం పలు మార్లు ఢిల్లీ, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, పంజాబ్ రాష్ట్రాల్లో సోదాలు నిర్వహించి వ్యక్తులను ప్రశ్నించింది. మరికొందరిని ఢిల్లీ కేంద్ర కార్యాలయానికి పిలిపించి విచారణ చేపట్టింది. తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు రాజకీయ నేతలు, వారి అనుచరులు ఉన్నట్లు సిబిఐ పేర్కొంది.

**PUBLIC NOTICE**

The General Public is hereby informed that our client M/s. Shriram City Union Finance Limited, Bhongir Branch, Yadadri-Bhongir District is dealing with financing business. In the course of business, **Sri Biyyapu Yallesh S/o Narsaiah,** aged about 29 years, Occupation: Driver, R/o H.No.3-94/1, Chada Village, Motakondur Mandal, Yadadri-Bhongir District, has approached our client for trade finance and accepted to deposit his title deeds in the respect of the property **SCHEDULE OF PROPERTY:-** All that the Portion of House bearing No.3-94, in Gramakantam, admeasuring 138 square yards or 115.36 square meters (out of 276 square yards), having a RCC Plinth area of 549 square feet (out of 1098 square feet), Situated at Chada Village and Grampanchayat, Motakondur Mandal, Yadadri-Bhongir District and bounded by: North: House of Pangarekka Sailu, South: Portion of H.No.3-94, East: G.P.Road, West: G.P.Road, as security for he loan availed by him. If any person or persons having any claim or interest in the above property may approach the undersigned within seven days from the date of this publication or else our client will proceed with the transaction.

**M. VANAMA RAJU**
**ADVOCATE**
**HYDERABAD**
**Mobile No.9963874156**

**PUBLIC NOTICE**

The General Public is hereby informed that our client M/s. Shriram City Union Finance Limited, Bhongir Branch, Yadadri-Bhongir District is dealing with financing business. In the course of business, **Sri Boina Ramesh S/o Narsimha,** aged about 37 years, Occupation: Pvt. Employee, R/o H.No.2-53-2, Indriyala Village, Bhoodanpochampally Mandal, Yadadri-Bhongir District, has approached our client for trade finance and accepted to deposit his title deeds in the respect of the property **SCHEDULE OF PROPERTY:-** All that the House No.2-57, (Consisting of One Hall, Two Bed Rooms, Kitchen & Open Yard), admeasuring an extent of 172 square yards or its equivalent to 143.7 square meters, Situated at Indriyala Village and Grampanchayat, Bhoodan Pochampally Mandal, Yadadri-Bhongir Disticrt and bounded by: North: House of Boini Kanakaiah, South: House of Boini Venkatesh, East: C.C.Road, West: House of Late Boini Lakshmaiah, as security for he loan availed by him. If any person or persons having any claim or interest in the above property may approach the undersigned within seven days from the date of this publication or else our client will proceed with the transaction.

**M. VANAMA RAJU**
**ADVOCATE**
**HYDERABAD**
**Mobile No.9963874156**

**PUBLIC NOTICE**

The General Public is hereby informed that our client M/s. Shriram City Union Finance Limited, Bhongir Branch, Yadadri-Bhongir District is dealing with financing business. In the course of business, **Smt. Kadamanchi Poshamma W/o Chandraiah,** aged about 46 years, Occupation: Housewife, R/o H.No. 6-46, Muthireddygudem Village, Motakondur Mandal, Yadadri-Bhongir District, has approached our client for trade finance and accepted to deposit her title deeds in the respect of the property **SCHEDULE OF PROPERTY:-** All that the part and parcel of the House bearing Door No.6-46, admeasuring an extent of 227 square yards or its equivalent to 189.79 square meters, with RCC Roof Plinth area 512 square feet, Situated at Muthireddygudem Village and Grampanchayat, H/o Chada Village, Motakondur Mandal, Yadadri-Bhongir Disticrt and bounded by: North: 18" Wide Road, South: House of Kallem Yadagiri, East: House of Rajamenu Jangaiah, West: House of Kadamanchi Laxmaiah, as security for the loan availed by her. If any person or persons having any claim or interest in the above property may approach the undersigned within seven days from the date of this publication or else our client will proceed with the transaction.

**M. VANAMA RAJU**
**ADVOCATE**
**HYDERABAD**
**Mobile No.9963874156**

# కొన్ని కేసులు నమోదైనా.. కఠిన ఆంక్షలు

## లాక్‌డౌన్ భయం గుప్పిట్లో షాంఘై

**షాంఘై, అక్టోబరు 13 :** చైనాలో కరోనా కేసులు కొద్ది సంఖ్యలో నమోదవుతున్నా.. అక్కడి కమ్యూనిస్ట్ ప్రభుత్వం అనుసరిస్తున్న జీరో కొవిడ్ విధానం ఆ దేశ ప్రజలకు ఇబ్బందికరంగా మారింది. పదుల సంఖ్యలో మాత్రమే కేసులు నమోదైనా.. కఠిన ఆంక్షలు విధిస్తున్నారు. తాజాగా



షాంఘై నగరంలో కొవిడ్ కేసులు మూడు నెలల గరిష్ఠానికి చేరాయి. బుధవారం అక్కడ 47 కేసులు నమోదయ్యాయి. దాంతో, అక్కడి యంత్రాంగం ప్రభావిత ప్రాంతాల్లోని పాఠశాలలు, సినిమాహాళ్లు, జిమ్ కేంద్రాలు, బార్లు మూసివేసింది. కొన్ని నెలల క్రితం షాంఘైలో కఠిన లాక్‌డౌన్ ఆంక్షలు విధించారు. ఆ సమయంలో అక్కడి ప్రజలు ఆహారం, కనీస సదుపాయాలు అందక తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. దాంతో, మరోసారి వారిని లాక్‌డౌన్ భయం వెంటాడుతోంది. రాజధాని నగరం బీజింగ్‌లోనూ కొత్తగా 18 కేసులు నమోదయ్యాయి. ఆదివారం నుంచి కమ్యూనిస్టు పార్టీ మహాసభలు ఈ నగరంలో జరగనున్నాయి. ఐదేళ్లకోసారి జరిగే మహాసభల వేళ కొవిడ్ కేసులు పెరగడం పట్ల మహాసభలకు హాజరయ్యే డెలిగేట్లు ఆందోళన చెందుతున్నారు. వారంరోజులపాటు జరిగే ఈ సమావేశాల్లోనే షిజిన్‌పింగ్(69) మూడోసారి అధ్యక్ష పదవి చేపట్టేందుకు ఓటింగ్ నిర్వహించనున్నారు.

## కేరళ నరబలి కేసులో కొత్త విషయాలు..

# సహనిందితుడిని హత్యగావించేందుకు మాంత్రికుడు షఫీ కుట్ర?

**కొచి, అక్టోబరు 13 :** కేరళ నరబలి కేసులో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇద్దరు మహిళల్ని బలితీసుకున్న ఈ కేసులో ప్రధాన నిందితుడు మాంత్రికుడు రషీద్ అలియాస్ మహ్మద్ షఫీ, తన సహ నిందితుడైన భగవల్‌సింగ్‌ను హత్యగావించేందుకు కూడా కుట్ర చేసినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అందుకు కారణంగా సింగ్ భార్య లైలాతో షఫీకి సాన్నిహిత్యం ఉన్నట్లు అనుమానాలున్నాయి. తమకు అడ్డు లేకుండా చేయడానికి ఇద్దరూ కుట్ర పన్నారని, సింగ్ హత్యానంతరం సహజీవనానికి ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. దాంతో, ఆ కోణంలోనూ విచారణ జరుపుతున్నారు. కేరళలోని ఎలంతూర్‌లో ఇద్దరు మహిళలను హతమార్చి, వారి శరీర భాగాలను వండుకుతిన్నారన్న ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ కేసులో షఫీ మొదటి నిందితుడు కాగా, భగవల్‌సింగ్ రెండో నిందితుడు, సింగ్ భార్య లైలా మూడో నిందితురాలు. పద్మ, రోస్లిన్ అనే మహిళలను వీరు ముగ్గురూ కలిసి బలి ఇచ్చారు. షఫీ సూచనమేరకు పద్మను 5 ముక్కలుగా, రోస్లిన్‌ను 56 ముక్కలుగా చేశారు. ఆ శరీరభాగాల్లోని కొన్నింటిని ముగ్గురూ కలిసి వండుకుతిన్నారు. సిసిటివి ఫుటేజ్, సెల్‌ఫోన్ టవర్ లొకేషన్స్ ఆధారంగా నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ నిందితులు మరికొందరిని బలి ఇవ్వడానికి సిద్ధమైనట్లు పోలీసుల విచారణలో తేలింది. నరబలి ఇవ్వడం ద్వారా ఆర్థిక లాభం చేకూరుతుందని షఫీ నమ్మబలకడం వల్లే తామీ నేరానికి పాల్పడ్డట్లు భగవల్‌సింగ్, లైలా దంపతులు పోలీసులకు వివరించారు. నరబలుల వెనుక ఇంకా ఏవైనా ఉద్దేశాలున్నాయా..? అనే కోణంలోనూ పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. ఇప్పటికే షఫీపై నమోదైన కేసుల ఆధారంగా అతడికి వికృత లైంగిక చేష్టలకు పాల్పడే అలవాటున్నట్లు పోలీసులు గర్తించారు.

ఇప్పటికే ఓ హత్యసహా పలు కేసుల్లో షఫీ నిందితుడిగా ఉన్నాడు. ఓ మహిళను తీవ్రంగా గాయపరిచిన కేసులో గతేడాది బెయిల్‌పై విడుదలయ్యాడని పోలీసులు తెలిపారు. షఫీ ఆరోతరగతి వరకే చదివినప్పటికీ ఫేస్‌బుక్ ఖాతాలను నిర్వహిస్తున్నట్లు పోలీసులు గర్తించారు. శ్రీదేవి అనే పేరుతోనూ ఓ ఖాతా నిర్వహిస్తున్నాడని, దాని ద్వారానే భగవల్‌సింగ్‌ను తన లైన్‌లోకి తెచ్చుకున్నాడని పోలీసులు తెలిపారు. వీరిద్దరి మధ్యా 2018లో పరిచయం ఏర్పడింది. ఈ కేసులో ముగ్గురు నిందితులను బుధవారం ఎర్నాకులం జిల్లా సెషన్స్ కోర్టులో హాజరు పరచగా..ఈ నెల 26 వరకు జ్యుడిషియల్ కస్టడీ విధించింది.

# ఓటుహక్కు వినియోగంపై పిసిసిలకు మిస్త్రీ ఆదేశాలు

## స్వరాష్ట్రం, ఎఐసిసిల్లో కూడా ఓటుహక్కు సౌలభ్యం

**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న అధ్యక్ష ఎన్నికల్లో పారదర్శకతను కొనసాగించేందుకు ఎన్నికల కమిటి నిష్పక్షపాతంగా వ్యవహరిస్తుందని ఎన్నికల అధికారి మధుసూదన్‌మిస్త్రీ పేర్కొన్నారు. ఎఐసిసి ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర ఇన్‌ఛార్జిలు, కార్యదర్శులు, జాయింట్‌సెక్రటరీలు అందరూ పార్టీ అధ్యక్ష ఎన్నికల్లో తమ సొంత రాష్ట్రంలోకానీ లేదా న్యూఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో ఓటువేయాలనిమిస్త్రీ ఆదేశాలు జారీచేసారు. కేంద్ర ఎన్నికల అథారిటీఛైర్మన్‌గా మిస్త్రీ తన ప్రకటనలో పార్టీ కీలకప్రతినిధులు అందరూ వారి సొంతరాష్ట్రంలోకానీ లేదా పార్టీకేంద్ర కార్యాలయంలోకానీ ఓటు వేయవచ్చన్నారు. వారి ఓట్లను స్వరాష్ట్రంలోకానీ లేదా ఎఐసిసి కార్యాలయంలో కాని ఓటువేయవచ్చని మిస్త్రీ అన్ని పిసిసిలకు రాష్ట్రాల కమిటీలకు సర్క్యులర్లు పంపించారు.

# మునుగోడు ఉపఎన్నికల పోరునుంచి తప్పుకున్న టిడిపి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 13:** మునుగోడు ఉప ఎన్నికకు సంబంధించి తెలుగుదేశం పార్టీ(టిడిపి) గురువారం కీలక ప్రకటన చేసింది. మునుగోడు ఉప ఎన్నికలకు దూరంగా ఉండాలని ఆ పార్టీ తెలంగాణ శాఖ (టిటిడిపి) నిర్ణయించింది. ఈ మేరకు టీటిడిపి రాష్ట్ర అధ్యక్షుడు బక్కని నర్సింహులు గురువారం అధికారికంగా ఓ ప్రకటనను విడుదల చేశారు. మునుగోడు ఉప ఎన్నికలో పోటీ చేయడం కంటే కూడా నియోజకవర్గంలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపైనే దృష్టి సారించాలని నిర్ణయించినట్లు ఆయన చెప్పుకొచ్చారు.

తెలంగాణ ప్రభుత్వం
మిషన్ భగీరథ విభాగం
సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం, మిషన్ భగీరథ సర్కిల్, మహబూబ్‌నగర్
**ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన**

క్ర.సం.1. టెండర్ ప్రకటన నం. మరియు తేదీ: నం: T1/టెండర్/05/2022-23, తేది: 12/10/2022. పనిపేరు: నాగర్ కర్నూలు జిల్లా, అచ్చంపేట మండలం, ఉమామహేశ్వరమ్ గ్రామం వద్ద ఫారెస్ట్ చెక్ పోస్ట్ దగ్గర ప్రతిపాదిత సంప్ నుండి పైప్‌లైన్ వేయుట మరియు 40 కెఎల్ సామర్థ్యమైన సీట్ సంప్ నిర్మాణం. అంచనా ధర (రూ.లక్షలలో) 16.00. గ్రాంట్: జిల్లా, మినరల్ ఫండ్ పథకం కాల్ సంఖ్య: 1వ పిలుపు. ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్‌లో టెండర్ డాక్యుమెంట్‌ల లభ్యత: 20.10.2022 నుండి 03.11.2022 మ.3.00గం. వరకు. టెండర్‌ల స్వీకరణ : 03.11.2022 సా.5.00గం. వద్ద. టెండర్లు తెరచు తేదీ: 04.11.2022 ఉ.11.00గం.తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారం నుండి పొందవచ్చును.

సం/-. సూపరింటెండింగ్ ఇంజనీర్, మిషన్ భగీరథ: మహబూబ్‌నగర్.
DIPR.No.1888-DP/CL/Advt/1/2022-23 తేదీ: 13.10.2022

**నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్**
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
జోనల్ కార్యాలయం: 3-6-666, బార్వేల్ ఛాంబర్స్, వీధినెం.10, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029, తెలంగాణ రాష్ట్రం. ఫోన్ నెం.040-29701389. మొబైల్: 8885002445.

**నిర్వహణ మరియు రవాణా కాంట్రాక్టర్ల నియామకం కోసం టెండరు ఆహ్వాన ప్రకటన (ఇ-టెండరు)**

M/s నేషనల్ ఫర్టిలైజర్స్ కార్పొరేషన్, పేరొందిన CPSU, NFL కోసం దిగువ తెలుపబడిన రేక్ పాయింట్ల వద్ద రెగ్యులర్ ప్రాతిపదికన 2 సం॥ల కాలానికిగాను నిర్వహణ మరియు రవాణా కాంట్రాక్టర్ల నియామకం జరపాలని ఆశిస్తున్నది. ప్రతీ రేక్ పాయింట్ టెండరు వివరాలను వెబ్‌సైట్:www.nationalfertilizers.com and http://etenders.gov.in/eprocure/app వద్ద వీక్షించి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.

| రాష్ట్రం | రేక్‌పాయింట్ | చివరి తేదీ |
| --- | --- | --- |
| తెలంగాణ | ఖమ్మం, వరంగల్ | 05.11.2022 |
| ఆంధ్రప్రదేశ్ | పడుగుపాడు, చీరాల | 05.11.2022 |
| ఆంధ్రప్రదేశ్ | ఒంగోలు, చిత్తూరు, విజయనగరం,శ్రీకాకుళంరోడ్ | 14.11.2022 |

ఇ-టెండరు మాత్రమే అంగీకరింపబడతాయి. ఒకవేళ, టెండరునకు సవరణ/చేర్పుగానీ ఉన్న పక్షంలో అట్టిది వెబ్‌సైట్లలో తెలుపబడతాయి.

జోనల్ మేనేజరు

# షూటింగ్ సిద్ధమవుతున్న సూపర్‌స్టార్...



సూపర్‌స్టార్ మహేష్‌బాబు తన కొత్త చిత్రం ఎస్‌ఎస్‌ఎంబి 28 షూటింగ్ నుంచి కొంత విరామం తీసుకున్న సంగతి తెలిసిందే. ఆయన మాతృమూర్తి మరణంతో షూటింగ్‌కు గ్యాప్ వచ్చింది. ఇపుడు తాజా సమాచారం ప్రకారం రానున్న వారం నుంచి సూపర్‌స్టార్ ఈసినిమాసెట్స్‌లోకి అడుగుపెట్టనున్నారని తెలిసింది.. ఈ తాజా షెడ్యూల్‌లో కుటుంబ సన్నివేశాలను చిత్రీకరించ నున్నారు.. అయతే ఈచిత్రానికి సంబంధించిన టైటిల్‌నుత్వరలోనే రివీల్ చేసే అవకాశం ఉందని తెలిసింది. ఈచిత్రంలో పూజాహెగ్డే హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈ షెడ్యూల్‌లో పూజాకూడ జాయిన్ అయ్యే అవకాశాలున్నాయని సమాచారం.. త్రివిక్రమ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్నన ఈచిత్రంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.. మహేష్-త్రివిక్రమ్ కాంబినేషన్ కావటం తో ఈచిత్రంపై అంచనాలు నెలకొన్నాయ.. హారిక అండ్ హాసినిఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈచిత్రానికి మ్యూజికల్ సెన్సేషన్ థమన్ సంగీతం అందిస్తున్నారు

# 'ఇండియన్ ఆఫ్ ది ఇయర్' పురస్కారం




దక్షిణాది స్టార్ హీరో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తాజాగా వరుసగా అల వైకుంఠపురములో, పుష్ప ది రైజ్ మూవీస్‌తో హీరోగా భారీ సక్సెస్‌ను అందుకున్నారు. అంతేకాదు నటుడిగా దేశవ్యాప్తంగా ఆడియెన్స్ నుంచి మంచిక్రేజ్ సొంతం చేసుకున్నారు.ఇక పుష్ప మూవీలో పుష్పరాజ్ పాత్రలో తన సహజ నటనతోప్రేక్షకాభిమనుల మనసు దోచి నేషనల్ వైడ్ మరింతగా పాపులారిటీని సొంతం చేసుకున్న అల్లు అర్జున్, ఇప్పటికే ఈ పాత్ర ద్వారా సైమా, ఫిల్మ్‌ఫేర్ అవార్డులు సొంతం చేసుకున్నారు.. ఇయితే తాజాగా ప్రముఖ మీడియా సంస్థ తరపున ఎంటర్‌టైన్‌మెంట్ జ్యూరీ కేటగిరీలో ఇండియా ఆఫ్ ది ఇయర్ 2022ను అవార్డు సొంతం చేసుకున్నారు.. కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ ఈ అవార్డును బన్నీకి మంగళవారంమే అందించారు. కాగా ఈ అవార్డును కోవిడ్ మహమ్మారిపై పోరాటం చేసిన వారియర్స్‌కు ఈచిత్రాన్ని అంకితం చేస్తున్నట్టు అల్లు అర్జున్‌పేర్కొన్నారు.

# 'గాడ్ ఫాదర్'కు అద్భుతమైన కలెక్షన్లు: నిర్మాత ఎన్వీ ప్రసాద్



ఇండియన్ చిత్ర పరిశ్రమలో ఇద్దరు మెగాస్టార్లు చిరంజీవి, సల్మాన్‌ఖాన్ కలిసి నటించి చిత్రం గాడ్ ఫాదర్.. మోహన్ రాజా దర్శకత్వం వహించారు.. తమన్ సంగీతం అందించారు. కొణిదెల సురేఖ సమర్పణలో కొణిదెల ప్రొడక్షన్స్, సూపర్‌గుడ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై అర్‌బిచౌదరి, ఎన్వీ ప్రసాద్ ఈచిత్రాన్ని గ్రాండ్‌గా నిర్మించారు.. ఈనెల 5న విడుదలైన ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకుంది.. ఈనేపథ్యంలో నిర్మాత ఎన్వీ ప్రసాద్ మీడియాతో మాట్లాడారు.

**ఈచిత్రం కలెక్షన్లు ఎలా ఉన్నాయి?**

ప్రేక్షకుల నుంచిట్రెమండస్ రెస్పాన్స్ వస్తోంది.. అన్ని చోట్ల అద్భుతమైన కలెక్షన్లు ఉన్నాయి.. సినిమాను ఎవరికీ అమ్మలేదు.. మేం సొంతంగా విడుదల చేశాం.. రెవెన్యూ చాలాస్ట్రాంగ్‌గా ఉంది.

**కలెక్షన్స్‌లో ఇంత భారీ నెంబర్స్ ఊహించారా;?**

కలెక్షన్స్ మేం ఊహించిన దానికంటే అద్భుతంగా ఉన్నాయి.. లూసీఫర్‌ను అందరూ చూశారు.. ఆసినిమాను రీమేక్ చేయటం ఒక సాహసం.. అలాంటి సినిమాని మార్పులు చేసి విజయం సాధించటం మామూలు విషయం కాదు.. ఓవర్సీస్‌తోపాటు హిందీ కలెక్షన్లు కూడ బలంగా ఉన్నాయి.. హిందీతో మొదటివారం పదికోట్లు రెవెన్యూ కలెక్ట్ చేయటం చిన్న విషయం కాదు.. తమిళనాడులో పొన్నియన్ సెల్వన్ అద్భుతంగా ఆడుతోంది.. అది వారి కల్చర్ మూవీకి గౌరవం ఇచ్చి అక్కడ గాడ్ ఫాదర్ రిలీజ్‌ను అపుకున్నాం.. అక్టోబర్ 14న గాడ్ ఫాదర్‌ను తమిళనాడులోరిలీజ్ చేస్తున్నాం.

**ఈచిత్రం విజయంపై చిరంజీవిని కలిసినపుడు ఏమన్నారు?**

సక్సెస్‌మీట్‌లో మేమందరం మాట్లాడాం.. సమిష్టి కృషితో సినిమా చేవాం.. చాలా సాహసతో కూడిన సినిమా ఇది.. ప్రేక్షకులకు కావాల్సిన వినోదం ఇచ్చాం... మేం ఊహించిన దానికంటే ఎక్కువ కలెక్షన్లు వస్తున్నాయి.. నిర్మాణ సంస్థగా చాలా ఆనందంగా ఉంది.. ఒక గొప్ప విజయం ఇచ్చిన తృప్తి మాలో ఉంది. గాడ్‌ఫాదర్ విజయం పట్ల మేం చాలా గర్వంగా ఫీలవుతున్నాం.. మా బ్యానర్‌కు మైల్‌స్టోన్ సినిమా.. ఇదే ఉత్తేజంతో రాబోయే రోజుల్లో మరిన్ని చిత్రాలు తీయటానికి ఆక్సిజన్‌లా పనిచేసింది.. యూనిట్ అంతా పడిన కష్టానికి తగినఫలితం ప్రేక్షకులు గొప్ప విజయం రూపంలోఇచ్చారు..

**చిరంజీవి సినిమాలంటే పాటలు, డ్యాన్సులు ఉంటాయి కదా..అవి లేకుండా మూవీ చేయటం రిస్క్ అన్పించలేదా?**

పాటలు, అద్భుతమైన డ్యాన్స్ అని తెలుగు సినిమాకు పరిచయం చేసింది చిరంజీవిగారు.. ఎంతోమంది అయన అడుగుజాడల్లో నడుస్తున్నారు..ఒక కొత్త తరహాలో చిరంజీవిగారిని చూపించాలని ఒక ఛేంజ్ ఓవర్ ఫిల్మ్‌చేశాం... దీనికి ప్రేక్షకులు ఆశీర్వదించారు.. .ఇది పెద్ద మార్పునకు సంకేతం..

**దర్శకుడు మోహన్‌రాజా గురించి?**

మోహన్‌రాజా చాలా హార్డ్ వర్క్ చేసి అద్భుతమైన మార్పులు చేశారు.. తమన్‌కూడ తన అద్భుతమైన సంగీతంతో సినిమాకు ఆరోప్రాణంగా నిలిచారు.

**టిక్కెట్ ధరలు పెంచకపోవటం కూడ కలిసొచ్చిందని భావిస్తున్నారా?**

టికెట్ ధరలు పెంచాలనే ఆలోచన మొదటి నుంచి లేదు.. మన సినిమాలకు మన ఆడియెన్స్‌కి ఈ రేట్లు సరిపోతాయి.. గాడ్ ఫాదర్ ఎగ్జిబిటర్లు ఇందరూ చాలా ఆనందంగా ఉన్నారు. కోవిడ్ నుంచి కూడ ఇండస్ట్రీ దాదాపు బయటపడింది.. ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని వారి అభిరుచికి తగిన కథలు ఎంపిక చేసుకోవాలి.

# మాల్దీవుల నుంచి రాక





రష్మిక మందన్న, విజయ్ దేవరకొండ చిన్నపటి వెకేషన్ కోసం మాల్దీవులకు వెళ్లారు.. కలిసి వెళ్లకపోయినా కలిసి వెకేషన్‌ను ఎంజాయ్ చేశారంటూవారిసోషల్ మీడియా పిక్స్ వెల్లడించాయి.. గత రాత్రి రష్మిక, విజయ్ దేవరకొండ సెలవుల నుంచి తిరిగి వస్తుండగా,ముంబై విమానాశ్రయం లో విడివిడిగా కన్పించారు.. రష్మిక తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా తన ట్రిప్ ముగిసింది అన్ని వెల్లడించటానికి ఒక ఫొటోను షేర్ చేయటం జరిగింది.. ఇక సినిమాలు విషయానికొస్తే విజయ్ దేవరకొండ రష్మిక మందన్నా వరుస సినిమాలు చేస్తూ బిజీగా ఉంది



న్యూ ఫొటో లుక్‌ఫ
అలేఖ్య హారిక




# 'కింగ్' నూరవ చిత్రంపై ఆసక్తి

'కింగ్' అక్కినేని నాగార్జున ప్రస్తు తం బిగ్‌బాస్ 6 షూటింగ్‌లో ఉన్నారు. మరోవైపు ఆయన కొత్త చిత్రం ది ఘోస్ట్ ఇటీవలనే దసరా కానుకగా విడుదలైంది.. ఇపుడు ఆందరి చూపు నాగ్ చేయబోయే 100వ చిత్రంపై ఉంది. ఆయితే ఆయన ఇంకా ఏవిధమైన ప్రాజెక్టును ప్రకటించ లేదు.. పైగా దర్శకుని పేరుకూడ ప్రకటించ లేదు. కాగా ఈచిత్రానికి గాడ్ ఫాదర్ ఫేమ్ మోహన్‌రాజా దర్శకత్వం వహించనున్నట్టు తెలుస్తోంది.. అయితే 100వ చిత్రానికి నాగ్ అంతగా తొందర పడటం లేదని తెలుస్తోంది.. మంచి సబ్జెక్టు కోసం వెయిట్ చేసి సినిమాను సెట్స్‌మీదకు తీసుకెళ్లాలని అనుకుంటున్నారని తెలుస్తోంది..



## ఆస్థాయిని నేనేకాదు ఎవరూ అందుకోలేరు....

అతిలోకసుందరి దివంగత శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ తన తల్లి వారసత్వాన్ని కొనసాగిస్తుం దని, అభిమానులు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు.. అప్పట్లో అమ్మ ఉన్నపుడు జాన్వీ తన తొలిసినిమా ప్రారంభమైంది.. అయితే జాన్వీ సినిమాను వెండి తెరపై చూడకముందే ఆమె తల్లి కన్నుమూశారు. జాన్వీ తొలి సినిమా ఒకింత నిరశ పరిచినా.. వరుసగా సినిమాలు చేస్తూ తల్లికి తగ్గ కూతురుగా అన్పించుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది.. కాగా అమ్మడు సోషల్‌మీడియాలో చాలా యాక్టివ్ అనే సంగతి తెలియంది కాదు.. నిత్యం షేర్ చేసే హాట్ ఫొటోలు, అవార్డుల వేడుకలకు హాజరయ్యే విధానంగా చూసి అంతా అవాక్కవుతున్నారు.. స్కిన్‌షో విషయంలో తమె హాలీవుడ్‌హీరోయిన్స్ రేంజ్ అంటూ కామెంట్లు పెడుతున్నారు. అయితే తాజా ఇంటర్వ్యూలో జాన్వీ తన తల్లి గురించి ప్రస్తావించింది.. అంతేకాదు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.. అమ్మస్టార్ డమ్‌ను ఎవరూ టచ్ చేయలేరు.. ఆమె స్టార్‌డమ్ దగ్గరికి నేను మాత్రమే కాదు ఎవరూ కూడ వెళ్లలేరు..అంటూ జాన్వీ తన తల్లిగొప్పతనం చెప్పింది..

# బన్నీపై ఆసక్తికర కామెంట్స్



అల్లు అర్జున్ తాజా బ్లాక్ బస్టర్ పుష్ప ఎంతటి ఘనవిజయం అందుకుందో తెలిసిందే.. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై రూపొందిన ఈచిత్రంలో రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటించింది.. క్రియేటివ్ డైరక్టర్ సుకుమార్ దర్శకత్వంలో రూపొందింది. తాజాగా ఫిల్మ్‌ఫేర్ వేడుకల్లో ఈచిత్రం అవార్డుల పంటను దక్కించుకుంది.. కాగా బన్నీ చిత్రానికి అవార్డులతోపాటు బెస్ట్‌యాక్టర్‌గా ఎంపికైన బన్నీ పట్ల ప్రముఖ హీరోయిన్ మృణాల్ సింగ్ ఠాకూర్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ పెట్టారు.. హీరో అల్లు అర్జున్ పుష్ప రాజ్‌గా మూవీలో సూపర్‌గా పెర్ఫార్మ్ చేశారని, ఆయనకు అవార్డు రావటం ఎంతో ఆనందంగా ఉంద న్నారు.. తన స్టైల్‌లో తగ్గేదే..లే అంటూ ఖతర్నాక్‌గా సరదాగా తనఅభిప్రాయాన్ని వ్యక్తం చేశారామె.. మృణాల్ చేసిన కామెంట్స్ వీడియో అల్లు అర్జున్ అభిమాని ఒకరు సోషల్ మీడియా అకౌంట్స్‌తో పోస్ట్ చేశారు. ప్రస్తుతం నెట్‌లో వైరల్‌గా మారింది.

# పదేళ్లకు జనరేషన్ మారుతుంటుంది: అందుకే 'అడవి'ని రిలీజ్ చేస్తున్నాం

పదేళ్లకు ఒకసారి యూత్ జనరేషన్ మారుతూ ఉంటుందని, అందుకే రీ రిలీజ్ సినిమాలకు విశేషమైన స్పందన వస్తోందని ప్రముఖ దర్శక, నిర్మాత రాంగోపాల్‌వర్మ అన్నారు. గతంలోనితిన్, ప్రియాంక కొఠారి జంటగా రామ్‌గోపాల్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కిన అడవి సినిమాను విశాఖ టాకీస్ పతాకంపై నిర్మాత నట్టికుమార్ విడుదలచేసిన సంగతి విదితే.. మళ్లీ రీ రిలీజ్ సినిమాలు




ఊపందు కున్న తరుణంలో దాదాపు 12 ఏళ్ల తర్వాత ఆ సినిమా ను ఈనెల 14న రిలీజ్ చేస్తున్నారు.. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఆర్జీవి మాట్లా డుతూ, జనరేషన్ మారు తున్న ప్రతిసారి గతంలో వచ్చిన కొన్ని చక్కటి సినిమా లను చూడాలని మారుతున్న యువత కోరుకుంటోందన్నారు. అప్పట్లో ఎలా తీశారు. ఎందుకు తీశారు. ఇంకా టెక్నికల్‌గా ఇపుడు వచ్చిన ఆప్‌డేట్స్ వంటివి చూడాలని జనరేషన్ ఆశిస్తుంటుం దన్నారు. అడవి సినిమానే తీసుకుంటే ఫారెస్ట్ ఫొటోగ్రఫీ ,సాంగ్స్, సౌండ్, వంటివన్నీ సినిమాకు హైలెట్‌గా ఉంటాయన్నారు.. ఇక తాను గతంలో చేసిన పలు హిట్ చిత్రాలనుకూడ రీరిలీజ్ చేసే ఆలోచనలో ఉన్నామని వర్మ తెలిపారు. రైట్స్ ఉన్న ఆయా సినిమాల నిర్మాతలతో సంప్రదించి కొన్ని సినిమాలను రీ రిలీజ్ చేయాలని అనుకుంటున్నానని అన్నారు.. నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ నట్టి కుమార్‌తో కలిసి కొన్ని సినిమాలను చేస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం తాను చేస్తున్న కొత్త సినిమాకు ఇంకా టైటిల్ నిర్ణయించ లేదని అన్నారు. అడవి చిత్ర నిర్మాత నట్టికుమార్ మాట్లాడుతూ, ఈచిత్రాన్ని దాదాపు 100 థియేటర్లలో విడుదల చేయనున్నామని తెలిపారు.

# ప్రాజెక్టు కె టైటిల్‌పై ఇంట్రెస్టింగ్ టాక్



పాన్‌ఇండియా స్టార్ హీరో ప్రభాస్ హీరోగా చేస్తున్న పలు భారీచిత్రాలు విషయం తెలిసిందే.వీటిల్లో పాన్ వరల్డ్‌స్థాయి సినిమా కూడ ఉంది.. అదే ప్రాజెక్టు కే... యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకుడు నాగ అశ్విన్ ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. యూనిక్ సైన్స్‌ఫిక్షన్ , ఫాంటసీ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతోంది.. భారీ తారాగణం ఈచిత్రంలో కష్టపడి పనిచేస్తున్నా.. కాగా బిగ్‌బి అమితాబ్ బర్త్‌డే ప్రీలుక్ పోస్టర్‌లో కొంచెం కొత్త డిజైన్‌లో ప్రాజెక్ట్ కే అని కన్పించగా, సినిమా టైటిల్‌ఇక ఇదే కావచ్చని అంతా ఫిక్స్ అవుతున్నారు.. అయితే అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.. పూర్తివివరాలు తెలియాలంటే కొద్దిరోజులు వెయిట్ చేయాల్సిందే మరి.

# ఓటిటిలో అనూహ్య స్పందన




యువనటుడు శ్రీవిష్ణు హీరోగా ప్రదీప్ వర్మ దర్శకత్వంలో బెక్కెం వేణుగోపాల్ ప్రతిష్టాత్మకంగా నిర్మించి తాజా చిత్రం అల్లూరి.. కయదు లోహర్ హీరోయిన్‌గా నటించింది.. ఈమూవీ ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయం అందుకుంది.. నీతినిజాయితీ గల పోలీస్ అదికారిగా ఈ సినిమాలో శ్రీవిష్ణు తన అద్భుత నటనతో అందరినీ ఆకట్టుకున్నారు. ఇటీవల ఈ సినిమా ప్రముఖ ఓటిటి మాధ్యమం ఆహా ద్వారా బుల్లితెర ఆడియెన్స్ ముందుకు వచ్చింది.. అయితే ఈ సినిమాకు ప్రస్తుతం ఓటిటి ఆడియెన్స్‌నుంచి భారీ స్పందన లభిస్తోంది.. ఈసినిమా ఇప్పటి వరకు 35 మిలియన్ నిమిషాల వ్యూస్‌ను అందుకుంది.. ఈ మేరకు ఆహా తన సోషల్ మీడియా అకౌంట్స్‌ద్వారా అధికారికంగా ప్రకటించింది.. ఈచిత్రానికి హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం అందించారు.

# పెద్దలకు, ప్రేమికులకు అర్థమయ్యేలా..

శ్రీకాంత్ గుర్రం, బుజ్జి (హేమలతారెడ్డి) జంటగా రాబోతున్న చిత్రం 'నిన్ను చూస్తు'.. ఈచిత్రానికి కె.గోవర్ధనరావు దర్శకత్వం వహించారు.. వీరభద్ర క్రియేషన్స్ బ్యానర్‌లో నిర్మితమవుతున్న ఈచిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధంగా ఉంది.. ఈసందర్భంగా ఆడియోను ప్రముఖ సంగీత దర్శకుడు మణిశర్మ విడుదల చేశారు. ఈ పాటలకు మంచి స్పందన వస్తోంది. ఈచిత్రం ఈనెల చివరి వారంలో విడుదలకు సిద్ధమైందని నిర్మాత హేమలతారెడ్డి తెలిపారు. ఈచిత్రం ఆడియోను మణిశర్మగారు విడుదల చేయటం చాలా సంతోషంగా ఉందన్నారు.. కుటుంబంలో



ఎన్ని సమస్యలున్నా ప్రేమ ఎపుడూ ఓడిపోకూడదు అనే ఆలోచనతో పెద్దలకు ప్రేమికులకు అర్థమయ్యేలా ఈచిత్రం ఉంటుందన్నారు. సీనియర్ నటుడు సుమన్, సుహాసిన్, భానుచందర్, షాయాజీషిండే గార్ల సపోర్ట్ సినిమాకు ప్లస్ అయ్యిందన్నారు. దర్శకుడు చెప్పిన కథ నచ్చటంతో ఈచిత్రాన్ని నిర్మించినట్టు తెలిపారు. ఇందులో రమణ్ రాథోడ్ అద్భుతమైన సంగీతం అందించార న్నారు. ఈనెల 21న ప్రసాద్ ల్యాబ్స్‌లో గ్రాండ్ ప్రీరిలీజ్ ఈవెంట్ జరుగుతుందని చివరి వారంలో విడుదల చేస్తామన్నారు..

# కళ్లు కళకళలాడాలంటే..




సరిపడినంత నిద్ర లేకపోవడం, థైరాయిడ్, ఉప్పు అధికంగా ఉన్న ఆహారపదార్థాలు ఎక్కువగా తీసుకోవడం, మొదలైన కారణాల వల్ల కళ్ల చుట్టూ వాపు, కళ్ల కింద నల్లటి వలయాలు, కళ్లు అలసిపోయినట్లుగా కనిపించడం.. వంటి సమస్యలు తలెత్తుతుంటాయి. మరి, ఈ సమస్యలకు చెక్ పెడుతూ సోగ కళ్లను సొంతం చేసుకోవాలంటే ఏం చేయాలో తెలుసుకుందాం..

**కీరాదోసతో కూల్‌గా..** ముందుగా కీరాదోసను పలుచని చక్రాల్లా కోసుకొని కాసేపు ఫ్రిజ్‌లో ఉంచాలి. తర్వాత వాటిని బయటకు తీసి కళ్ల మీద పెట్టుకొని పది నిమిషాలు రిలాక్స్ అయితే చాలు. కళ్ల చుట్టూ ఉన్న వాపు తగ్గి మొము కాంతులీనుతుంది. కీరాదోసకు బదులుగా యాపిల్‌ను కూడా ఉపయోగించవచ్చు. ఫ్రిజ్‌లో భద్రపరచిన యాపిల్ తీసుకొని పలుచని ముక్కల్లా కోసి నేరు కళ్ల మీద పెట్టుకుంటే సరి. అందులో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాల కారణంగా కళ్ల చుట్టూ ఉన్న వాపు ఇట్టే తగ్గిపోతుంది.



**రోజ్‌వాటర్‌తో...** రోజ్‌వాటర్‌లో ముంచిన దూదిని కళ్లపై పెట్టుకొని పలుచని వస్త్రంతో కప్పేయాలి. ఈ విధంగా 15 నుంచి 20 నిమిషాలు చేసిన తర్వాత కళ్లను చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఫలితంగా వాపు తగ్గి, అలసిన కళ్లు తిరిగి సాధారణ స్థితికి చేరుకుంటాయి.

**చల్లని స్పూన్‌తో...** ఒక స్టీల్ స్పూన్ తీసుకొని ఫ్రిజ్‌లో పెట్టి కాసేపు ఉంచాలి. తర్వాత దాన్ని ఫ్రిజ్ నుంచి బయటకు తీసి చల్లని నీళ్లతో కడగాలి. ఇప్పుడు దానిని కళ్ల మీద పెట్టుకోవడం లేదా స్పూన్‌ని ఉపయాఎగించి కళ్ల చుట్టూ మృదువుగా మర్దన చేసుకోవడం వల్ల కంటి చుట్టూ ఉన్న వాపు తగ్గి కళ్లు ప్రకాశవంతంగా మారతాయి.



**బేబీ ఆయిల్‌తో...** గోరువెచ్చని నీటిలో కొన్ని చుక్కట బేబీ ఆయిల్ వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమంలో ముంచిన దూది కళ్లపై ఉంచి 14 నుంచి 20 నిమిషాల పాటు అలా పడుకొని విశ్రాంతి తీసుకోవాలి. బేబీ ఆయిల్‌లో ఉండే విటమిన్ 'ఇ' వల్ల ఉబ్బిన కళ్లు తిరిగి సాధారణ స్థితికి చేరుకుంటాయి. ❑

# ఓ చిన్న పల్లె నుంచే పెను మార్పు



వాళ్లలో ఎవరూ చదువుకోలేదు. ఊరుదాటిందీ తక్కువే. కానీ ఓ బృందంగా వాళ్ల క్రమశిక్షణ, నమ్మకం, పట్టుదల, ఎదగాలన్న తపన అధికారుల్ని ఆకట్టుకున్నాయి. ఆ లక్షణాలే లక్షలు పెట్టుబడిగా అందించి మరీ వాళ్లని వ్యాపారులుగా మార్చేలా చేశాయి. అధికారుల నమ్మకాన్ని వమ్ముచేయకుండా ఓ చిన్న పల్లె నుంచే పెను మార్పుని తెస్తోందా మహిళా బృందం! ఆ మహిళలెవరు. వాళ్లు తెస్తోన్న మార్పేమిటంటే..

గిరిజనుల్లో బాగా వెనకబడిన తెగల్లో కొలాం ఒకటి. వీరిని ఆదిమ గిరిజనులు (ప్రిమిటివ్ ట్రైబల్ గ్రూప్స్)గా పరిగణిస్తారు. వీరు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 45 వేలమంది ఉన్నారు. ప్రభుత్వం ఎన్నో పథకాల్ని తెస్తున్నా పోషకాహారలోపం, రక్తహీనత, తక్కువ బరువు.. మొదలైన సమస్యలు ఆ తండాల్లో తాండవిస్తాయి. ఈ సమస్యను ఎలాగైనా పరిష్కరించాలనుకున్నారు ఐటిడిఎ ఉట్నూరు అధికారులు. ఆ బాధ్యతను ఆసిఫాబాద్ మండలంలోని కౌటగూడకు చెందిన ఓ మహిళా సంఘానికి అప్పగించారు. దీన్లో మంజుల, పుష్పలత, సహా పది మంది ఉన్నారు. కొలాం తెగకే చెందిన వీళ్లు పోడు భూముల్ని సాగు చేస్తుంటారు. వ్యవసాయ కూలీలుగానూ వెళ్తుంటారు. తమ సంఘానికి వచ్చిన రుణాలతో చిన్న దుకాణాలు నడిపే వారు ఒకరిద్దరు. మరికొందరు పశువులు కొన్నారు. వ్యసాయానికి పెట్టుబడిగా ఉపయోగించడం చేసేవారు. లాభనష్టాలతో సంబంధం లేకుండా సకాలంలో వడ్డీతో సహా రుణ మొత్తాన్ని చెల్లించేవారు. వీరి ఆర్థిక క్రమశిక్షణ, శ్రమించే గుణం చూసిన అధికారులు పోషకాహార తయారీ బాధ్యతని అప్పగించాలనుకున్నారు. ఒక్కొక్కరూ రూ.50వేలు చొప్పున అయిదు లక్షలు పోగుచేసి పెట్టుబడి పెడితే ఆహార పదార్థాలు తయారుచేసే యూనిట్ నెలకొల్పడంలో సాయపడతామనీ, ఏడాది పొడవునా ఉపా నొందిచ్చన్నారు. గ్రామ, మొదలం దాటి వెళ్లింది లేదు.యంత్రాలూ, వ్యాపారాలూ, అయ్యే పనేనా అని మొదట సందేహించారు. అధికారులే తయారీ ఉత్పత్తులు కొంటామని భరోసా ఇవ్వడం, వాటిద్వారా తమ తెగ వాళ్లకే ఆరోగ్యం మెరుగవ్వడం లాంటి విషయాలు ఆలోచింపజేశాయి. చివరకు అంగీకరించారు. కూలీ డబ్బులూ, పంట అమ్మగా వచ్చిన మొత్తం అప్పులు చేసి.. డబ్బు తెచ్చారు.

**ఇక్రిశాట్‌లో శిక్షణ....** హైదరాబాద్‌లోని ఇక్రిశాట్‌లో గతేడాది జులైలో చిరుధాన్యాలతో ఆహార పదార్థాల తయారీని నేర్చుకున్నారు. చిరుధాన్యాల్లో ఉండే పోషకాల గురించి వివరంగా తెలుసుకున్నారు. అపైన ఆసిఫాబాద్ మండలం సాలేగూడలో ఆగస్టులో శ్రీ ఆంజనేయ డ్రైఫుట్స్ ఇండస్ట్రీని ప్రారంభించారు. రూ.5 లక్షలకు అదనంగా ఐటిడిఎ రూ.24 లక్షలు రుణంగా ఇవ్వడంతో ఆహార పదార్థాల తయారీ, ప్యాకింగ్ యంత్రాలు కొనుగోలు చేసి తయారీ యూనిట్‌ని ప్రారంభించారు. ఐటిడిఎ అధికారులూ, ఇక్రిశాట్ పరిశోధక విద్యార్థులూ దగ్గరుండి నెలపాటు తోడ్పాటునందించారు.

**బిసిసి ముడిసరుకు...** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కొలాం తెగకు చెందిన వారిలో దాదాపు 12 వేల మంది రక్తహీనత, బరువు తక్కువ సమస్యలతో బాధపడుతున్నారని అధికారులు గుర్తించారు. వీరందరికీ ఈ మహిళా సంఘం చిరుధాన్యాలతో చేసిన ఆహార పదార్థాలను అందిస్తోంది. గిరిజన సహకార సంస్థ ముడి సరుకులు అందించడమే కాకుండా ఇక్కడ తయారైన ఆహార పొట్లాలను కొని అంగన్వాడీ కేంద్రాలకు అందిస్తోంది. ప్రస్తుతం స్వీట్‌మీల్ పొడి కెజి రూ.100, జావార్ మీల్ పొడిరూ.80 చొప్పున విక్రయిస్తున్నారు. వీటిని వేడి నీటిలో కలిపి తినేయొచ్చు. జొన్నలు, కొర్రలు, సామలు, పెసరపప్పు, శనగలు, పల్లీలతో జావార్ మీల్, మల్టీ గ్రెయిన్ మీల్ తయారుచేయగా.. జొన్నలు, కిస్మిస్, బాదం, బెల్లంతో స్వీట్ మీల్ తయారుచేస్తున్నారు. ఈ ఆహారం అందిస్తూ 45 రోజులకోసారి హిమోగ్లోబిన్ స్థాయిల్ని పరీక్షిస్తూ, పిల్లల బరువునీ ఆరా తీస్తూ వచ్చారు అధికారులు. ఏడాది తిరిగేసరికి ఈ ప్రాంతాల్లో ప్రసూతి మరణాలు 21 నుంచి 7కు తగ్గాయి. గర్భిణుల రక్తహీనత మరణాలు 18 నుంచి సున్నాకు చేరాయి. బరువు తక్కువగా ఉన్న పిల్లల సంఖ్య 13,100 నుంచి 4100కు తగ్గింది. రోజుకు వెయ్యి కిలోల ఆహార ఉత్పత్తుల తయారీ, ప్యాకింగ్ చేస్తున్నారీ మహిళలు. ఖర్చులు పోను వాటిపైన రూ.16 వేల లాభం వస్తోంది. మరోవైపు సొంత వారి ఆరోగ్యాన్ని కాపాడుతున్నారు. ఏడాదిలోనే ఒక్కొక్కరికీ రూ.1.5–2 లక్షల ఆదాయం వచ్చింది. ఒకప్పుడు కలగానే ఉన్న పిల్లల ఉన్నత చదువుల్ని ఇప్పుడు నిజం చేసుకుంటున్నారు. తాము బడి ముఖం చూడకపోయినా పిల్లల్ని నగరాల్లో ఇంజినీరింగ్, నర్సింగ్.. లాంటివీ చదివిస్తున్నారు. త్వరలో బయట వారికీ తమ ఉత్పత్తుల్ని అమ్మడం ద్వారా వ్యాపారాన్ని మరింత విస్తరిస్తామంటున్నారు. ❑

# ఇల్లాలికిష్టమైన శనగలు

సాయంత్రం అలా షికారుకి వెళ్తోంటే చాట్ బండార్ ఘుమఘుమలు ఆకర్షిస్తాయి. మనకు తెలియకుండానే అడుగులు అటు వైపు పడతాయి. పానీపూరీ, ఆలూచోలే, రగడచాట్, టిక్కా తయారీలో ప్రధానమైనవి శనగలే. వీటి ఎన్నో రకాలున్నా చిన్నగా, పొగాకు రంగులో ఉండే దేశీ, లేత గోధుమ రంగులో కాస్త పెద్దగా ఉండే కాబూలీ రకాలు ముఖ్యమైనవి. ఇంతకీ శనగలు మనమెందుకు తప్పకుండా తీసుకోవాలో, వాటితో శరీరానికి ఎన్ని పోషకాలు అందుతాయో తెలుసుకుందాం..



- శనగల్లో ప్రొటీన్లు కాపర్, ఐరన్, జింక్, భాస్వరం, మెగ్నీషియం, థయామిన్, పొటాషియం, పిండి పదార్థాలు, విటమిన్లు ఉన్నందున మంచి పోషక ఆహారం. చారెడు నానబెట్టిన శనగలు తింటే నీరంస, నిస్సత్తువ ఆవరించవు.
- తేలిగ్గా స్నాక్స్ చేయొచ్చు కనుక ఇల్లాలికి ఇవి మహా ఇష్టం. కాయ గూరలేవీ లేకుంటే అల్లం, వెల్లుల్లి, మసాలా దట్టించి శనగల కూర చేసుకోవచ్చు. అన్నం, చపాతీ.. ఎందులోకైనా అదుర్స్.
- మాంసాహారం తినని వారికి ఇవి మంచి ప్రత్యామ్నాయం.బరువు పెరగనీయవు, శరీరానికి పటుత్వం లభిస్తుంది.
- గ్లైసెమిన్ లక్షణాలు తక్కువగా ఉండటాన శరీరం వీటిని గ్రహించడానికి, జీర్ణమవడానికి కాస్త ఎక్కువ సమయమే పట్టినా. గ్లైసెమిక్, ఎమిలోజ్‌ల కారణంగా రక్తంలో చెక్కెర, ఇన్సులిన్‌ల స్థాయి వేగంగా పెరగదు. మధుమేహంతో బాధపడుతున్నవారికి మేలైనవి.
- వీటిలో ఉన్న క్యాల్షియం, మెగ్నీషియం, ఇతర పోషకాలు ఎముకలను దృఢంగా ఉంచుతాయి. కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తాయి. దాంతో హృద్రోగాలు వచ్చే అవకాశం తక్కువ.
- సెలీనియం, కొలిన్, జింక్ తదితరాల వల్ల మెదడు పనితీరు బాగుంటుంది. సంతానోత్పత్తి సామర్థ్యం పెరుగుతుంది.
- పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ వంటి జీవప్రక్రియ రుగ్మతలు తగ్గుతాయి. శనగలు పేగుల కదలికలను వేగవంతం చేయడంలో ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది.
- దీర్ఘకాలిక జబ్బులతో బాధపడుతున్న వారికి మంచి ఆహారం.
- రుచిగా ఉంటూ, చవకగా దొరికే శనగలతో పంజాబీ చోఎలే, చనా మసాలా, షామీ కబాబ్, చోలే భటూరా, శనగల పులావ్, చాట్, పాలక్ చోలే, కడాలా క్రరీ, ఆలూ చనా క్రరీ లాంటి ఎన్నో రకాల వంటకాలు చేసుకోవచ్చు. ❑

# ఆన్‌లైన్ షాపింగ్‌తో జాగ్రత్త



దీపావళి పండగ రోజులు సమీపిస్తున్నాయి. నెట్టింట అడుగుపెడితే చాలు.. చుట్టూ కళ్లు చెరదిరే ఆఫర్లు మరి అవి సురక్షితమేనా?

- ఇప్పుడు ఆన్‌లైన్‌లో వ్యాపారం చేస్తున్న వారెందరో! అయితే అవన్నీ సురక్షితమైనవే అని చెప్పలేం. కాబట్టి సరిచయమున్న, నమ్మకమైన వాటిల్లోనే కొనుగోళ్లు చేపట్టండి. కొత్తదానన్ని ప్రయత్నించినా.. అవసరమైన దానికంటే ఎక్కువ సమాచారం ఇవ్వకండి. పర్సనలైజ్‌డ్ ఎక్స్‌పరీయన్స్ పేరుతో లింగం, వయసు, పుట్టినరోజు వంటివి అడగడం సహజమే! దానికి తోడు ఆధార్ బ్యాంక్ అకౌంట్ సేవ్ చేయడం లాంటివి అడుగుతోంటే ఆలోచించాల్సిందే !
- పాస్‌వర్డ్‌లను సాధారణంగానే మరిచిపోతుంటాం. అందుకే చాలామంది అన్నింటికీ ఒకే పాస్‌వర్డ్ పెడుతుంటారు. అదే తప్పంటారు నిపుణులు తరచూ ఉపయోగించే ఆన్‌లైన్ షాపింగ్ సైట్లకూను ఒక్కోదానికి ఒక్కో పాస్‌వర్డ్ తప్పనిసరి అంటున్నారు. అలాగని తేలికైన వాటిని ఎంచుకోవద్దట. అక్షరాలు, నంబర్లు ప్రత్యేక గుర్తులతో కూడి ఉండేలా చూసుకోవాలి.
- తగ్గింపు.. సంస్థలు వినియోగదారులను ఆకర్షించే మంత్రం. ధర తగ్గతోంది కాబట్టి, మనమూ తీసుకోవడానికి ఆసక్తి చూపుతాం. కానీ ఎంతవరకూ? నలభై, యాభై వేల రూపాయలది రూ.4–5 వేలకు వస్తుందంటే నమ్మశక్యమేనా! అలాంటివాటిని నమ్మకపోవడమే మంచిది. లేకుంటే డబ్బులు కోల్పోవడమో, పాడైపోయిన లేదా తక్కువ నాణ్యతవి అందుకోవడమో జరుగుతుంది. ఏదైనా మనకు నష్టమే.
- పండగలు, వేడుకల్లో స్నేహితుకలు గిఫ్ట్ ఇవ్వాలనుంటాం. ఏం తీసుకోవాలో తెలియనప్పుడు గిఫ్ట్‌కార్డులను ఇవ్వడం ఇప్పుడు సాధారణమైంది. నమ్మకమైన సంస్థదే తీసుకోండి. వీటికీ కొన్ని నిబంధనలుంటాయి. వాటన్నింటినీ జాగ్రత్తగా గమనించాకే తీసుకుంటే అవతలివారికి ప్రయాజనకరం. ❑



# కండిషనర్ రాస్తున్నారా?

ఎన్ని రకాల ఉత్పత్తులు వాడుతున్నా జుట్టు రాలుతుంటే ఈ సహజ కండిషనింగ్ ప్యాక్‌లు వాడి చూడండి. ఫలితం ఉంటుంది.

- రెండు గుడ్ల తెల్లసొనలో చెంచా చొప్పున ఆలివ్ నూనె. వెనిగర్, తేనె వేసి బాగా కలపాలి. ఆపై దీన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకూ పట్టించాలి. ఆపై హెయిర్‌క్యాప్ పెట్టి, పది నిమిషాల తర్వాత గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేస్తే సరి.
- కప్పు అరటిపండు గుజ్జులో కొద్దిగా పాలు, చెంచా చొప్పున తేనె. ఆలివ్‌నూనె.. గుడ్డు కలిపి బాగా మిక్స్ చేయాలి. ఈ మిశ్రమాన్ని తలకు ప్యాక్ వేస్తే మంచి కండిషనర్‌లా పనిచేస్తుంది. వెంట్రుకలు రాలే సమస్య తగ్గుతుంది.
- చెంచా కొబ్బరినూనెలో చెంచా చొప్పున తేనె, నిమ్మరసం, గులాబీనీరు, పెరుగు వేసి బాగా కలపాలి. తలస్నానం చేశాక ఈ మిశ్రమాన్ని జుట్టుకు రాసి రెండు నిమిషాల ఆగి మరోసారి చన్నీళ్లతో శుభ్రం చేస్తే చాలు. ❑

## చెలి చిట్కా

కూరల్లో ఉప్పు ఎక్కువైతే కాస్త బియ్యం పిండి కలపండి. రుచిగా ఉంటుంది.



# ఉపవాసం ఎలా చేయాలి..

వారంలో ఒకరోజు ఉపాసం ఉండేవారు కొందరైతే.. మహాశివరాత్రి, ఏకాదశి తిథులూ, ఇతర ప్రత్యేక మాసాలు, పర్వదినాల్లో ఉపావాస దీక్షను పాటిస్తారు మరికొందరు. నిజానికి ప్రత్యేక పర్వదినాలలో పూజలతో స్తోత్ర పారాయణాలతో దైవ చింతనలో గడపాలని మన పెద్దలు చెబుతారు. అలాంటప్పుడు ఆహారం తీసుకోకపోవడం ఉపవాసంగా భావిస్తారు.

కానీ అసలు ఉపవాసం అంటే.. ' ఉపే -సమీపే వాసం( ఉప వాసం. సతు కాయస్య శోవనమ్ అని పెద్దలు సెలవిచ్చారు. అంటే దైవ చింతనకు దగ్గర ఉండటం ఉపవాసం. అంతేకాని ఏమీ తినకుండా శరీరాన్ని పుష్కింప చేయడం కాదని మన సంప్రదాయం స్పష్టంగా చెప్పింది. కడుపునిండా తింటే కంటినిండా నిద్ర వస్తుంది. ప్రకృతి అవసరాల కోసం ఒకటికి రెండుసార్లు వెళ్లాల్సి వస్తుంది... భోజనం సిద్ధం చేసుకోవడానికీ కొంత సమయం పెట్టుకోవాలి. వీటన్నింటి కారణంగా దైవచింతనలో ఎక్కువ సైమయం గడిపే అవకాశం ఉండదు కాబట్టే ఉపవాసం రోజున బోజనం మానేసే ఆచారం దలయ్యింది. నేటి దేశకాల పరిస్థితుల దృష్ట్యా ఉపవాసం చేయాలనుకున్నప్పుడు పండ్లు, పాలు వంటి సాత్విక ఆహారం పరిమితంగా తీసుకుని వీలైనంత ఎక్కువ సమయం దైవచింతనకు గడపవచ్చు. కాకపోతే ఉపవాసం పేరుతో ఒక రోజు భోజనం మానేయడం వల్ల ప్రయోజనం లేకపోలేదు.



మనిషికి విరామం అవసరమైనట్టే మన జీర్ణకోశానికి కూడా అప్పుడప్పుగడూ విశ్రాంతి కల్పించడం తప్పనిసరి. వారానికో, పక్షానికో, నెలకో ఒక రోజు లేదా కనీసం ఒక పూట ఆహారం తీసుకోకుండా ఉంటే జీర్ణకోశానికి విశ్రాంతి లభిస్తుంది. తద్వారా జీర్ణప్రక్రియ మరింత చురుగ్గా సాగుతుంది. ఆరోగ్యమూ మెరుగుపడుతుంది. ఈ కారణం లోనూ ఉపవాసం పేరిట అప్పుడప్పుడూ భోజనం మానుకోవడం మంచిదే.

ఆధ్యాత్మికం

# చపాతీ పిండిని ఫ్రిజ్‌లో..

గోధుమ పిండితో చపాతీ, పూరీ, పరాఠా, ప్యాన్ కేక్స్.. వంటి వివిధ రకాల వంటకాలు చేసుకోవడం మనకు అలవాటే. అయితే పిండి మిగిలిపోయినప్పుడు, ఎక్కువగా ముందే కలుపుకొన్నప్పుడు.. దాన్ని ఫ్రిజ్‌లో పెట్టుకొని మరో పూట ఉపయోగించుకోవాలనుకుంటారు చాలామంది. అయితే దీనివల్ల పలు రకాల అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు.

అదే కారణమా? .. పిండి కలిపిన రెండు గంటల తర్వాత అందులో రసాయనిక మార్పులు జరగడం.. బ్యాక్టీరియా, ఫంగస్‌లు అభివృద్ధి చెందడం మొదలవుతుంది. తద్వారా అందులో కొన్ని రకాల విషతుల్యాలు పెరిగిపోతాయి. ఇవి వివిధ రకాల జీర్ణ సంబంధిత సమస్యలకు దారితీస్తాయి. పైగా లోపలి పొర తాజాగానే ఉన్నా.. పై పొర నల్లగా మారడం మన గమనిస్తాం. అంటే దానిపై ఫంగస్ వృద్ధి చెందిందని అర్థం అంటున్నారు నిపుణులు. ఇలాంటి పిండితో చపాతీలు చేసుకోవడం వల్ల అవి రుచించకపోగా ఆరోగ్యానికీ హాని చేస్తాయి. కాబట్టి పిండి కలిపిన రెండు గంటల్లోపే దాన్ని ఉపయోగించకునేలా, అవసరం ఉన్నంత మేర ఏ పూటకు ఆ పూట కలుపుకోవడమే మేలంటున్నారు నిపుణులు.

**ఈ సమస్యలొస్తాయ్ !** ◆ మిగిలిపోయిన పిండిని ఎక్కువ సమయం ఫ్రిజ్‌లో పెట్టడం వల్ల వాటిలోని పోషకాలు నశిస్తాయి. సాధారణంగా గోధుమ పిండిలో క్యాల్షియం, ఐరన్, మెగ్నీషియం, జింక్, అమైనో ఆమ్లాలు.. వంటివి ఉంటాయి. గంటలు గడిచే కొద్దీ ఇవి తొలగిపోయి.. సూక్ష్మక్రిములు వృద్ధి చెందుతాయి. ఫలితంగా అజీర్తి, కడుపునొప్పి, విరేచనాలు వంటిజీర్ణ సంబంధ సమస్యలు తలెత్తుతాయి. ◆ పిండిని ఎక్కువ సేపు ఫ్రిజ్‌లో పెట్టడం వల్ల.. ఫ్రిజ్‌లోని వాయువులు పిండిలోకి చేరే ప్రమాదం ఉంది. ఇది వివిధ రకాల అనారోగ్యాలకు, ఒకోకసారి ఫుడ్ పాయిజనింగ్‌కూ కారణముతుందని చెబుతున్నారు నిపుణులు. ◆ నానబెట్టన పిండి గంటలు గడిచే కొద్దీ త్వరగా పులుస్తుంది. అయితే ఇది మరీ ఎక్కువగా పులియడం వల్ల అందులో వృద్ధి చెందే బ్యాక్టీరియా హానికరంగా మారుతుంది. ఇలాంటి పిండితో చపాతీలు చేసుకొని తినడం వల్ల అది అరగకపోగా.. కడుపంతా పట్టేసినట్లుగా అవుతుంది. తద్వారా మలబద్ధకం సమస్య తలెత్తుతుంది. ◆ ఇలాంటి పిండితో చపాతీలు చేసుకొని తీసుకోవడం వల్ల రోగనిరోదక వ్యవస్థ పైనా ప్రతికూల ప్రభావం పడుతుంది. ఫలితంగా వివిధ రకాల ఇన్ఫెక్షన్ల బారిన పడే ప్రమాదం ఎక్కువంటున్నారు నిపుణులు. ◆ కొంతమంది పిండి కలిపే క్రమంలో కొద్దిగా పాలు, ఇతర పాల పదార్థాల్ని కూడా ఉపయోగిస్తుంటారు. అయితే దీనివల్ల పిండి త్వరగా పాడై పోయే ప్రమాదం ఉంటుందట. ◆ సమయం గడిచే కొద్దీ పిండిలోని స్టార్ చక్కెరలుగా రూపాంతం చెందుతాయని, వీటిని తీసుకుంటే మధుమేహ సమస్య పొంచి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. సాధ్యమైనంత వరకు పిండిని ఏ పూటకు ఆ పూటే, సరిపడే మోతాదులో కలుపుకోవడం మేలంటున్నారు నిపుణులు. అయితే ఒకవేళ మిగిలితే ఫ్రిజ్‌లో భద్రపరిచేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి. మిగిలిన పిండిని అల్యూమినియం ఫాయిల్ కవర్‌లో, లోపల గాలి లేకుండా దగ్గరికి చుట్టి ఫ్రిజ్‌లో పెట్టవచ్చు. ❑



ఆట



## ఫైనల్స్‌కు దూసుకువెళ్లిన భారత్ మహిళలజట్టు

**సిల్‌హెటి:** మహిళల ఆసియాకప్‌లో భారత్ ఫైనల్‌కు దూసుకువెళ్లింది. థాయిలాండ్‌పై 74 పరుగుల తేడాతో విజయంసాధించి ఫైనల్‌కు చేరింది. మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్‌చేసిన భారత్ 20 ఓవర్లకు ఆరువికెట్లు కోల్పోయి 148 పరుగులుచేసింది. ఓపెనర్ షఫాలివర్మ 28 బంతుల్లో ఒకసిక్స్ ఐదుఫోర్లతో 42పరుగులుచేసింది.

కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్ నాలుగుఫోర్లతో 36 పరుగులుచేసింది. జెమీమారోడ్రిగ్స్ 27, పూజావస్త్రాకర్17, స్మృతిమంధాన 13 పరుగులుచేసాడు. థాయిలాండ్ బౌలర్లలో టిప్పోచ్ మూడు వికెట్లు తీయగా బూచతం, ఫన్నిత మాయ, తిపట్సా పుట్టావోంగ్ తలో వికెట్‌తీసారు.

149 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన థాయిలాండ్ 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లు కోల్పోయి 74 పరుగులుమాత్రమే చేసింది. కెప్టెన్ నరుఎమోల్‌చైవాయి 21పరుగులుచేయగా నత్తబూచతం 21 పరుగులుచేసింది.

భారత బౌలర్లలో దీప్తిశర్మ నాలుగు ఓవర్లలో ఏడుపరుగులిచ్చి మూడు వికెట్లు తీసింది. రాజేశ్వరి గైక్వాడ్ రెండు వికెట్లు తీయగా రేణుకసింగ్, రాణా, షఫాలివర్మ తలోవికెట్ తీసారు. భారత్ ఫైనల్‌లో పాకిస్థాన్‌లేదా శ్రీలంకతో తలపడే అవకాశం ఉంది.

### దాదా తొలగింపు వెనుక

# ధోనీ హస్తం?





**ముంబయి:** బిసిసిఐ అధ్యక్షపదవినుంచి సౌరభ్ గంగూలీని తప్పించడంలో తెరవెనుక మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్‌ధోనీ పాత్ర ఉందా? ఎందుకు ధోనీ చేయాల్సి వచ్చిందన్న అంశంపై ఉత్కంఠభరితమైన చర్చ కొనసాగుతోంది. బిజెపి రాజకీయాలకు గంగూలీ బలయ్యాడని టిఎంసి ఎంపిలు ఆరోపిస్తే జైషా వెన్నుపోటువల్లనే బిసిసిఐచీఫ్‌గా తప్పుకున్నాడని దాదా ఫాన్స్ ఆరోపించారు. అలాగే కర్మఫలం అనుభవించక తప్పదని కోహ్లీఫ్యాన్స్ చీర్స్ కొడుతున్నారు. టీమ్ ఎంపికలో అతిజోక్యం, బోర్డులో దాదాగిరి సభ్యులకు నచ్చలేదని దాంతో రెండోసారి బిసిసిఐ అధ్యక్షుడుగా కొనసాగేందుకు నిరాకరించారని ప్రముఖ క్రీడావెబ్‌సైట్లు విశ్లేషిస్తున్నాయి. తాజాగా దాదా తొలగింపు వెనుక ధోనీ హస్తం కూడా ఉందని అంచనా. సిఎస్కే యజమాని మాజీబిసిసిఐ ఛీఫ్ శ్రీనివాసన్‌తో గంగూలీ ధోనికి చెక్‌పెట్టాడని ప్రచారం ఊపందుకుంది. బిసిసిఐకి అధ్యక్షుడిగాపనిచేసిన శ్రీనివాసన్ గంగూలీ పనితనంపై విమర్శలు చేసారట. రోజర్‌బిన్నీని బిసిసిఐచీఫ్‌గా నియమించాలని బిసిసిఐ సమావేశంలో బలంగా వాదనలు వినిపించారనట. సిఎస్కేబాస్ ఏంచేసినా వెనుక మహీంద్రసింగ్‌ధోనీ హస్తం ఉంటుందన్నది తెలిసిందే. బిసిసిఐచీఫ్‌గా బాధ్యతలుచేపట్టిన వెంటనే గంగూలీ ధోనీకి చెక్‌పెట్టాడు. భవిష్యత్తుకోసం నిర్ణయాలు తప్పవన్నాడు. దీనితోనే ధోనీ అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పాడు. భారత జట్టుకు మూడు ఐసిసి టైటిళ్లు అందించినధోనీకి బిసిసిఐ కనీసం వీడ్కోలు మ్యాచ్‌కూడా ఏర్పాటుచేయలేదని కనీసం ప్రయత్నం కూడాచేయలేదని అందువల్లనే ధోనీ అక్కసుతో ఉన్నట్లు ధోనీ ఫ్యాన్స్ వాదన.అయితే రిటైర్మెంట్ తర్వాత టి20 ప్రపంచకప్, 2021 టోర్నీకి మెంటార్‌గా నియమించారు.

రవిశాస్త్రి, కోహ్లీల సామర్థ్యంపై నమ్మకంలేకనే గంగూలీ ఈపనిచేసాడని టీమ్ ఎంపికకూడా ఆతడే చేసాడన్న ప్రచారంజరిగింది. గంగూలీని తప్పించడం వెనుక ధోనీహస్తం ఉన్నట్లు అత్యధికప్రచారం జరుగుతోంది. అయితే ఈఆరోపణలను పట్టించుకోకుండా అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, ఏరోజయినా, ఎవ్వరయినా తప్పుకోవాల్సిందేనని చెప్పి గంగూలీ హుందాగా వ్యవహరించేందుకు ప్రయత్నిస్తున్నాడు.

# ఎప్పుడైనా ఎవ్వరైనా తప్పుకోవాల్సిందే!

## బిసిసిఐ చీఫ్ సౌరభ్ గంగూలీ

**న్యూఢిల్లీ:** బిసిసిఐ ఛీఫ్‌పదవిలోగంగూలీ శకం ముగిసింది. బిసిసిఐ అధ్యక్షుడుగా మరోసారి కొనసాగేందుకు బోర్డు పెద్దలు అంగీకరించలేదన్న ప్రచారం పెరిగింది. కొత్త అధ్యక్షుడుగా 1983 ప్రపంచకప్ విజేత జట్టు క్రికెటర్ రోజర్‌బిన్నీ బాధ్యతలుచేపడతాడనే చెపుతున్నారు. అధ్యక్షపదవికి బిన్నీ నామినేషన్ దాఖలుచేసాడని సమాచారం. రెండోసారి అధ్యక్షుడుగా దాదాను కొనసాగించేందుకు బోర్డుసభ్యులు అంగీకరించకపోవడంపై చర్చనీయాంశం అయింది. బిజెపి పార్టీలో చేరకపోవడం వల్లనే ఆతనిపై వేటువేసారని తృణమూల్ కాంగ్రెస్ ఎంపిలు ఆరోపిస్తుంటేమిత్రుడిగా ఉండి జైషా వెన్నుపోటు పొడిచాడని గంగూలీ అభిమానులు చెపుతున్నారు.

కర్మఫలం అనుభవించాల్సిందేనని కోహ్లీఫాన్స్ సంబరాలతో ఉన్నారు. తాజాగా ఒక ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొన్న దాదా స్పందించాడు. బంధన్ బ్యాంక్ కార్యక్రమంలో పాల్గొన్న దాదా బిసిసిఐ అధ్యక్ష బాధ్యతలనుంచి తప్పుకుంటున్నట్లు తెలిపాడు. అడ్మినిస్ట్రేటర్‌గా చాలాకాలం పనిచేసిన తాను దానికి మించినపనిని చేపట్టేందుకు సిద్ధం అన్నాడు. అడ్మినిస్ట్రేటర్‌గా జీవితకాలం ఉండటం వీలుపడదని ఏరోజైనా తప్పుకోవాల్సిందేనన్నాడు. భారతకెప్టెన్‌గా సేవలందించానని,క్యాబ్ చీఫ్‌గాను, బిసిసిఐ చీఫ్‌గా కూడా పనిచేసానని ఇపుడు అంతకుమించిన పనులు చేస్తానన్నాడు. ఈరెండుబాధ్యతలునిర్వర్తించడం కూడా గొప్పగా ఉందని చరిత్రను నమ్మనని, ఎవరైనా ఒక్కరోజులో అంబాని, నరేంద్రమోడీలు కాలేరని, ఆస్థాయికి చేరాలంటే నెలలకొద్దీ కష్టపడాల్సి ఉంటుందని దాదా చెప్పాడు.



## ఆసియాకప్‌ఫైనల్స్‌లో భారత్ వర్సెస్ శ్రీలంక

**సిల్హెట్:** మహిళల ఆసియాకప్ ఫైనల్ బెర్త్‌ను పాకిస్థాన్ మహిళలజట్టు తృటిలోకోల్పోయింది. శ్రీలంకతో గురువారం ఉత్కంఠగాసాగిన సెమీ ఫైనల్‌మ్యాచ్‌లో పాకిస్థాన్ ఒక్కపరుగుతేడాతో ఓటమి పాలయింది. సస్పెన్స్ థ్రిల్లర్‌సినిమాను తలపించిన ఈ లోస్కోరింగ్‌గేమ్‌లో విజయంతో శ్రీలంక ఈనెల 15న భారత్‌తోజరిగే ఫైనల్‌తో తలపడుతుంది. గురువారంజరిగిన సెమిఫైనల్‌లో భారత్ 74 పరుగులతో థాయిలాండ్‌పై విజయం సాధించిన సంగతి తెలిసిందే. పాకిస్థాన్ చివరి బంతికి మూడు పరుగులుచేయలేక ఓటమి పాలయింది. తొలుత బ్యాటింగ్‌చేసిన శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో ఆరువికెట్లకు 122పరుగులుచేసింది. లంకజట్టులో హర్షితా సమరవిక్రమా 41 బంతుల్లో ఫోర్‌తో 35, అనుష్కసంజీవని 26పరుగులతో టాప్‌స్కోరర్లుగా నిలిచారు. ఇతర బ్యాటర్లు విఫలం అయ్యారు. పాక్‌బౌలర్లలో నస్రా సంధు 17 పరుగులిచ్చి మూడు వికెట్లు, నదియా ఇక్బాల్, నిదా దార్, అన్వర్ తలో వికెట్‌తీసారు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లుకు 121పరుగులుమాత్రమేచేసి ఓటమి పాలయింది. బిస్మా మరూఫ్ 41 బంతుల్లో 4ఫోర్లతో 42, నిదాధార్ 26 బంతుల్లో 26 పోరాడినా ఫలితంలేకపోయింది. చివరి ఓవర్‌లోపాకిస్థాన్ విజయానికి తొమ్మిది పరుగులు అవసరం కాగా ఆరుపరుగులేవచ్చాయి. చివరి బంతికి మూడు పరుగులు కావాల్సిన సమయంలో చాకచక్యంగా వ్యవహరించిన శ్రీలంక రనౌట్‌చేసి విజయం అందుకుంది.

### వార్నర్‌పై నిషేధం ఎత్తివేతకు

# క్రికెట్ ఆస్ట్రేలియా సమీక్ష!



**కాన్‌బెర్రా:** క్రికెట్ ఆస్ట్రేలియా డేవిడ్‌వార్నర్‌పరంగా కీలకనిర్ణయానికి వచ్చింది. ఆతనిపై విధించిన జీవితకాల కెప్టెన్సీ నిషేధాన్ని ఎత్తివేసేందుకు నిర్ణయించింది. నేడుజరిగే క్రికెట్ ఆస్ట్రేలియాబోర్డు సమావేశంలో తొలిస్టెప్‌గా కెప్టెన్సీ బ్యాన్‌కోడ్‌ను సమీక్షించనున్నది. డేవిడ్‌వార్నర్ జీవితకాల నిషేధాన్ని పూర్తిగా ఎత్తివేసే అంశంలో ప్రపంచకప్‌ముందు ఒక నిర్ణయం ప్రకటిస్తుందని అంచనా. 2018లో న్యూలాండ్స్ బాల్ ట్యాంపరింగ్ కుంభకోణంలో డేవిడ్‌వార్నర్ కీలకంగా ఉన్నట్లు నిర్ధాఇంరిచం ఆతడిని ఒకసంవత్సరంపాటు అన్నిరకాల క్రికెట్‌నుంచి సిఎ బ్యాన్‌చేసింది. ఇక తన కెరీర్‌లో ఎప్పోటికీ కెప్టెన్సీ చేపట్టకూడదన్న నిర్ణయంతో వార్నర్‌పై లైఫ్‌టైమ్ బ్యాన్ విధించింది. ఇటీవలే ఆరోన్‌ఫించ్ వన్డేలకు గుడ్‌బై చెప్పడంతో సరైన లీడర్‌కోసం చూస్తున్న ఆసీస్‌మేనేజ్‌మెంట్ వార్నర్‌ను తదుపరి వన్డేకెప్టెన్‌చేసేందుకు ఈ బ్యాన్ ఎత్తివేసే ఆలోచనలో ఉంది. అనేక మంది మాజీలు, క్రికెటర్లనుంచి సూచనలు రావడంతో క్రికెట్ ఆస్ట్రేలియా తక్షణమే స్పందించింది. డేవిడ్‌గ్రౌండ్‌లో చెలరేగిపోతున్నాడని బోర్డు ఛైర్‌పర్సన్ లాచ్లాన్ హెండర్సన్ పేర్కొన్నారు. నిషేధం ఎత్తివేతకు నైతిక నియమావళిని సమీక్షించాలని, ఆంక్షలను సవరించాలా లేక కొత్తగా చేర్చాలా అనేది నిర్ణయిస్తామని బోర్డు సిఇఓ నిక్ హాక్లీ సంకేతాలిచ్చారు. వార్నర్ టెస్ట్ వైస్ కెప్టెన్‌గాకూడా పనిచేసాడు. వార్నర్ ఆస్ట్రేలియాకు కెప్టెన్‌గాపనిచేసేందుకు సుముఖంగా ఉన్నట్లు తెలిపాడు. ఇక సర్వసభ్యసమావేశంలో క్రికెట్‌ఆస్ట్రేలియా 2021:22 సంవత్సరానికిగాను 5.1 మిలియన్ ఆస్ట్రేలియా డాలర్లు నికరనష్టంప్రకటించింది. మనకరెన్సీలో సుమారు రూ.26 కోట్లకుపైగా ఉంటుంది. అంతర్జాతీయ క్రీడా మీడియాహక్కుల మార్కెట్‌లో తిరోగమనం కారణంగా ఆదాయంలో 3.5శాతం తగ్గిందని క్రికెట్ ఆస్ట్రేలియా వెల్లడించింది. బిగ్‌బాష్ లీగ్‌కు ఆదరణపెంచే లక్ష్యంతోనే వార్నర్‌కు అలాగే స్టొయినిస్, మాక్స్‌వెల్‌లాంటిప్లేయర్లకు ప్రత్యేక ప్యాకేజిలనుకూడా ఇటీవలేక్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించింది.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 13:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని బలహీన సంకేతాలు, విదేశీ ఇన్వెస్టర్ల అమ్మకాల ఒత్తిడి నేపథ్యంలో దేశీయ సూచీలు మళ్లీ నష్టాల్లోకి మళ్లాయి. ఉదయం ట్రేడింగ్ ప్రారంభం నుంచీ ఏ దశలోనూ కొనుగోళ్ల మద్దతు లభించలేదు. సెన్సెక్స్ ఉదయం 57,512.74 పాయింట్ల వద్ద నష్టాలతో ప్రారంభమై చివరికి 390.58 పాయింట్లు క్షీణించి 57,235.33 పాయింట్ల వద్ద నిలిచింది. మరోవైపు నిఫ్టీ కూడా 109.25 పాయింట్ల క్షీణించి 17,014.35 పాయింట్ల వద్ద స్థిరపడింది. హెచ్‌సిఎల్ టెక్నాలజీ, సన్‌ఫార్మా, డాక్టర్ రెడ్డీస్, రిలయన్స్ ఇండస్ట్రీస్, అల్ట్రాటెక్ సిమెంట్స్, నెస్లే ఇండియా, మహీంద్రా అండ్‌మహీంద్రా, టిసిఎస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. విప్రో, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఎల్‌అండ్‌టి, ఐసిఐసిఐ బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, హెచ్‌డిఎఫ్‌సి, భారతీ ఎయిర్‌టెల్,



టైటాన్ కంపెనీ, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఉగర్ షుగర్ వర్క్స్ లిమిటెడ్ షేర్లు ఇంట్రాడేలో 12శాతం పెరిగింది. ఈ యేడాది ఇప్పటి వరకు 150శాతానికిపైగా లాభాలను ఇచ్చింది. భవిష్యత్తుపై సానుకూల అంచనాల నేపథ్యంలోనే ఈ షేరు రాణిస్తోందని నిపుణులు చెబుతున్నారు. మార్కెట్లు ముగిసే సరికి ఈ షేరు విలువ 7.19 శాతం పెరిగి రూ.76 వద్ద నిలిచింది. పెన్నార్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ షేరు కూడా గురువారం 11.50శాతం పెరిగింది. ఆస్టెక్ లైఫ్‌సైన్సెస్ షేరు కూడా దాదాపు 8శాతం పెరిగింది. గత మూడు రోజుల్లో ఈ షేరు 14శాతానికిపైగా పెరిగింది. రమా స్టీల్ అండ్ ట్యూబ్స్ కూడా ఇంట్రాడేలో 10శాతం పెరిగింది.

## ఇక పోస్టాఫీస్ కస్టమర్లకు ఇ-పాస్‌బుక్

**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** పోస్టా ఫీస్ సేవింగ్స్ బ్యాంకు అకౌంట్ ఉన్నవారికి గుడ్‌న్యూస్. కేంద్ర ప్రభు త్వం పోస్టా ఫీస్ అకౌం ట్ ఉన్న వారికి ఇ-పాస్‌బుక్ సదుపా యాన్ని ప్రారంభిం చింది. పోస్టా ఫీస్ సేవింగ్స్ బ్యాంకు అకౌంట్ ఉన్న వారు పాస్ బుక్‌ను ఆన్‌లైన్‌లోనే యాక్సెస్ చేయొచ్చు. ఈ సదుపాయాన్ని ప్రారంభిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పౌరులకు పారదర్శకమైన, వేగవంతమైన సేవల్ని అందించడానికి సాంకేతికత ఉపయోగించాలని పదేపదే చెబుతున్నారని, అందుకు అనుగుణంగా పోస్టాఫీస్ సేవింగ్స్ బ్యాంకు స్కీమ్స్ కోసం ఇ-పాస్‌బుక్ సదుపాయాన్ని ప్రారంభిస్తున్నామని కేంద్ర సమాచార సహాయ మంత్రి దేవ్‌సిన్హ్ చౌహాన్ ట్వీట్ చేశారు. ఇ-పాస్ బుక్ సదుపాయాన్ని ప్రారంభించడంతో పోస్టాఫీస్ సేవింగ్స్ బ్యాంకు స్కీమ్స్ డిజిటలైజ్ కాబోతున్నాయి. ఖాతాదారులు ఎప్పుడైనా ట్రాన్సా క్షన్ హిస్టరీని తెలుసుకోవచ్చు. గతంలో కేవలం మినీ స్టేట్ మెంట్ మాత్రమే అందుబాటులో ఉండేది. ఇప్పుడు పోస్టాఫీస్ సేవింగ్స్ ఖాతాదారులు తమ అకౌంట్ స్టేట్‌మెంట్‌ను స్వయంగా చెక్ చేయొచ్చు. ఇందుకోసం పోస్టాఫీసుకు వెళ్లాల్సిన అవసరం లేదు. మీకు పోస్టాఫీస్ సేవింగ్స్ బ్యాంకు అకౌంట్ ఉండే ఇ-పాస్‌బుక్ సదుపాయాన్ని ఎలా ఉపయోగించాలో తెలుసు కోవాలి. ముందుగా పోస్టాఫీస్ యాప్ ఓపెన్ చేయాలి.

బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ

(ఇంధన మంత్రిత్వశాఖ క్రింద చట్టబద్ధమైన సంస్థ, భారత ప్రభుత్వము)

4వ అంతస్థు, సేవాభవన్, ఆర్.కె.పురం, న్యూఢిల్లీ-110066 (ఇండియా)

వెబ్‌సైటు : www.beeindia.gov.in, ఫోన్: 011-26766700

బహిరంగ ప్రకటన

ఎప్పుడైతే టెలివిజన్‌ను కొనుగోలు చేయాలని నిర్ణయించుకున్నపుడు, దాని స్టార్ రేటింగ్‌ను పరిశీలించగలరు. ఎక్కువ నక్షత్రాలు అంటే తక్కువ విద్యుత్ వినియోగం మరియు అధిక డబ్బు ఆదా


**చెలామణిలో గల స్టార్ రేటింగ్ లేబుల్‌ను పరిశీలించే అధికారిక పద్ధతి**

- బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ (BEE) వెబ్‌సైటును **www.beestarlabel.com** దర్శించండి
- 'సెర్చ్ అండ్ కంపేర్ అప్లయెన్సెస్ అండ్ ఎక్విప్‌మెంట్'కి వెళ్లండి మరియు అప్లయెన్సెస్/ఎక్విప్‌మెంట్‌ను ఎంపిక చేసుకొనండి
- ఇచట మీరు BEE ద్వారా నమోదు కాబడిన ఉపకరణాలు/పరికరాల బ్రాండ్‌లను ఎంపిక చేసుకొనవచ్చును
- నక్షత్రాల ప్రకారంగా మీరు విద్యుత్ వినియోగం మరియు అధీకృత లేబుల్‌ను తెలుసుకొనవచ్చును



CBC 34106/12/0004/2223

స్టార్ రేట్ గల టెలివిజన్‌తో మరిన్ని విద్యుత్ మరియు డబ్బు ఆదాలు




ఆర్‌బీఐ క్రమపరచే సంస్థల విరుద్ధమైన ఫిర్యాదుల పరిష్కరణం కొరకైన ఏకైక సదుపాయం

- 30 రోజులలోగా ఫిర్యాదుల పరిష్కరణ జరగకపోయినా, ఆర్‌బిఐచే నియంత్రించబడే బ్యాంక్‌లు/ఎన్‌బిఎఫ్‌సిలు/సిస్టమ్ పార్టిసిపెంట్స్ ద్వారా సంతృప్తికర పరిష్కరణ జరగకపోయినా వారిపై అంబుడ్స్‌మన్‌కి ఫిర్యాదు చేయవచ్చు
- మీ ఫిర్యాదుని ఎక్కడ నుంచైనా, ఎప్పుడైనా దాఖలు చేయండి
- ఫిర్యాదు స్వీకరణ వ్యవస్థ (CMS) పోర్టల్‌లో మీ ఫిర్యాదు యొక్క రశీదు మరియు స్థితిని తెలుసుకోవచ్చు



ఆర్‌బీఐ అంటుంది... విషయాలు తెలుసుకోండి, జాగరూకంగా ఉండండి!

మరిన్ని వివరాల కొరకు **14448** కి కాల్ చేయండి. ఫిర్యాదు చేసేందుకు, **https://cms.rbi.org.in** కి వెళ్ళండి

మరిన్ని వివరాల కొరకు **https://rbikehtahai.rbi.org.in** విజిట్ చేయండి / ప్రతిపుష్టి చేసేందుకు **rbikehtahai@rbi.org.in** కి వ్రాయండి

జనహితానికై జారీ చేయునది
భారతీయ రిజర్వ్ బ్యాంక్
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.